CHENDRAKANTA.

(A TELUGU DRAMA IN 8 ACTS WITH SONGS)

Chekravadhanula Manikya Serma,

PUBLISHED BY

KARRA ATCHIAH & SONS,

Book-Sellers,

RAJAHMUNDRY.

5TH EDITION 2,000 COPIES

SCAPE & COMPANY,

HIGH CLASS PRINTERS, & RUBBER STAMP MAKERS ETC

COCANADA.

 1920 (Pri

ప్రకటన.



పాదుకాపట్టాభిషేకము	ధ|| క్రి||	1	2
ప్రమీలార్జునీయము	...	1	2
ప్రహ్లాద	...	1	2
సావిత్రీచిత్రాశ్వము	...	1	2
చంద్రహాస	...	1	2
బృహన్నల	...	1	2
పాంచాలీస్వయంవరం	...	1	2
చిరకారి	...	1	2
శ్రీరామాంజనేయము	...	0	12
సీతావిజయము	...	0	12
సీతాకళ్యాణము	...	0	8
రావణవధ		0	8
విచిత్రబిల్హణీయము	వ్యా|| అ||	0	8
మణిమాల	...	0	10
దానవవధ	..	0	10
ప్రసన్నపాంచాలీయము	...	0	12
రాణీసంయుక్త	...	0	12
చారుమతీనందివర్ధనీయము	...	0	10
వాసంతికాపరిణయము	...	0	8
ప్రద్యుమ్నానందము	...	0	10
ప్రచండరాఘవము	...	0	8
సంగీతసత్యహరిశ్చంద్ర	కా|| వీ||	0	12
స్త్రీసాహసం	...	0	1[illegible]
[illegible]లవ డ్రామా	...	0	12
[illegible]సహనము	...	0	8
[illegible]హరవ	.	0	8
[illegible]	[illegible]||	0	12
[illegible]		0	12
[illegible]		1	0
[illegible]			12

నవలలు.

సౌందర్యతిలక	చి|| ల||	1	0
సుధాశరచ్చంద్రి	...	1	0
కర్పూరమంజరి	...	1	0
గణపతి I	...	0	12
డిటో II	...	0	12
అహల్యాబాయి	...	0	12
హేమలత	...	0	12
రాజరత్నము	...	0	12
సిద్ధార్థచరిత్ర	.	0	12
రామచంద్రవిజయము	...	0	10
రాజస్థానకథావళి I	...	0	14
డిటో II	...	0	14
భారతకథామంజరి	...	0	8
వినోదములు I & II	...	0	8
డిటో III	...	0	6
రఘుకులచరిత్రి	...	0	10
కృష్ణవేణి	...	0	6
మణిమంజరి	...	0	6
నందచరిత్రి	...	0	4
సాక్షి	...	2	0
జయచంద్రవిజయము	...	1	[illegible]
చిత్రరేఖ	...	0	10
యశస్తిలక	...	0	10
శ్రీదేవి	...	0	10
లలితకుమారి	...	0	10
పెద్దాపురసంస్థానచరిత్రి	...	0	10
ఇందుమణి	...	0	12
శైలసీచంద్రశేఖరము	...	0	1[illegible]
సక్తిమతి	...	0	[illegible]

శ్రీ

చంద్రకాంత నాటకము.

ఇది

చక్రావధానుల మాణిక్యశర్మచే

రచియింపఁబడినది.

రాజమహేంద్రవరము

యస్. కన్నేశ్వరరావు బ్రదర్సు [illegible] ప్రకారం

రాజమహేంద్రి బుక్కు సెల్లర్సు

కర్రా అచ్చయ్య అనువున్నవారిచే ప్రకటింపఁబడెను.

మొదట కూర్పు 2000 ప్రతులు.

[illegible] అండ్ కో., లో ముద్రింపఁబడెను.

1920.


[వెల 10 అణాలు

ఈనాటకమునందు వచ్చు పాత్రలు.

పురుషులు.	అంకము.
సూత్రధారుడు.	1
నటి	1
చంద్రచూడుడు.	1, 2, 5, 7, 8.
బుద్ధిసాగరుడు.	1, 3.
దూర్వాసులు.	1
సేవకుడు.	1
శివుడు.	2
పార్వతి.	2
భృంగి.	2
సింహకేతుడు.	3, 8.
మంత్రి.	3
బ్రాహ్మణుడు.	4
కపటచంద్రకాంతుడు.	4
రాక్షసుడు	5
అశ్వినులు—దేవవైద్యులు.	5
చంద్రకాంతుడు.	6, 7, 8.
వనపాలకులు.	6
పంతులు.	6
బడిపిల్లలు.	3, 6.
కాంచీపురరాజకుమారుడు.	6, 7.
కాంచీపురమంత్రికుమారుడు.	6. 7.
సింహకేతుని సేవకుడు.	7
పురోహితుడు.	8

స్త్రీలు.

రత్నమాల—కథానాయక.	4, 5, 6, 7, 8,
మురళిక—చెలికత్తె.	4
దేవి—చంద్రచూడునిభార్య.	1



శ్రీ

చంద్రకాంత నాటకము.

చ. ధరఁగల చక్రవాకులు దగ సేయుచుఁ గుల్లియుఁ, దానా
తరిమునఁ గల్గినట్టి యానతారిపుఁకై సతిపైన, ఖ్యాతిచే
దుగమున నష్టసంతతుల దోర్బలమును జూ యిచు మాయనీ
గరిపుత్రి తనచ్చి భగవంతుఁడు, శ్రీ మునిమ్మ సఁ.

[నాంద్యంతమున సూత్రధారుండు ప్రవేశించి పుష్పాంజలిని
సభ్యులపైఁ జల్లి]

సూత్ర—(తెరవంక నాలకించి) సంతోషము సంతోషము
నేఁటిగాయకగానామృత వారాశి తరంగంబుల నుయ్యాల లూగుచున్నాఁ
డను మఱియు నిగానము—

గీ. నృపుల మాత్రంగకరవము గడిచె యంత్రి
గాత్రరవములు కనఁబరచె గిలుగుకిలను
నెంచుమోహీపులు చిగుర్చి యందుకూడ నాను
చిత్తమును బల్లవించుట చిత్రమౌనె?

(కలయఁజూచి) ఆహా! శ్రవణములకే కాక నయనములకును నుత్సవంబు
చేయుచున్నదే యీరంగస్థలము!

గీ. తెఱలపైఁ జిత్రితమ్ము లైనతీనగముల
నలరు పూవులఁ గని మోస నతివిలుంపృపల
గానములు సేయుచును మోద కలన మూఁగ
చిత్రకారుని మహిమంబు చెప్పఁదరమె?

(ఆకసమువంకఁ జెవియొగ్గి) ఏమనుచున్నారు ? రంగప్రసాధనమోహా వశుఁడవై యార్యకృతనిరాదరణుండవైతి వనియా ? బాగు ! బాగు! చక్కఁగా జ్ఞాపకముఁ జేసినారు. (సభనుచూచి) ఆహా! ఏమి? ప్రేక్షకు లదృగ్గాలంబులంగని ప్రసవానవభ్రాంతిచే నతనికాభ్యర్ణమున సంచరించు నాందోళంబు లని భ్రాంతిఁ జెందితిని. సకలశాస్త్రార్ణవోత్తీర్ణకర్ణధారాయమాన పండితాఖండలశోభితంబును, నవరసవికీర్యమాణగ్రంథకల్పనాసమూనసాహిత్యపరిశోభిత కవిచంద్రసముదయవిరాజితంబును సమస్త సర్వాంగసహ భూరవహానభాగధేయరాజకులమకుటస్థగితేంద్రనీలకాంతిపూరప్రభావిలసితంబును, అగ్రకులసేవాతత్పరచతుర్థకులపరిశోభితంబు నగుసీసభ మదీయనేత్రోత్సవముఁ గావించుచు, నాహృదంగరుణారసముఁ జిలికించుచున్నయది. అది సజ్జనులగునీసదస్యుల కుచితమే, నేనిపుడుగదా ! వీరలకుఁ గృతజ్ఞత నెఱపవలసినది? (ఆలకించి) అల్లదె మంజీరరవము వినవచ్చుచున్నది.ఆవచ్చునది నాప్రేయసియే (చూచి) అనేకరూపకాభినయశారదయగు నాకాంతకు వేఱ చెప్పవలయునా?

[అంతట నటి ప్రవేశించును.]

నటి—భరతపుత్రా ! నమస్కారము.

సూత్ర—ప్రేయసీ ! ఏమి ! అంటలు వాడుతేరిన తమ్మితూండు వలెఁ జొక్కియున్నదానవు.

నటి—మరేమియు లేదు. రత్నమాలికావేషము వహించియుడవుల నిడుమలఁ బడునట్లు లభినయింపవలయుఁగదా ! అని తదర్పిత చిత్తనై యటచే నటులగపడుచున్నదాన.

సూత్ర—కళ్యాణి ! మన మాడఁదలఁచినది చంద్రకాంతనాటకమని నీ కెటులు తెలిసినది ?

నటి—ఆర్యా ! మీచే నారంభింపఁబడిన నాందినలన.

సూత్ర—ఓసీ ! నీవు పండితురాలవుసుమీ !

నటి — అదియెంతయు మీ ప్రభావమే.

సూత్ర — సరి దానికేమిగాని మనప్రస్తావన నింతటితో విరమింతము. నీవును ఋతువర్ణన మొదలుపెట్టుము.

నటి — ఆర్యా! గ్రంథకర్త కొకయాశీస్సు నొసంగకుండనే!

సూత్ర — ఔను. మఱచితి. నాయనకింతకుమున్నె కకవితల్లజుఁ డొసంగిన యాశీర్వచనమే యున్నది. వేఱొండు వెతకనేల? వినుము,

మ. సకలశ్రేయము లిచ్చుగావుతను శ్రీచక్రావధానాన్వయా
బ్ధికి సోముం డగు నారసింహసుతుఁడై దీపించు మాణిక్యశ
ర్మకు శ్రీవెంకటసుబ్బరాయగురుశుంభత్పాదభక్త్యైకశీ
లికి మేలైన కవిత్వశైలికి నాళీకాక్షుఁ డత్ర్యక్షుఁడై.

నటి — బాగుబాగు! అఁగులే శుభముసంధల్లెడుఁ గాత! నేఁజేయవలసిన ఋతువర్ణనఁగూడఁ జేసెదను.

గీ. చంద్రికాంతులు సోకినఁ జంద్రకాంత
రత్నమాల కఱఁగుకఱఁగినిఁ జైత్రిఁ
గనిన వనకామినికి మేను కందళముల
వ్యాజమునఁ బులకితమయ్యె నన్నెదనరి.

సూత్ర — బాగుబాగు! నీగానకళావైభవమున నట్లే యగుచున్నది. అల్లదె నేపథ్యమ్మునఁగల సభాభవనమ్ము నధిష్ఠించుటకుఁ జంద్రచూడమహారాజవేషమున మనగాయకచంద్రుఁడు వెడలుచున్నాఁడు మనమును మనభావికార్యములకై త్వరపడవలయునుగదా! కావునఁ, బోదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.





శ్రీ

చంద్రకాంత నాటకము.

ప్రథమాంకము

రంగము—సభామందిరము.

[చంద్రచూడమహారాజును మంత్రి బుద్ధిసాగరుఁడును ప్రవేశింతురు]

చంద్ర—ఓమంత్రిశేఖరా!

మ. మనరాష్ట్రంబున నెల్లవారు నిజధర్మంబుల్ విసర్జింపకుం
డను వర్తిల్లుచు నున్నవారలె నిరాటంకంబుగా సుంకముల్
చనువొప్పారఁగ నిచ్చుచుందురొకొ! యీప్రేక్షక సత్సంగతిన్
మనుచున్నారలె భాగ్యభోగ్యముల సేమం బొప్పగా నుందురే.

బుద్ధి—

గీ. రాజచంద్రమ! మీ దయారస సమృద్ధ
చంద్రకాంతులఁ బ్రసరింప సౌఖ్య మరుదె?
ఓషధీశుని కిరణ విశేషమునను
గాక ధరణీవనస్పతుల్ కలిమిఁగనునె.

ఓ రాజన్యచూడామణీ!

గీ. లేద నెడులోభి యొకఁడైన లేఁడు భూపతి
ధనికు లయ్యును మత్తతఁ గానరు నరులు
ప్రేమసహాయులు నిజరాజభక్తిపరులు
దేశజనులు నిదయ్యా నృపప్రవరచంద్ర.

చంద్రి—ఓసచివాగ్రిణీ!

క. తన దేశకష్టసుఖములు
తన వనుకొని యెవఁడు లోనఁదలఁచి మెలఁగునా
మనుజుఁడె మనుజుఁడు నరపతి
యనఘుఁడు దేశస్వరూపుఁ డప్పుఁ బరమాఁ డగుట.

బుద్ధ—దేవా! మనుజులును రాజులును సేవింపఁదగిన ధర్మములవియేకదా!

గీ. అన్నిధర్మముల నెఱిఁగి యన్నికార్య
ముల నెసర్పఁగ దక్షులై మెలఁగు మీకు
మీ సమస్త రాజ్యమునకు వాసి గలుగు
కొఱఁదె శ్రీచంద్రభూప మహామహీశ.

చంద్రి—ఎంతయుండిననేమి ?

చ. కలిమి సమస్తసంపద లఖండపురాంతర వైభవంబులున్
గలవు పవిత్రవైదిక నికాయమునున్ గల దన్ని యుండినన్
గులము సముద్ధరించు ఘనకూనను నొక్కని పుత్రుఁ గాంచి
కన్నులకును గర్వఁగానఁగ నోచనిచింత మదిన్ దహించెడున్.

బుద్ధ—దేవా! అది యట్లదే. అందువలననే కదా! బ్రహ్మ కేవల మూర్ఖుఁ డని నిందితుఁడైనవాఁడు.

గీ. బీదవారికి మితిలేని బిడ్డ లుండ
లోకపతులకు సంతతిలేక యుండ
దంపతులు నొకరొకరికిఁ దగక యుండ
బ్రహ్మమూర్ఖుఁడనుచు నిందఁ బడెఁగా జగతి.

చంద్రి—మంత్రిశేఖరా! నిక్కము పలికితివి. అయినను నందనులు లేని యీరాజ్య మేల! యీశ్వర్యమేల ?

బుద్ధ—మహారాజా! అది నిశ్చయమే. అయినను

చ. కడువఁగ లేదు పుత్రికులఁ గాంచెడికాలము, ధర్మరాజ్యమం
దొడయని రాకుమారకుని నెక్కనినైన ననుగ్రహింపఁడే
జడమతిబ్రహ్మ మానసిక సత్త్వమున్ గొనరించుమీరు
నివ్వడువుసఁ బతిఁబొందఁ దగవామునివర్య లోసంగకుండురే.

సేవకుఁడు—మహారాజా ! ద్వారమునొద్ద నెవ్వరోమునీసర
య్యగారు మీయాసత్త్రికై కాచియున్నవారు.

చంద్రి—ఓరీ ! తత్క్షణమ ప్రవేశపెట్టుము.

సేవ—చిత్తము(తెరలోఁకిచూచి) ప్రభువువారి యనుజ్ఞయయి
నది యయ్యా ! దయసేయుఁడు.

[అంతట దూర్వాసమహర్షి ప్రవేశించును]

దుర్వా—జయశంకరీ ! జయగౌరీనాథ !

చంద్రి—మహాత్మా ! అభివాదనమొనర్చుచున్నవాఁడను.

బుద్ధి—స్వామీ ! నమస్కారము.

దూర్వా-ఓరాజచంద్రమా! కళ్యాణపరంపరావాప్తిరస్తు. మం
త్రి! నీకు శుభమగుఁగాత.

చంద్రి—

చ. అలఘుతపోనిధాన మహిమాతిశయోన్నత సత్ప్రభావ! రా
జులమగుమమ్ముఁ బ్రోచుటకుఁ జూడగవచ్చితె! లేకయున్న వ్యా
కుల మగురాజ్యకూపమునఁ గుబ్లిచు లేవఁగ లేకయున్న యం
ధుల కిఁక నెట్లు కల్గును గతుల్ వచియింపవె భూసురాగ్రణీ !

దూర్వా—ఓచంద్రచూడమహారాజా !

శా. సేతూద్బంధనపుణ్యభూమి గని యాశ్రీరామలింగేశ్వరున్
బ్రీతిన్ బూజలు సేసి యంతట మహావీరస్థలంబౌ పునా
ప్రాంతంబుం గని భూప్రదక్షిణముగా రాసేనిటన్ నీదుప్ర
ఖ్యాతిన్ వినులు గాంచివచ్చితిని నిన్గాంచఁగ నోభూవరా!

చంద్రి—మహాత్మా! అది నాపుణ్యాతిశయ పుణ్యఫలంబని యెంచు చున్నవాఁడ. ఓసీసేనకా! మహర్షి నర్చించుటకు దేవి నర్ఘ్యముఁ గొని రమ్మని చెప్పుము.

సేవ—(తెరలోనికి చూచి) అర్చనోపకరణములతోనే యామె వచ్చుచున్నవారు ఇఁక నేఁజెప్పనేల ?

దూర్వా—(తనలో) ఈదేవి యధికవివేకసంపన్న యనితోఁచెడును.

[అంతట దేవి ప్రవేశించును]

దేవి—(అర్ఘ్య మటనుంచి మునికి) మహాత్మా! నమస్కారము. [రాజునకు] ప్రాణేశ్వరా! నమస్కారము.

దూర్వా—అమ్మా! నీకు శుభము కలుగుఁగాత.

చంద్రి—దేవీ! అర్ఘ్య మిటుపోయుము (దేవి యటుచేయ మునిపదములఁ జల్లి శిరములఁ జల్లుకొని)

చ. కులము పవిత్రమయ్యె మునికుంజర మామకదేహజన్మలుక్
గలుషతపాసి పూతములుగా రహించెను మాగృహమ్మునన్
దులసిదళోదకంబు దయతోఁ గొని గేహముఁ బావనమ్ముగా
సలుపగదయ్య ధర్మగుణసాంద్ర! దయాకర! పాపభంజనా!

దూర్వా—ఓరాజా!

గీ. భక్తిపరుఁడవు సద్ధర్మపరుఁడవీవు
సంతసించితి నీదు నర్చనల కెల్ల
నఖిలధర్మాధికారి నీవగుటఁ జేసి
భోజనము సేయ సమ్మతిఁ బూనినాఁడ.

చంద్రి—మహాత్మా! కృతార్థుఁడను. దేవీ! సర్వముసిద్ధపరపుము.

దేవి—మహాప్రసాదము స్వామీ (లోనికిఁ బోయి అన్నిటిని తెచ్చును.)

దూర్వా—(సలుకలఁకులగని యోచన నభినయించి)ఏమీ! రాజా! నీవనపత్యునివలెఁ గన్పట్టుచున్నాఁడవే కోపముతోఁజూచును.]

చంద్రి—మహాత్మా! అదియేకదా! నామనశ్శల్యము! దయాదృష్టితో నపరశివానతారులు దీని నిర్మూలించి మమ్మేలవలయును.

దూర్వా—[కోపముతో]ఓరిరాజకులకళంకా. మాయకాఁడా! చంద్రిమూఁడా! నిన్నిప్పుడేమి చేసెదనో చూడుము (లేవఁబోవును)

చంద్రి—మహాత్మా! రక్షింపుఁడు.

అందరు—(భయము నభినయింతురు.)

దూర్వా—ఏమీ! నిన్ను రక్షింపవలెనుగా!

ఉ. బిడ్డలు లేనియింట నెటు విందులు సేయఁగ నర్హ మౌనురా!
చెడ్డ యటంచు నెంచక విశేష మదీయతపఃఫలంబుఁ బెక్కి
గిడ్డలపాలు సేయుటకుఁగా సమకట్టితె దుర్మదాంధ! నీ
మడ్డితనంపు వృత్తమును మాన నిదే శపింతుఁ జూడుమా.

అందరు—(భయకంపముతో నివ్వెఱఁగంది చూతురు.)

బుద్ధి—మహాత్మా! మృగరాజము విజృంభించినమృగములకు రక్షక మెందుఁగల్గు? దయారసముఁ జిలికి ధర్మాత్మకుని రక్షింపుఁడు.

చంద్రి—(తనలో) రెండవ శిరభద్రావతారమువలె నీమూర్తిమూండ దుస్సహమైయున్నది. [ప్రకాశముగ] దేవా! నీవదయాపరా! ఎఱుఁగక చేసిన నాతప్పు సైరింపుము.

చ. అలుక వహింప లోకము సమస్తము భగ్గున మండిపోవు మీ
రలుకగ ప్రేమతోఁ గనిన హాయిగ నీభువనంబు చల్లఁగా
వెలయును సౌఖ్యసంపదల వేఁడుచు నుంటిఁ గదయ్య మీరె యీ
కలన శపింప నెవ్వరికిఁ గాతురు మమ్ముల మీదుభృత్యులన్.

దూర్వా—ఛీ! రాజా! సీహా! ఎఱుఁగవు!

ఆ. గొడ్డురాలిచేతికూడు నిషిద్ధమటంచు
విధవచేతియన్న మధమ మంచుఁ
బెద్దలు వచియించు వేదవాక్యములెల్ల
నెఱుఁగకుండఁ జేసితే! దురాత్మ!

ఇఁక నిన్ను సేవింపను.

సేవకు—(తనలో) ఇంతమాత్రమునకే యీయాన యిన్నిగంతులు వైచుచున్నవాఁడు. తనయాలి విధవయైనపుడు కాని తనకీధర్మములు తెలియవు. ఎంతటివారో లేక సంచరింతురో!

దేవి—(తనలో) దూర్వాసుఁడు కోపిష్ఠియని చెప్పినమాటలకును నేఁడు ప్రత్యక్షముగఁజూచి యనుభవించుచున్నందులకును సరిపోయినది. (ప్రకాశముగ) ఓ ఋషిచంద్రమా!

ఉ. సంతు జనింపలే దనువిచారము మాయెడఁ గాల్చుచుండఁ జే
వంతఁ జరించుచుందుము జనాబులలోఁ దలయెత్తి లేక, యీ
చింత యటుండ మానసకులశేఖర! యజ్ఞత మాయెడర్చు నా
వంత ప్రమాదపాతమున కంతయుఁ జంబు సహింపఁ జాలనే?

దూర్వా—ఓ రాజపత్నీ! ఇదియా వంతదోషమా? ఎఱింగియు నీనింద్యాన్నము పెట్టి నాతపము భగ్నము సేయఁదలంచిన నీవారందఱు మదీయదుర్వారకోపదావానలంబునకు శలభంబు లగుచున్నారు.

ఉ. భాసురసంతతాంకలతపఃఫలయుక్తుఁడు సంతతాగమా
భ్యాసుఁడు సద్గతిం దిరియు విభాసుఁడు బ్రహ్మసమానసత్త్వ వి
న్యాసుఁడు లోకకీర్తియనుమంతయుఁ గుణశాలియైన దూ
ర్వాసునికోపకీలల లవంబు నెఱుంగరో దుష్టభూపతుల్.

చంద్రి—మహాత్మా! రక్షింపుము. మిమ్మెఱుఁగనివారము గాదా? (పాదములంటును.)

దేవి—తాపసి! దూర్వాసమహర్షీ! మమ్ము రక్షింతుమని వరం బొసంగువఱకు మీపాదములను విడువము.

(పాదములపైఁ బడును.)

గీ. అగ్నిఁబడి చచ్చుటకు సిద్ధ మగుదుఁగాని
గొడ్డురాలను నిందలకును సహింప
పుత్రభిక్ష మొసంగి నన్బ్రోవుమయ్య
కూఁతు గొడ్రాలయిన జనకుఁడు సయిచునె?

బుద్ధి—ఈమహారాజా! రక్షణఫలము దేశరక్షణఫలసాదృశ్యమై మిమ్ముల వరించుఁగాక.

దూర్వా—(ఆలోచించి) కోలుత విందుసేయుట కంగీకరించి మానుటచే నసత్యదోషము సంప్రాప్తమగును. చేసిన నపత్యాన్నభక్షణదోషము సంప్రాప్తమగును ఏమిసేయుటకును దోఁచకున్నది. వీరి ననుగ్రహించుటయు దేశోపకారము.

చంద్రి—మహాత్మా!

ఆ. తమ రనుగ్రహింబు దలఁచిన సంతతి
గలుగు టరుదె నాకు గడియలోన?
వర మొసంగి పుత్రవంతుని జేయవె
వందనములు మునివర్య మీకు.

బుద్ధి—దేవా! భూతదయాకరా! అనుగ్రహించి రాజవంశముద్ధరింపుము.

దూర్వా—మహారాజా! ఓపుత్రికామణీ! మీరనుగ్రహింపఁ బడినారు లెండు లెండు.

చంద్రి&దేవి—ఆర్యమిశ్ర! ధన్యుల మైతిమి.

దూర్వా—ఓరాజన్యచూడామణీ! నీయుత్తర జీవయాత్రను మేము దివ్యదృష్టితోఁ దిలకించినారము. నీకొకపుత్రుఁడు పుట్టగలఁ

డు. అందు నైభక్తపరాధీనుండైన శంకరుం గూర్చి తపంబు చేయుము. నీయభీష్టము నెరవేరును. అమ్మా! పుత్రవతి వగుదువుగాత.

చంద్ర—మహాప్రసాదము.

దేవి—మహాత్మా! ధన్యురాల నైతిని.

దూర్వా—నాకిక ననృతదోషము రాకుండ కేవల తులసిదళోదకము మాత్రము స్వీకరించెద నిమ్ము.

చంద్ర—చిత్తము (అంగులు కొంచె ముదకము చేతియందు పోయును.)

దూర్వా—(స్వీకరించి) నే నిక పోయివచ్చెద నీవును దపంబున కేగుము.

(నిష్క్రమించును.)

చంద్ర—మంత్రిశేఖరా! ఈమహాత్ముకోపమే మనకు మేలైనది. నేతపం బాచరించుటకుఁ బోయెదను. నీవు రాజ్యభారము వహించి ధర్మము నెరపుచుండుము.

బుద్ధి—చిత్తము.

(అందరు నిష్క్రమింతురు.)



శ్రీ

చంద్రకాంత నాటకము

ద్వితీయాంకము.

రంగము—కైలాసప్రాంతము.

చంద్రచూడ—(తపము చేయుట నభినయించి)

గీ. ఎవఁడు కను విప్ప జగముల కెసఁగు సుఖము
లెవఁడు కనుమూయ భువనమ్ము లెల్లఁ బొలియు
నట్టిప్రకృతీతరుఁడు పరమాత్మ శివుఁడు
నగుపరబ్రహ్మ నాకుఁ బ్రత్యక్షమగుత.

[కైలాసము ప్రమధగణభూతకోటిమునిజనములతోఁ బార్వతియు
శివుఁడు భృంగియు ప్రత్యక్షమగుదురు.]

చంద్ర—దేవా! ఉమారమణా! మాంపాలయ మాంపాలయ

శివుఁడు—వత్సా! చంద్రచూడా. నీయభీష్ట మెఱింగింపుము. నీభక్తికి మెచ్చితిని.

చంద్ర—దీనశరణ్యా! నాగనరదేవజగన్నరణాభిగణ్యా!

ఉ. దీనులఁ బ్రోచువాఁడ విభుదేశ జగద్భరణాభిమాన యో
మానితి వేదమాన్య యసమాన మహామహిమాభిరామ నా
న్యానతిపాశ్వయొక్క-సుగుణున్ గ మరుదయ సేయుమయ్య భూ
జాని నటంచు నన్ను విరసంబుగఁ జూడకి పార్వతీశ్వరా!

శంక—వత్సా! నీయభీష్టము నెరవేరునటుల నొకపుత్రుఁ డుదయించును గాని యాబాలునకుఁ బంచాశద్దినంబులకంటె నాయువధికముగా నుండదు.

చంద్ర—దేవా! ఆయుస్సు లేని సుతుఁడేల? మహాత్మా! అనుగ్రహించి పూర్ణాయుష్కునిగాఁ జేయ వేఁడెదను.

పార్వ—ప్రాణేశ్వరా! ఇట్టి యసంపూర్తివరం బొసంగుటకుం గారణ మొండు కలదని నేం దలంచెదను.

శివు—కారణ మున్నది. కళ్యాణీ! ఈచంద్రమాహుని పూర్వ జన్మసుకృతమ్మున జేసి నే నితనికిం బుత్రుండనై పుట్టవలసి యున్నది. ఆకారణంబున నేనీసమయమునం బుత్రుండనై పుట్టి వేంగుభూభార హరణ కార్యములేని కతనను నిన్ను విడిచియుండలేక జన్మించి వెంట నే నిర్యాణము నొందందలంచి యిట్లు పల్కితిని.

పార్వ—ప్రాణేశ్వరా! వరప్రదానంబున జేసి మదీయభక్తాగ్రేసరుండైన సింహకేతుని పుత్రికనై నే నిదివఱకే పన్నెండుసంవత్సరంబుల క్రిందటజన్మించి రత్నమాలికా నామధేయంబున భూలోకంబున నున్నదానం గదా! కావున మీరును నవతరించునపుడు మన మిరువుర మం గొంతకాల మీభూతలంబున విహరింతము.

శివు—(ఆలోచన సభినయించును)

పార్వ—ఈవిషయమున మీ రాలోచింపవలదు.

శివు—అట్లే చేసెదను. శ్రీచంద్రమాహమహారాజా! ఆజన్మించిన బాలునికి పన్నెండు రోజులలోగా పన్నెండు సంవత్సరముల ప్రాయముగల బాలికను బెండ్లిచేసినచో నతండు పూర్ణాయుష్కుండే యగును కావున నట్లు సేయుము.

చంద్ర—మహేశా! అది నావంటియసమర్థునకు సాధ్యకార్యముగదా! దేవా! యనుగ్రహించి యాపెండ్లి జరుగునట్లు తామేయను గ్రహింపవలెను. మహాత్మా! రక్షింపుడు.

భృంగి—వామదేవా! కొండనాలుకకు మందు పుచ్చుకొనంగా నున్ననాలుక యూడిపోయినదట సంతానము లేదని మున్నొకచింతయే కాని యట్టి దుష్టకార్య మెట్లు సేతునో యని యిప్పుడు రెండవ విచారము కూడం దగులుచున్నది. ఇందువలన నీరాజునకే ప్రాణము మీందికి వచ్చును క్రియకు నాతో ప్రాణాంతయవస్థయితనికిపుడు కలిగినది.

శివు—ఓయీ నీవధికప్రసంగము సేయకుము.

భృంగి—లేదు స్వామీ! ఆబాధ నాకు తెలియునుగనుక చెప్పితిని. మున్నొకనాఁడు శోకమామిడిపండును దినుచుండఁ బ్రమాదవశమున నాటెంక కుత్తుకలోఁ జిక్కుకొని పైకిరాక లోనికి బోకయుండెను. అపుడు శ్వాసయాడక ప్రాణముపోవుటకు సిద్ధమైనది. పాపముపుణ్యాత్ముఁడు మన ఫాలనేత్రుఁడు గ్రహించి సత్తువకొలఁది మెడమీఁద నొకగుద్దుసాగఁదీసి కొట్టెనంత పిరంగిగుండువలె నాటెంకయూడి భూలోకములోనికి వచ్చిపడినది. అదియేకదా! భూలోకరసాలములు గలుగుటకుఁ గారణమయ్యె.

పార్వ—ఓయిబ్రహ్మచారీ! నీవాగ్ధోరణికిఁ దెంపులేక యున్నది. ఇఁకఁ జాలింపుము.

భృంగి—అమ్మా! బ్రహ్మచారినగుటం జేసి యేనుసుఖముగ బ్రతుకుచున్నాఁడను. పెండ్లియే చేసికొనినచో, నిల్లాలిమాట లాలకించుచు నామెయాజ్ఞల కడుగుదాఁటక యామె నియోగించు కార్యములు చేయలేక నేనివరకె చిక్కి సగమైయుందును.

శివు—ఓరీ! వాచాట! నీప్రగల్భము లిఁక మానుము. ఓరాజా! నీకనుకూలైన నాబాలునికిఁ బన్నెండువత్సరముల బాలికను సమకూర్పుము. దైవప్రేరణమున నీకది తప్పక లభించును పొమ్ము.

చంద్రి—మహాదేవా! లోకమాతా! నిరంతరము మీభక్తుని బోషించుభారము మీయదియ మీకిందఱకు నమస్కారశతంబులర్పించుచున్నవాఁడ.

దేవతలు—(నిష్క్రమింతురు.)

చంద్రి—ఇప్పటికిఁ గృతార్థుఁడ నైతిని. అనంతరకరణీయమునకై నామనం బాందోళనం బొందుచున్నది. అన్నిటికి మహాదేవుఁడే నాకుం దోడ్పడఁగలఁడని యొకధైర్యమును గల్గెడి. ఇఁక నీశుభవార్త మామంత్రియగు బుద్ధిసాగరున కెఱింగించి పురమునకుఁబోయెదను.

(నిష్క్రమించును.)



శ్రీ

చంద్రకాంత నాటకము.

తృతీయాంకము.

రంగము—శోణపురిప్రాంతభూమి.

[బుద్ధిసాగరుఁడు ప్రవేశించును.]

బుద్ధి—గీ. మదినిసంకల్ప దార్ఢ్య మొదవకుండ
మోదమునఁ బిరికితనముఁ బొందకుండ
కార్యమొనరించునెడ శ్రద్ధ గలిగినేని
మనుజున కసాధ్యకార్యము మహిని గలదె.

కావున నీశ్వరవరప్రదానమునం జేసి మాచంద్రహాసమహారాజునకు జన్మించిన బాలకునకు పదునారేండ్లు పూర్తియగు దినములలోనే పన్నెండేండ్ల వయసుగల కన్నియను పెండ్లిచేయవలయు నను దుర్భరకార్యభారము వహించినాఁడను. ఇంతవర కిట్టిబాలిక చేకూరలేదు. నాకుమారుఁడైన చంద్రసేనుని చిత్రపటమును జూపి చంద్రహాసపుత్రుఁడైన చంద్రకాంతుఁడీతఁడని బొంకవలయును. ఈయంశ మెవరైన నెఱింగిన నాతలఁదీయుదురు. ఇంతకు నీకార్యము తప్పక సఫలమగునని శంకరుండు వరం బొసంగఁగదా! మంచియో చెడ్డయో! నూరు కల్లలాడి యొకయిల్లు నిలుపుమని పెద్దలు చెప్పుదురు. నేనెన్ని తిప్పలు పడియైన నవశ్యము రాజరక్షణ మాచరించి తీరెదను. అల్లదె శోణపురము సమీపించితి నిపురనాథుఁడైన సింహకేతుఁడు రాకసుఁడైనను దైవభక్తియు శాంతస్వభావమును గలవాఁడు ఇచటఁగూడ నన్వేషించెదను.

(నిష్క్రమించును.)

రెండవరంగము—సభామందిరము

[సింహకేతుఁడు, మంత్రియుఁ బ్రవేశింతురు.]

సింహ—అమాత్యశేఖరా!

ఉ. సంతతి గల్గుసంతతకు విచారము మెండుగ బాధసేయు, నా
సంతతి కల్గువారలకు సౌఖ్యముఁ గూర్చుటకై మనంబునన్
సంతతిలేఁ గల్గు నిక్కముగఁ జిత్తమునన్ దలపోసిచూచినన్
సంతతమొకాని సౌఖ్యము రవంతయు లేదు గృహస్థపాళికిన్.

అందుఁ బుత్రిక పొందవినచో నిఁకఁ జెప్పనేల? అన్నియు విచారకారణములె యగు.

మంత్రి—దేవా! మీరానతిచ్చినది సత్యమే యయినను

ఉ. సంతతి లేనిగేహము, రసంబు స్రవింపని పుష్పగుచ్ఛమున్,
శాంతవిహీనవర్తన, మసత్యము పల్కిన పూరుషుండు, సా
మంతము లేనిభూపతియు, మంజులసంపద లేనికైతయున్
గొంతుక లేనిపాటయును కుంభినికిన్ భరమ్ము హాటకేసుఁడ.

కావున సద్గతుల కాధారభూతమైన సంతతివిషయమై నిగర్హణముగాఁ బలుకఁ దగదు.

సింహ—ఔనది నిశ్చయమే కాని నాకుమారిని శీ సద్గుణసౌందర్యాదివిశేషములం బట్టి భువనేశ్వరియైన రాజరాజేశ్వరియే నాగర్భమునఁ బుట్టినని తలచుచుంటిని. ఇట్లు లూహించుటకును గొన్ని కారణములు కలవు గావున నట్టి మహాంశాంకురమునకుఁ దగిన యవలంబనము దొరకునో లేదోయని యూహించుచుంటిని.

మంత్రి—రాజేంద్రా! తమరు సెలవిచ్చినట్లు యీపుత్రిక కేవలము పరమేశ్వరీ యవతారమని యూహించుటకు సందియము లేదు. అయినను సృష్టించిన సృష్టవజ్రపుఁ బతకమును హైమసూత్రమునఁ గ్రుచ్చక యోమసూత్రమునఁ గ్రుచ్చునా!

[తెరలో జయము జయము మహారాజా.]

అల్లదె జయశబ్దము మనచారులరాకఁ దెలుపుచున్నది.

చారుఁడు—(ప్రవేశించి) దేవా! జయము జయము. ఈ రాకుమారుల పటములఁ జిత్తగింపుఁడు (మంత్రిచేతికిఁ బటముల నిచ్చును)

మంత్రి—దేవా! ఈకుంతలదేశ రాకుమారునిఁ జూడుఁడు.

సింహ—మంత్రీ! ఈతని రూపము వికారముగా నున్నను వాని [illegible] కల్యాణగుణము గలుగా.

మంత్రి—రాజా! ఈవంగదేశాధిపుని చిత్తరువు జూడుఁడు.

సింహ—(సంతోషముతోఁ జూచి)

గీ. ఆకృతిని బాలచంద్రుని నధిగమించు
అంగసౌందర్య మోచఁగ నలరు కాము
కాని, బాహువులు దీర్ఘముల గామిఁజూడ
నాడ మీసమునంత [illegible] రతను జాంసుమ్ము.

మంత్రి—దేవర చక్కఁగాఁ గనిపెట్టిరి. ఈ వంగదేశపు భూపకుమారునిఁ జూడుఁడు.

సింహ—మంత్రివర్యా! చూడుము.

ఉ. ఆయనరాజరూపము లతాంతశరుం భ్రమ నొందఁజేయు భ
ద్రాకృతమూర్తి నేత్రములు తామరలం బోలు విశాలవక్షము
వేలుపచాపమేల పృథివీపతిపుత్రులలోన నెంతయుం
రాయఁడు గాఁగఁదోచె మకరధ్వజుఁడైనతఁ జయంతు నెన్నఁగన్.
ఈతని నామ మేదియో!

మంత్రి—ఇతని నామము శ్యామసుందరదత్తు, వీరప్రతాపకీర్తి కీతఁడనుహాపవరుండను [illegible] మున్నది.

సింహ—నీయూహ సత్యమైనదే కాని ఈతని శరీర దార్ఢ్యము వంగదేశీయుల జనసత్త్వసారదలము గళింకము చెప్పుచున్నది.

మంత్రి—అది సత్యమే. బలహీనునివలె గన్పట్టుచున్నవాఁడు కాని ఇతని నిమించిన అంగకారము [illegible].

సింహా—ఓయీ అట్లనెదవేల?

క. కులహీనునైన నిర్ధని
కులనైనను పరీక్షఁ గాంచి కోరుచు గుణివల్
బలహీనుమాట యబలకుఁ
గలలోనైనను వినంగఁ గష్టము తలఁపన్.

సేవకు—దేవా! ద్వారమునొద్ద బుద్ధిసాగరుఁ డను చంద్రసేనమహారాజు మంత్రి మీదర్శనమునకై వేచియున్నవాఁడు.

సింహా—మంచిది ప్రవేశపెట్టుము.

సేవ—చిత్తము (లోనికిఁ జూచి) అయ్యా! మహారాజునాజ్ఞ అయినది. విచ్చేయుఁడు.

బుద్ధి—(ప్రవేశించి) సింహకేతుమహారాజా! విజయీభవ సంతతకళ్యాణసిద్ధిరస్తు.

సింహా—అయ్యా! ఆపీఠముపైఁ గూర్చుండ దయచేయుఁడు. మీ రాజునకు మీకుఁ గుశలముగదా!

బుద్ధి—మీకటాక్షమునఁ గుశలము!

సింహా—అమాత్యశేఖరా! కారణములేక మీరాక రాదుగదా! మీరాకకుఁ గారణ మేదియో యుండుననితోఁచును.

బుద్ధి—సింహకేతుమహారాజా! మా రాజు తనకుమారుని చిత్రపటమునుజూపి తగిన పన్నెండేండ్ల వ్రాయము గలకన్నియను జూచి వివాహముసేయుట కేర్పరచి రమ్మని నన్నుఁబంప ననురూపవతియగు బాలికకై వెదకుచు మీపురంబున కరుదెంచితిని.

సింహా—సంతోషము! సంతోషము! మేమును మీవలెనే మాకుమారికకై తగినవరు నన్వేషించుచుంటిమి. మీరాకుమారుని చిత్రపటమును జూపుఁడు.

బుద్ధి—చిత్తము (పటమునిచ్చి) అయ్యా! మీపుత్రికకు వయసెంతో సెల వీయవలయును.

సింహ — కడచిన సంవత్సరము పదునెకండవది. ఇదే యామె చిత్తరువును జూడుము (ఇచ్చును.)

బుద్ధి — చిత్తము. అట్టులైనచో వధూవరు లనుకూలదంపతులుం గాఁగలరని నిశ్చయముగఁ దలంచు చున్నవాఁడను. ఈమె భువన మోహిని.

సింహ — మంత్రీ! ఈచంద్రచూడాత్మజాతుని సౌందర్యమును జూచితివా! మారుని మరపించుచున్నది. (పటమును జూపును.)

మంత్రి — దేవా! మఱపించుటయే కాదు. కేవలమా పంచ శరుని యవతారము ఇఁక నిస్సంశయము. వేవేగ నీరాకుమారునకు మాయాయుష్మతి రత్నమాల నొసంగి పరిణయము సేయుఁడు.

బుద్ధి — అయ్యా! నేను సర్వమును బట్టి చూచితిని ఈశుభ మును జరుపుటకు దేవతలు సయితము త్వరపడుచున్నవారు. ఇంక రెండవయోచన సేయక యీనవమోహనాకారుఁడైన చంద్రికాంతు నితో నీనవమోహనాంగిని సమకూర్పుఁడు.

సింహ — అట్లైన నేనానందసాగరమున నీఁదులాడుచున్నా ను. నాకుమారీమణిని మీరాకుమారున కొసంగుట నిశ్చయంబు. మీ రాజుగారితోఁ జెప్పి శుభముహూర్తము స్థిరపరిచి మాకుఁ దెలిపి పెం డ్లికి వేవేగఁ దరలిరండు.

బుద్ధి — మహాప్రసాదము. నే సెలవు గైకొనెదను.

సింహ — మంచిది, త్వరలో నాలోచింపుఁడు.

బుద్ధి — చిత్తము (తనలో) ఇంక నాకోరిక నెఱవేఱినది. రేపటె ల్లో శుభముహూర్తము స్థిరపఱచి నాకుమారుని రాకుమారుఁడని చెప్పి యీవివాహము పండ్రెండు రోజుల ప్రాయముగల చంద్రికాంతున కుఁ జేయించెదను. (నిష్క్రమించును.)

సింహ — మంత్రీ మనకిఁక మనసు స్థిరపడినదికదా! వెళ్లుదము.

(నిష్క్రమింతురు.)



శ్రీ

చంద్రకాంతనాటకము.

చతుర్థాంకము.

రంగము—శోణపురివీథి.

[బ్రాహ్మణుడు ప్రవేశించును.]

బ్రాహ్మణుడు—ఇదివరకు నేననేక వివాహములను జూచితిని, చేయించితినిగాని యిట్టి పరిణయ మెచటను జూచియుండలేదు. సంపూర్ణవైభవములతో వివాహము సింహకేతుకతో జరిగినది. దేవదుందుభులు మ్రోగునట్లు అందఱు సంతోషించినారు గాని అది యేమిప్రారబ్ధమో పెండ్లికొడుకగు చంద్రకాంతుని మొగముమాత్రము కేవలవైరాగ్యమును మాత్రమును సూచించుచు నిరుత్సాహమై యున్నట్లు గనబడినది. అందులకనుగుణ్యముగా రత్నమాల వేయవలసిన పుష్పహారము చంద్రకాంతుని కంఠమునందు వేయింపక ఏదో యొక పెట్టెపైని వేయించినారు. అదేమనిన నందు మాయిష్టదైవము కలదనియు నది మాకులాచారక్రమ మనియు నందఱొక్కమొగి వాక్రుచ్చిరి. పోనిండు పెట్టె దెఱచి యందలి దైవమునకర్పింపు మనుట ధర్మముగాని పెట్టెపై వేయుట అనుమానాస్పదముగా నున్నది. వై వాసగృహమునకు బునస్సంధాన శుభముహూర్తము గూడ సమీపించినది. ఇప్పుడేమి చేసెదరో చూతము. తప్పక నరున కంగీకారములేనివివాహమో కపటవివాహమో యైయుండవలెను. ఒకవేళ కపటనాటకమైన సింహకేతునికిఁ జెప్పెదనని చంద్రహాసుని బెదరించి మఱి పదిసంచుల మాడలైన సేకరించుకొనెదను. ఊరుకొనినచో నన్నెవఁడు చూచెను? రంధ్రాన్వేషణపటుఁడనను నాకు కతాబు రానే

వచ్చినది. వచ్చినవాడు చచ్చినను బోడు దీనియుదంతి మాని సి తీరదను. (నిష్క్రమించును.)

శుద్ధవిష్కంభము

రంగము—కేళికాగృహము

[రత్నమాలికా మురళికలు ప్రవేశించెదరు.]

ముర—అమ్మా! రత్నహారము కొల్లింటికంటు నధికశోభ వహించినది సుమీ.

రత్న—మురళీకా! ఏమివలన?

మురి—చంద్రికాంతి మాణిక్యసంస్పర్శనమున.

రత్న—ఓసీ! నీవు వ్యర్థవాక్యములకుఁ బుట్టినిల్లువు సుమీ!

ముర—అమ్మా సర్వాకారవిశారదుల బట్టుబట్టినవారికిఁ వ్యర్థవాక్యములకుఁ గొఱంతయుండునా!

రత్న—ఓసీ! సఖులకు లోకువ పిన్నవారి కేసన్నను నీవు మఱవురావుసుమీ!

ముర—ఇతరుల కేమొకాని మీరుమాత్రము మఱవురాకమానరు.

రత్న—ఏమి నేనేనా మఱచుదానను?

మురి—అదియే ఆకాశకుసుమము.

రత్న—నన్నేల వృథాపొగడ చేసెదవు? నేనట్టిదానా?

ముర—అమ్మా! చంద్రికాంతులకు తెలదాళ్లు సేయఁగి స్వస్వభావమును దొలంగుట సుప్రసిద్ధమేకద? అందుచే నే నట్లంటిని.

రత్న—నెచ్చెలీ! నీవట్లు తలంపవలదు. నన్ను నేమాఱుచున్నను నే మఱచెదనయ?

మురళి—అమ్మా! నాకదియు సంతోషమే! ఏలయన సకల సద్గుణగరిష్ఠుండగు చంద్రికాంతునితో సంతతసౌఖ్యావహమై ప్రపంచము మఱచియుండుటచేత.

[అంతటం గపటచంద్రికాంతుండు ప్రవేశించును.]

చంద్రికా—(తనలో) ఆహా! నేటిదినంబున బహుకష్టతరమైనయొక కార్యమును నిర్వహించుటకు మాతండ్రి యగుబుద్ధినాగరునిచే నియమింపంబడితినిగదా! వివాహసమయంబున నెట్టెటులో బొంకి పుష్పమాలికను రాకుమారుండున్నకిరండమునకు వేయించితిని. ఇపుడీ రత్నమాలిక నాకొఱకై వేచియున్నది. నే నీనవమోహనాంగిని సమీపించి చిత్తము చలింపకుండ నచ్చుట మృత్యుదేవతనోటం బడి మరలి వచ్చుటయే. అదిగాక నేనేతనభర్తనని నమ్మియున్నది. నేనిమె సౌందర్యమునకును వచనరచనలకును లోనై రాజద్రోహము సేయకుండ నిమెకు వైరాగ్య ముపదేశించి నేను బయలుపడవలెను.

కం. జనశూన్యమైనతలమున
తను వలచియు నెదురుచూచుతరుణి పయిం బడక
ఘనుం డెవండో తొలగుం, దక్కిన
మనుజులు హృదయములు కఱుఁగి మాయలం బడరే?

కావున భర్తృసంగమాభిలాషిణియైన యీమదవతీమణిముఖంబునం బడి నేనెట్లు రాజగౌరవము కాపాడం గలను? ముందు నాహృదయము చంచలతం బొందకుండం బ్రార్థించెదను.

గీ. చంచలత్వముచేతను మించుచుండు
చిత్తమా! ధైర్య మించుక చెందవలయు
రత్నమాలికాదృగ్బాణరాశి కీవు
పాలుకాకుండ సకలసంపదలం గనుచు.

టులైన నానేర్పుచేత రాజభక్తిఁ జూపి కృతజ్ఞుఁడ నగుట కిదియే మంచి సమయము; సమీపించెదను (అంగులల సమీపించును.)

ఇద్దరు—(చూచి లేచుచున్నారు.)

రత్న—(జనాంతికముగా) ఓసీ! మురళికా! ఉండుకున్నదాన వేల! నాకు మారు నాప్రియసఖు నర్పింపవే!

మురళి—అమ్మా! ప్రస్తుత మాపని సేయుదే!

రత్న—ఓసీ! అది యేమో కాని నాతనులత వడఁకుచున్నదే.

మురళి—ఔనమ్మా మరుగాలి సోకినతనులతలు పున్నాగాశ్రయము లగునంతకుఁ జలించుట నైజమే! ఇందుఁ గ్రొత్త యేమి కలదు?

రత్న—ఓసీ! నిగ పసుపోక డలిక్కడనా? ఇంక జాలించి కొంచెమీ విషయమునఁ దోడుపడఁ దగదటే.

[చెవిలో]

ఓసీ! మురళికా! నామాట మఱచియేపోతివి కదా!

మురళి—(తోటవైపుఁజూచి) అవ్వాల పిల్లలతో యేదియో పలుకుచున్నది. దానికి సమాధానము చెప్పి వచ్చెదను. (పోఁబోవును)

రత్న—ఓసీ! నేనుగూడ వచ్చెదను (మురళికి పైటకొంగు పట్టుకొని ఆపును.)

మురళి—ఏమీ! నీవును వచ్చెద వేమి? అంగులైన నావెంటఁ బడి రాక నన్నుఁగూడ నాపెద వేల? సిగ్గు ముందునకు నాకె వెనుకకు ను లాగుచుండుట నాకుఁ దెలియకపోలేదు. చాలుచాలు. సిఫారసుద్దించుకొనుము. నిలుపుము. ఇక్కడ నేనేల? (చంద్రికాంతుని) ఓ రాకుమారా! చంద్రికాంత! నీప్రియేశ్వరి కుచాదిభారములచే నిదివరకే నిలువలేకయున్నది. నీ విపుడామె కధికానందభారమును పైఁబెట్టినావు. ఆ భారముల నామె యూరుయుగళము సహింపలేకున్నది. కావున నీవా భారములఁ గొంత సేపు మోసికొని మాచెలియ లలసటఁ దీర్పుము. (నిష్క్రమించును.)

రత్న—(కొంచెము యోచించి తనలో) ఆహా! నేనెంతధన్యురాలను! మదీయవాంఛానికుంజంబు నేఁడె మొగ్గదొడిగినది. నేనిపుడు ముగ్ధత్వమ్మున నూరకున్నదో నిరాకరించితి ననియెంచుకొను నేమో! (ప్రకాశముగా) ఓరత్నపీఠమా! అనర్ఘ రత్న స్థాపిత వయ్యును అధిష్ఠాతా వలంబనము లేని సౌందర్యమును వ్యర్థమని యెంచి జన్మసార్థకమునకై తప మొనరించు నీకోరిక సఫలీకృత మొనర్ప నీ కలంకారమును గొల్పు మహాసియులు విచ్చేసియున్నారు. ఇఁక నీచింత తొలఁగినది లే.

చంద్రి—(తనలో) ఆహా! ఈవాక్చాతుర్యమునకు మితి లేక యున్నది. నాకునోరాడకున్నది. నేనిమాటకు నిరుత్తరుఁడను కావలసినదే! (తలయూఁచి యూరకొనును)

రత్న—(తనలో) అయ్యో! ఈయన మాటలాడుట లేదు. నేనుపదేశముగాఁ జెప్పితినని ప్రాణేశ్వరునకుఁ గోపము వచ్చినది కాబోలును. (ప్రకాశముగా) నాథా! మీ యనుపమానసుందరవిగ్రహసమావేశమునకై ఈరత్నపీఠికయే కాదు! నేనును దప మొనరించుచున్నదాన. ముందీపీఠికి నలంకరింపుఁడు.

చంద్రి—సాధ్వీమణీ! ఈరత్నపీఠిక నలంకరింపఁ దగినదానిచేతనే యలంకరించెదను [పెట్టెను పీటపైఁ బెట్టి తాను వేఱొకచోట గూరుచుండును]

రత్న—ప్రాణేశ్వరా! ఈసురటిచే మీ యలసటను మాన్పెదను. (విసరును.)

చంద్రి—ఓప్రమదామణీ! నీయుపచర్య నాకిరంతమునఁగల యిష్టదైవమునకుఁ జేయుము.

రత్న—(తనలో) ఏమిది! ఇంతభక్తియిట్టి యాచార మెందును గానలేదే? అయిన నట్టులే చేసెదను! [పెట్టెకు సమస్తోపచారములను జేసి పిదప భర్తకు జేయు నారంభించును.]

చంద్రి—ఓపురంధ్రిరత్నమా ! తాళుము. నీ వన్నివిధముల ధన్యవే సుమీ!

రత్న—దేవరకుఁ బత్నినౌటచే నేనన్నివిధములా ధన్యనే. వేఱె చెప్పనేల ?

చంద్రి—అందువలనఁ గాదు. దేవపతి సర్చించుటచేత.

రత్న—దేవతారాధన మెల్లరకుఁ గర్తవ్యమే. అందుఁగ్రొత్త యేమికలదు ?

చంద్రి—క్రొత్తలు కాకేమి. అనుపమానపరిమళోపేతమై నానావర్ణవిభాసురమైకన్నులకు విందుగొల్పు నాపుష్పరాజమునుజూచి తివా! యెంతమహదానందసౌఖ్యకరంబుగ నున్నదో! భగవన్నిర్మితప దార్థములతో సమానమగునట్లు లేచిత్రకారుఁడైన జేయగలఁడా ?

రత్న—ప్రాణేశ్వరా! ఔనది సత్యమే.భగవత్సృష్టివలనఁ గలిగిన యానందమును మించినది కలదని యెవరు చెప్పఁగలరు ?

చంద్రి—సరికదా ! అట్టియానందమే బ్రహ్మానందము. అది యేయిహాపరసౌఖ్యముఁ అదియే మోక్షము. అదియే పరమార్థము. అదియే జీవన్ముక్తి. కావున మనమిరువురము పరమేశ్వరధ్యానానంద మనుభవింతము.

రత్న—(తనలో) మొదటినుండియు వీరితీరు వేఱుగాఁగనుపట్టుచున్నది. నేను కొంచెము గడుసుఁదనముగా ముచ్చటించి వీరియుదంత మారసెదను. [ప్రకాశముగా] దేవా ! మీరు వేదాంతములుమెండుగాఁ బఠించినటు లున్నవారు అయుపనిషత్తులలోసుశ్లోకాదశినాఁడు కాంతలకుఁ గళాస్థాన మెచ్చఁటగలదని వ్రాయఁబడినదో వచింపఁ వేఁడు చున్నదాన.

చంద్రి—ఆప్రశంస యుపనిషత్తులలోఁ బనికిరాదు.

రత్న — అటులైనఁ గామకళాధ్యయనస్థానమైన కేళికాగృహమునఁబరబ్రహ్మవిచారము మాత్రము పనికివచ్చునా? ఇవేటిమాటలు?

చంద్రి — ఓసుశీలా! అదినిజమే. కాని, వివేకులైనవారు శాశ్వత సౌఖ్యమునకై యాశింతురు కాని తాత్కాలికసౌఖ్యముల కాశింతురా?

చ. ఇల జనియించుటే నరకహేతువు సృల కంతకంటెఁ గాం
తలఁ గవయన్ సుమార్గులను దా బ్చుటపీడము సేయు టందిగా
గలిఁగిన యట్టియైహికసుఖంబులఁ దేలుచు జన్మజన్మలన్
దొలఁగని దుఃఖసంతతులతోఁ బాలఁ బూనుట కే తలోదరీ!

రత్న — ప్రాణేశ్వరా! మీవైరాగ్యముఁజూడ మిక్కిలియాశ్చర్యమగుచున్నది.

ఉ. వేసముఁ దీరుచూడ నరవిందశరున్ వలపించు మీయుప
న్యాసము కాముకాగ్రిములనైన విరాగులఁ జేయఁజాలు మీ
కోసరసాగ్రగణ్యా! ఇది యుక్తమె నీప్రియురాలి కెట్టి యా
యాసముఁ గొల్పుచుంటి దయారస మొల్కఁగఁ గౌగిలింపవే.

చంద్రి — వేషముఁ జూచి నీవు శంకింప వలనుపడదు.

మ. లలనా! వట్టికి భ్రాంతిఁ జెందెదవు నాలాయంబుగా మానసం
బల సర్వేశ్వరునందుఁ జొన్పుటయె ముఖ్యంబైనధర్మంబు కే
వల వేషంబున నేమిసార్థకము భాస్వంతంబు కాశాల్మలీ
ఫలముల్ భోజ్యముకావె చిత్తమునఁ జేపట్టంగఁగున్ మోక్షమున్

రత్న — ఓప్రాణేశ్వరా! ఇదిమీనిశ్చితాభిప్రాయము కాదు. నాయుద్దేశమరయుటకై నన్నీరీతిఁ బరిహాసముఁ జేయుచున్నవారని తలంచెదను.

చంద్రి — ఓసాధ్వీరత్నమా! కలనైననేఁ ననృతమాడువాఁడను కానే!

రత్న—ఓసుందరాంగా! అట్టులైన నీది నాయదృష్టమా!

చ. పరిణయ మైనదాది నిను భావమునందునఁ జేర్చికొంచు మీ
సురుచిరమూర్తి నేగడియుఁ జూడఁగ గల్గునొ హాయిగా సుఖో
త్కరములఁ దేలనౌనొ యని కాలముఁ బుచ్చెద నాదుకోర్కె-
నీకరణిని నీకుఁబుచ్చి నను నాఁగిలి జేర్చవు నాయభాగ్యమా!

చంద్రి—ఓకాంతా! నీవు నిజముగ స్వర్గానందకారంబునఁ దగులొల్కనఁ జూచుచున్నావు.

మ. అతివా! నీకిది యేమి నిత్యసుఖసౌఖ్యమ్మున్నదిన్ గోరి స
ద్గతిఁ బాడిన్వలెఁ గాని తుచ్ఛసుఖముల్ కాంక్షించి స్వర్లోకసం
గతికిన్ బోవఁగఁ జూచుచుంటి విదియోగానందంబు గోపంబు పై
న్వాతలన్ మాంచును జన్మజన్మలకు చానిన్ జూతురే సజ్జనుల్.

అదిగాక

గీ. కామమోహాదిదుర్గాస్త్రబాధ
ములను బడి యుహసుఖముల నెంచె దేమి?
భవగహనసంతరణకి దానిని నెడలిం
పిష్ణుఁడతేడి దానులు విడిచి మాంచి.

రత్న—నా ప్రియాంగనా! వినుము.

గీ. ఐహికసుఖంబు లనుచు యత్నమున నె
ట్టు లాయుష్కసుఖంబుఁ బట్టఁ బట్టఁ
గామికాకులంబుఁ డా మోక్షగామి కాఁడు
నెపుడు బుద్ధోక్తుల మది నేల నిల్పవే కొట్ల.

అదిగాక కామసుఖము గర్హ్యము గాదా! చెప్పుచుంటిని.

మ. పురుషార్థంబులలోనఁ గాను మొక్కటై పొల్పాయు మారంగదా!
పరమామోక్షముకంటె ముందుగ వచింపన్ లేదె? కామంబు

నాచరణంబున్ బొనరింపకే యెటులు మోక్షప్రక్రియన్ జూతు
మీవిరహాగ్నిన్ వడి నార్ప వేడెదను రావేకౌఁగిలీవే సఖా!
(సమీపింపఁ బోవును.)

చంద్ర—సుందరీ! త్వరఁబడకుము.

ఉ. కాయము రోగపీడితముగా నొనరించుచు దుఃఖవారిధిన్
ద్రోయును పాపలోకముల దుర్గతులన్ బడఁద్రోయుసత్యముల్
బాయఁగఁ జేయుయౌవనము; పంశితురాలవు నీవు తుచ్ఛముల్
హేయమనోజ సౌఖ్యము లిసీ! మదికోరెదె? మూఢచిత్తవై.

రత్న—దేవా! నారికేళ వానరన్యాయముగా నేదో యొక సంగతి ననుసరించి యట్లు వాదించుచున్నారు కానినిజమారయుట లేదు.

చ. సంతతిలేనివారలకు సద్గతు లెట్టులు సంభవిల్లు నా
సంతతి నెట్లు పొందనగు జాయలఁ గూడకయున్న వేదవే
దాంతములన్ బఠించియు మహామునులై తలక్రిందుగాఁ దపం
బెంత యొనర్చినన్ సతుల నేలకయుండిన రావు సద్గతుల్!

చంద్ర—ఓసఖీలలామా! నీయుపన్యాసము కామశాస్త్రప్రవృత్తిని స్థిరీకరించుచున్నది. నేనుమాత్ర మామార్గము నవలంబింపను.

రత్న—ఓకపటనాటకాధ్యక్షా! ఇట్టివాఁడవు తొలుత నన్నేల పెండ్లి చేసికొంటివి? నీవేదాంత మావివాహసమయమునం దేగంగలోఁ గలసినది. లేక యింతలోనే యింత వేదాంతము ముదిరెనా! నాకు త్తుకఁ గోయుటకుఁ గాక నన్నేల పెండ్లిచేసికొంటివి?

చంద్ర—ఓరమణీ! నాకీవైరాగ్య మాదినుండియుఁ గలిగినచే. నీవివాహ సమయమున నీచేతి పూలసరమును ధర్మాదిస్వరూపుండును సత్యాత్మకుండైనదైవప్రభువునకే సమర్పింపఁజేసితిని. నిన్ను భగవంతునకే పెండ్లి చేసితిమి కావున నన్నేల కామించెదవు? సంతతభగవదారాధనాతత్పరవైసచ్చిదానందపరబ్రహ్మావలోకనంబునజీవయాత్రగడుపుము

రత్న — (తనలో) అయ్యో! దైవమా! ఈయానకీ వేదాంతము పదేశించి నాయాశాలతికను ద్రుంచినవా రెవ్వరో కదా! ఇఁక నీవిరహవేదనను నేనెటులోర్తును? హా! పంచశరా! నీకు సమయముదొరికినది కాంబోలు నిదే నీకు శరణ మనుచున్నదాన, నంతవఱకు నీపంచమ బాణమును నాపైగురిచేసి చంపకుము (ప్రకాశముగా) నాథా!

గీ. కామదూరుండవై నన్నుఁ గామబాణ
కీలలకుఁ బాలుగావింపనేల సఖుఁడ?
అతనుసౌఖ్యాబ్ధిఁ దేలించి ప్రాణదాన
మీఁగదే కాంత విలపింప హితకరంబె?

చంద్ర — కం. సకియా! ప్రాణము లీయఁగ
సకలసమర్థుఁడగు విష్ణు శరణు గన నగున్
సకళం బైహికసుఖముల
నీఁక నాదరిఁ జెప్పఁ బోకుమీ! విరహమునన్.

రత్న — ప్రాణేశ్వరా! తల్లిదండ్రులును భార్యయు లేక ప్రాపంచిక సౌఖ్య మెఱుఁగక భగవంతుఁడు స్త్రీపురుషులను సృజించిన హేతువు నెఱుంగని మానవమ్మున్యునిపోల్కి మీరు సంచరించుట పాడి కాదు. నరజన్మమెత్తి నందులకు నిహసుఖములననుభవించిపిమ్మటఁ బరసుఖములననుభవింపవలెను. ఇహము లేక పరముండ నేరదు. కొంచెమాలోచించిన మీకే తెల్లమగును. వేయి యేల? ప్రథమసోపాన మెక్కకుండ నంత్యసోపానమెట్లెక్కెదరు? కావుననావిన్నపమాలోచించి నీప్రేయసిపై విజృంభించిన యీపంచశరుని గండడఁగింపుఁడు.

చంద్ర — ఓ సాధ్వీమణీ! నీమాటలు నాచెవికి సోకవు. నీకిచ్ఛ యున్న యెడల నావలె ముక్తసంగవై యోగిజనాదరణీయమైన మార్గమవలంబించి పరమును గనుము.

రత్న — అక్కటా! దేవా! మీకిది యేమి వెఱ్ఱి!

సీ. శృంగారరసము వర్ణించు మీనెమ్మోము
వెలిబూదిమించు రేఖలకుఁదగునె ?
తేటినారుల సొంపుఁ దెగడు మీపెన్నెరుల్
తగునె కెంజడలబంధమ్ములకును ?
సకియహారపుఁ జిక్కు సవరింపఁగల వ్రేళు
లేఁతల రుద్రాక్షల పటిమకోర్చు
వెలఁదికి నమృతంబు విందుఁజేసెడు మోవి
చులుకాంబువుల గ్రోలఁగలుగు నెట్లు ?
గీ. నవనవోన్మేష మీ యౌవనం బదేల
యీశ్వరారాధనము లేల ? యెమ్మెకాఁడ
పంచశరసౌఖ్యసామ్రాజ్యపట్టమునకు
రాజువై మేలుకొనుము శ్రీరాజమాన్య.

చంద్రి — ఓచామీకరగాత్రి ! కాముకీజనులఁబోలి - నీవును నిస్సారము నిస్తేజమునైన మోహాంధకారమునఁ జిక్కువడినావే ! నీ చదువులెల్ల నీదృశముగాఁ బరిణమించినందులకు యోచించుచున్న వాఁడను.

సీ. మొగము చందురుఁ డటంచు మోహించెదరు కాని
పెన్గ్రంథియుతి మది దోఁచ దకట !
కనుల గల్వలపోలికను నుతింతురు కాని
పలలగోళకలంచుఁ బలుకరెంచు
కుచములు బంగారుకుండ లందురు కాని
దుర్మాంసశకలవర్తులము లనరు
పెన్నంటియూరుల చెన్నటందురు కాని
చాలుపొందఁగా నస్థిపుంజ మనరు.

గీ. అకట మలమూత్రభూయిష్ఠ మైనయట్టి
బొమ్మఁగాంచి మనోరథంబులు చిగుర్ప
నైహికసుఖంబులను గూడి యందరాని
మోక్ష మందక చెడిపోవ్రు మూర్ఖుఁడ నొకో.

రత్న—అయ్యో దైవమా! నేనెంతబ్రతిమాలుకొనినను దాఁ బట్టిన కుందేటికి మూఁడేకాళ్ళనుచున్న యీలుతనపట్టువదిలకున్న వాఁడు, నేనీమన్మథానలమున దగ్ధమగుట నిశ్చయముగాఁ దోఁచుచున్నది. ఇఁక నాకేది దిక్కు? ఓమనోనాయకా! అగ్నిసాక్షిగ నన్ను బరిణయమై నన్నొల్లననుట ధర్మముకాదు. మీరాపు నిరాకరించినచో మన్మథుని చే తనో లేక బలవంతముగానో ప్రాణముల దొఱఁగుట నిశ్చయము.

చంద్రి—ఓకాంతామణీ? ఆత్మహత్య మహాపాతకంబు నేఁజె ప్పినట్లు పైవారాధనఁ జేసికొనుము, నేనుమాత్రి మాతుచ్ఛసుఖమునకు సిద్ధపడను.

రత్న—(తనలో) హాదైవమా! నన్నిట్టిదుఃఖసముద్రమునముం చివేయుటకు నేనేమిపాపముఁ జేసితిని. ఏజన్మంబున నెవ్వారికెడఁబాటు చేసితినోకదా! అయ్యో! నేనిట్లు విలపించినఁగార్యమేమి? ఇంకనుప్రా ణేశునిప్రార్థించెదను. ఓప్రాణేశ్వరా! నాకు మహాపాతకంబు వచ్చునని శంకించుచున్నారుకదా! అటులేల కానలెను? ఏలుకొనిన దయయుం చి యేలుకొనుఁడు. లేకున్న మీచేతులతోఁ జంపివేయుఁడు కానినేను మాత్రము మిమ్ములను విడిచి యీాస్థరాగ్ని కాహుతి కాఁజాలను. (కౌఁగిలింపఁబోవ ద్రోసివేయును.) హా! పరమేశ్వరా! (మూర్ఛ ల్లును.)

చంద్రి—(తనలో) బాగు! బాగు! రాజద్రోహము సేయకుండ నేనిప్పటికిఁ గదా యీకాంతనుండి తప్పించుకొని కృతకృత్యుండనైతి ని. ఈసమయంబున నేనీమెకుఁ గన్పడకుండఁబోయినచో నన్నుఁగానక

కొంతసేపు విలపించి పిమ్మట నీపెట్టెనుదెఱచి యందున్న బాలకుని
వాని మెడనున్న వృత్తాంతపత్రికను వీక్షించి నిజముఁ దెలిసికొనును.
కావునఁబరులెరుంగకుండ మాపురమునకు నేఁ బోయెదను.

(నిష్క్రమించును.)

రత్న—(లేచి నలుదిక్కులు చూచి) ప్రాణేశ్వరా! ప్రాణేశ్వ
రా!ఏమి! ఎందును గానరాకున్నవాఁడు! హా; అట్టివాఁ డెచటనున్న నే
మి! అయ్యో! నేనటులనుకొనుట భావ్యమా? వెదకెదను! ప్రాణేశ్వరా!
యెందు డాగితివి? అయ్యో! నీజాడ దెలియకున్నదిగదా !

గీ. నాధవైన నన్నిట్లు లనాధఁ జేసి
పాడియే నీకుఁ బోవంగఁ బ్రాణనాధ !
కరుణమాలిన చిత్తంబు కలజనంబు
లవ్యయానందవార్ధి నోలలాడు టెట్లు?

అక్కటకటా!నాథా! నీయిల్లాలి నొకతుంటవిలుకాఁడంటి వేధించుచుం
డ నీవుపేక్ష సేయుట న్యాయమా?

చ. పరభృతమంజులస్వరము పర్వ మిళిందపుమ్రోఁతగూర్చి యా
మరుఁ డరవిందకుంద సుమమార్గణజాలము లేయసాఁగెనో
సరసుఁడ! నాదుమేన విరసం బగుచూడ్కులఁ జొన్పఁబోక స
త్వరమున వచ్చి కావుము కృపారస మొల్కఁగ నీ సతీమణిన్.

అదె వారియిష్టదైవముగలకరండము! ఆయన నిజముగా వెళ్ళియుండిన
చో దీనిని విడిచిపోవు టెట్లు సంభవించును! కాన నిశ్చయముగ మఱే
యెందులకే నేగనోపు. ఇంతలో నీయన యిష్టదైవమన నెట్టిదో చూ
చెదను (పెట్టెను తెఱచికని) ఆహా ! యేమిది ! ఇందుల కీశిశు వెక్కడ
నుండి వచ్చినది ? ఈ బాలుఁ డీయన కిష్టదైవ మెట్లయ్యె ! పెట్టె
దీయఁగ నేవీని దేజఃపుంజంబు దిక్చక్రంబుల నాక్రమించె. (పరిశోధించి)

గీ. బాలుఁడు పురిటిలోపల వానివలెనె
తోఁచు మొగమునఁ జిరునవ్వు తొంగలింప
దేహకాంతులు చంద్రుని దీప్తికంటె
మించి వెలుఁగొంది జనులఁ బ్రేమింపఁజేసె.

(నిదానించి చూచి) ఇతనిమెడ నేదియోపత్రిక గన్పించుచు న్నది. చూచెదను (విప్పిచూచి)హా! పరమేశ్వరా! (మూర్ఛిల్లి లేచి)ఈ పండ్రెండురోజులపిల్లవానిని నాకుఁబలిగాఁజేసితివా? హా! భక్తరక్షకా!

అట్టివాఁడవు నా కీగోహావన మేల కల్పించితివి. పాలుతాగుట సైతమెఱుంగని యీబాలునితోనా నేనుగాపురముసేయుట! కటకటా! నాజవ్వన మంతయు శూన్యగేహమున కెత్తినదీపికవలె వ్యర్థమయ్యెఁ గదా!

అయ్యో! ఇఁక నా కేది దిక్కు? (ఆలోచించి) ఇఁకఁ దైవమే దిక్కు. ఓశంకరా! నెఱజవ్వనముననున్న నన్నీ బాలుని కంటఁగట్టినఁ పలు వెతలపాలొనర్చి కాని యీశిశువునకు నాయుష్షును బోయ లేకపోయి తివా! అందులకై నాకుత్తకగోసితివా! ఇఁక నీకన్నులు చల్లపడెనా! శివశివా! ఇఁక నేనెందుఁ జొత్తును. ఈసంగతి మాతండ్రిగా రెఱిఁగిన చోఁజంద్రచూడమహారాజును పుత్రికళత్రాదులతో నంతమొందింపఁ గలఁడు. కావున నివిషయ మాయన యెఱుంగకుండ నేనీబాలునిఁ దోడ్కొని యరణ్యంబుం జొచ్చి యందు వసించి పోషించుకొనుచుఁ గాలము గడపెద. కొంతకాలమునకైననాకో ర్కెతీర సంపునా? ఈచం ద్రకాంతుఁడునుశంకరవరప్రసాదసంభవుఁడనుచువ్రాయఁబడియున్నది. కావున నేనరణ్యములకై పోయెదను. ఓకేళికాగృహలక్ష్మి!నీయలంకా రము వ్యర్థమైనదిసుమీ! వేలయన నీర్భాగ్యురాలనైన నానివాసము వలన ఇపుడు నిన్ను విడచి నేనడవులకుఁ బోవుచుండుటచే నీవన్యాకార

ణమున నేని సమగ్రసంపత్తినందగలను. ఓగృహలక్ష్మీ! నాకిక ననుజ్ఞ.
అయ్యో! నాకు నోరు రాకయున్నది. ఎంత యేడ్చిన నేమిలాభము.

సీ. కమనీయమణిదీపికాంకురాంచిత హైమ
భంజికలార హృద్బంధులార!
అనుపమానందంబుగను నవి నాడెడు
మురిపెంపుటంచవారములార!
నుతికింపుబచరించు రతిమించులీలచే
చెలువొందు పెంపుగు చిలుకలార
పంచమస్వరము పర్వంగ జొక్కికగ లల్లి
ప్రియము గొల్పెడు పారపికములార!
గీ. పరమసంతోష మిడు చిత్రపటములార!
సరసకవితాదిసేవ శాస్త్రంబులార!
నను మరువబోకుడు నీసఖీజనములార!
సెలవొసంగరె నాకిక జెల్లె బుణము.

ఈవృత్తాంతము మాతండ్రిగారెఱింగి నామామగారిని శిక్షింపకుండ నేను పోయెదను. (నిష్క్రమించును.)



శ్రీ

చంద్రకాంత నాటకము.

పంచమాంకము.

(ఒక రాక్షసుండు ప్రవేశించి)

అనేకోణపురరాక్షసులారా! సేనానులారా! మన రత్నమాలభర్త యనుపించుకొనుచున్నవాండు నిజమైనభర్త కాండనియు నాచంద్రికాంతుండు పిల్లవాండనియు నీతండు మంత్రికుమారుండనియు చంద్రిమాపురమందు జరిగించిన వివాహము కపటమనియు నెఱింగి రత్నమాల పతియైన బాలకునిం దోడ్కొని గృహంబునకుం బోయెనని తెలిసికొని మనసింహకేతుమహారాజగారు మితిమించిన కోపావలంబన మండి పడుచు చంద్రిమాపురిపైకి యుద్ధమునకుం బైలుదేరుచున్నవారు కావున మీరెల్లరు సప్రమత్తులరై సమరసన్నాహమును నుండుండని మహారాజుగారి యాజ్ఞయైనది. సిద్ధముగ నుండుండు తెగును కుత్తుకబంటి దాక రుధిరము ద్రావి మైమరచి నిద్రించు నీరక్కసు లూరక మేలుకొందురా! ఇనుపకాండలం గాల్చి పెట్టింగాని మేలుకొనరు. అట్లే చేసెదను. ముఖ్యాంశము రత్నమాల నరణ్యంబున వెదకి తెచ్చుటకు బోయినవాండు కాని నాకంటె వాండు బాగుంగా గాచును.

(నిష్క్రమించును.)

ప్రవేశము.

రంగము — అరణ్యము.

[బాలకునితో నరణ్యమున రత్నమాల ప్రవేశించును]

రత్న — హా పరమేశ్వరా! హా జగదీశ్వరా!

ఉ. పాములు బుస్సుకొట్టఁ బులిబారిణము పైననె పోవఁగా మృగ
స్తోమములు బొబ్బరింపఁగనె చప్పున గుండెలు వీలఁగా ద్విప
స్తోమము గాండ్రుగాండ్రుమనుచో మొయినిల్వనీరుగాఁగ నే
నేమొయి సంచరించెదనొ యీ కడు ఘోరఁపుగాన నక్కటా!

ఓరి హతవిధీ! ఈ ఘోరారణ్యంబున నన్నుఁద్రోసి నీవు కానట్టులూరు కొంటివిగా!

గీ. పద్మరాగస్థగిత మైనభర్మసౌధ
ములను మెలఁగఁగ నోచుగు శిల లటంచు
సట్టి నా కట్టిభయదమా నడవియందుఁ
దిరుగఁ బ్రాప్తించె దుష్టవిధికృతి నహాహా!

అయ్యో! ఈ నాదయితుం డేఁచ్చుచున్న వాఁడు. ఈయరణ్యంబునఁ బా లెటులు సమకూర్తును? దైవమా! హతవిధీ! బాలునిసైత మేడ్పింప వలెనా? హా పరమేశ్వరా! ఈపసికూన నెట్లు మనుపఁగలను?

సీ. జోలపాటలఁ బాడుసొంపు నెఱుంగ నే
లీల నీబాలు లాలించుదాన?
ఉగ్గు లనఁగ నెవ్వియో యూల మెఱుఁగ నీ
శిశువు నేగతిని రక్షించుదాన?
అంగరక్షలఁ గొంచెమైన నెరుంగ నీ
కందు నేచందాన కాచుదాన?
జలక మాడించుపరికంప మెఱుంగ నే
చెన్నునఁ బతిని బోషించుదాన?

గీ. ఘోరవనములఁ బొలెట్లు కూర్చుదాన?
పొందుగా నూనె నేక్రియఁ బూయుదాన?
కాయమున కేవిధిని వేఁడి చేయుదాన?
సిసువు ప్రాణంబు లేరీతి నిలుపుదాన?

ఓవనతరుజంతుసంతానములారా! మీరైనఁ బ్రోవరాదా!

సీ. పతి దైవ మంచు నామతి నమ్మి వచ్చితి
మధు విచ్చి బ్రోవరే మావులార!
ఆకొన్న నాపైతుఁ డడలుచు నున్నవాఁ
డాలించరారె పికాళులార!
మకరందములను డింభకునిఁ బోషింపంగ
రారె యోసద్భ్రమరంబులార!
పాల నించుక నిచ్చి భక్తితో నాపతి
గావరే యోవనగోవులార!

గీ. ఎంత బ్రతిమాలుకొనినఁ గాసంతయైనఁ
గరుణ లేకుండెనే వనాగంబులార!
ఆపదలయెడ రక్షించునట్టివారె
యాప్తు లగు టది యెఱుఁగరో యగములార!

హా! దైవమా! నేనెంత బ్రతిమాలుకొనినను వీనిలో నొకటియు నాదీనాలాపముల నాలింపదాయె నే నెంతపాపముఁ జేసితినో కదా! ఈ రాకుమారు నేనెటులు పోషించుదాన? (ముల్లు గుచ్చుకొనుట నభినయించి) అబ్బా! ఈముల్లు గుచ్చుకొనుటచేఁ దేలు కుట్టినట్టుల భగ్గున మండుచున్నది.

ఉ. కాళుల ముల్లు గుచ్చుకొనఁగా సహియింపని నాకు ఘోరశా
ర్దూలవరాహనాగవృక దుష్టభుజంగవిహంగమాకులా

భీల వనంబునం బతినిఁ బెంచుము యీవిధి నష్టకష్టముల్
చాల భరింపఁ గావలసె సారసగర్భు విధాన మక్కటా.

[తెరలో వ్యాఘ్రరవము.]

(విని భయమునభినయించి) అబ్బా! యీధ్వనినాకుఁ జైతన్యమునుడ ప్పించినది. (చూచి) అల్లదెవ్యాఘ్రము. (ఉద్దేశించి) ఓ వ్యాఘ్రమా!

చ. కినికిని మూని నాపతినిఁ గావఁగ బూనెదవేని నీకు నా
తనువు నొసంగెదన్ రుధిరధారలఁ గ్రోలి పిపాసఁ దీర్చి కొ
మ్మనువుగఁ గాననాంతరములం దిట బాముల క్రొవ్విజాల ఘో
రనరకవాసమే హితకరం బని తోఁచెడు వ్యాఘ్రరాజమా!

అక్కటా! ఈపెద్దపులి నన్నుఁజూచి వెనుకకుఁ బాఱిపోవుచున్నది. దానిప్రాణములకు నేనే మృత్యువలెఁ దోఁచితిని కాఁబోలును. ఈమృగములన్నియు బ్రహ్మాండభాండకర్పరము నగులనార్చుటయేకాని నన్నొక్కటియు మ్రింగదయ్యె. నేనేమి సేయుదును. ఈయరణ్యమున దారిగానక కీచకగుల్మంబుల నొత్తిగించుచు నడువ ముండ్లు గ్రుచ్చుకొని వేయి తేళ్ళొక్కసారి గుట్టినట్లు మండుచున్నది. హా దైవమా! ఈబాధనుండి మమ్ముఁ దొలఁగించువా రెవ్వరు? అల్లశీతలచ్ఛాయలచేఁ బ్రాణబానంబుఁ జేయఁజాలిన యాసహకారము నాశ్రయించెదను. (సమీపించి) అయ్యో! కళిపిలకాగుచున్న శైలముపైని నుదకశీకరములఁ జల్లినటు లీతీయమామిడియున్న గలపుంగుత్తులు విరహాభరపీడితురాలనై యున్న నాయెడల దనపంచశరసాయకత్వమును జూపుచు నిమ్మడిగ బాధించుచున్నవి. (తలయూచి) అకటా! నైజగుణమునకు మందు లేదుకదా!

గీ. ఊరకే వేచ మీకిది యుచిత మగునె?
పగను సాధింపఁ దలఁచినఁ బ్రాణములను
దీయవలెఁగాక, వ్యర్థవృత్తినిఁ జరింపఁ
గార్యసాఫల్యమే సహకారములార!

హా దైవమా! పేరాకలిచే నీరాకు చూరని కడుపు వెన్నున కంటుకొని పోయినది. ఇంతవరకు క్షుద్బాధచే నేడ్చియేడ్చి యిప్పు డేడ్చుటకైన శక్తిలేక వాడు వాడిన తామరపూవువలె వ్రాలఁబడి కన్నులు మూసి కొన్నవాఁడు. (చూచుచు)

క. నీకనుదమ్ముల యందము
నాకేల్లాగో చూప విపుడు నాయన! క్షుధచే
వ్యాకులమున మూసితివే
రాకాసీతాంశుఁ గనిన రాజీవమునన్.

హా ప్రాణనాయకా! నీ వెపుడో నవవయస్కుఁడవై నామనోరథం బీడేర్చెదవని పేరాశ చేయుచున్న నన్ని ట్లనాథనుగఁ జేసి చూచుచుండుట న్యాయమా?

కం. ఎలప్రాయముగలిగిన నీ
కలకలనెమ్మోముఁ జూచి కనువిరిహామునన్
గలలో నైతిము నీదే
హాలతనె చిత్తమున నిటు మహాప్రీతి గందున్.

హా! ప్రాణేశ్వరా! ఇపుడు మమ్ముల రక్షించువా రెవ్వరు? దిక్కుమా లినవారికి దేవుఁడే దిక్కనునట్లు పెద్దలుఁ జెప్పుచున్నను పరమే శ్వరుఁడే రక్షకుఁడు. ఓ పరమేశ్వరా!

దండకము. శ్రీదివ్యకైలాసవాసా భుజంగేశభూషా కృపాసాంద్రికల్లో లినీశా! మునీంద్రాదితోషా! సురేంద్రాదిపోషా! విపక్షప్రశోషా! భవత్పాదనీరేజ యుగ్మంబు నే మానసంబందు సేవించుచు న్నున్ గృపన్ జూచి యస్మన్మనోనాయకుం డాకటన్ గుందుచు న్నాఁడు దాక్షాయణీనాథ రక్షింపు రక్షింపు దక్షుండ వీవేకదా! దేవదేవా! మముంగావవేవా? అఘారణ్యదావానలా! భక్తచి త్తాంబుజాంతౌఘవాసా! లసత్కృత్తివాసా! మహాపాల్లాసదోహాను జోహారు జోహారులో శంకరా!

ఆహా! అద్భుతదేదీప్యమానమై తేజస్సు వొడమి కన్నులకు మిఱుమి ట్లుగొల్పుచున్న దిదియేమి చెపుమా (చూచి) ఓహో! ఇద్దఱుదివ్యపు రుషులాకాశయానమునుండి యరుదెంచుచున్నవారు వారిశరీరకాంతు లిట్లు వ్యాపించుచున్నవి. ఇఁక నేను ధన్యురాల నగుదునేమొ.

[అంతట నశ్వినులు ప్రవేశింతురు.]

అశ్వి——ద్విపద. కాంతరో! పార్వతికాంతునికృపను

కాంతుఁ డాయెను జంద్రకాంతుఁడు నీకు
నంత డల్ప మగునాయు పందియుండుటను
సతిగాఁగ నినుగొన్న సంపూర్ణజీవి
యగుటయు విధికృతం బౌటను జేసి
మగనిఁ జేసిరి నీకు మదిఁ బొగలకుమి.
కారణాంతరమునఁ గడగండ్లఁబడఁగ
దారసిల్లెనునీకుఁ దల్లిరో వినుము.
ముందు నీపతితోడ మోదంబులెల్లఁ
జెందెద విఁక నీకుఁ జేటులు లేవు
క్షుత్పిపాసలు మిమ్ముఁ జేరనేర వింక
హృత్పద్మమున భర్త నెంచి సేవింపు,
మిదె వానియంగుళి నిడెదము సుధను
ముదమున నోటికిఁ గదియించు మమ్మ.

రత్న——మహాత్ములారా! మహాప్రసాదము. ఈనాదయితుం డు సకలకళాపరిపూర్ణుఁ డగుట కనుగ్రహింపవేఁడెద. నా కీయవ్యాజ కరుణాకటాక్షపూర్వకమగు నుపకృతిఁ జేసిన మీనామములఁ దెలిపి నావీనుల సార్థవంతములుగాఁ జేయుఁడు.

అశ్వి——ఓసాధ్వీమణీ! గురుసందర్శనమాత్రమున నీనాథుండు సకలకళాప్రవీణుఁడును ధీరోదాత్తాదిగుణములుకలవాఁడునగును. మేమశ్వి

నులము. నీప్రార్థనమునకుఁ గరుణించి పార్వతీవల్లభుండు మమ్ముఁబంపఁ
గావచ్చినారము.

రత్న — ఆర్యులారా!

క. విష దంభోనిధి మునుఁగుచు
నుపమింపఁగరానికష్ట మొందెడు నను మీ
కృపచేతఁ బ్రోచితిరి యే
తప మొనరించితినొ మున్ను ధన్యులఁ గనుటన్.

అశ్వి — ఓపతివ్రతారత్నమా! మేము పోయెదము.

రత్న — పూజ్యులారా! రక్షకులారా! మీకుఁ బదివేల వందనములు.

అశ్వి — సంతతసుఖీభవ! (నిష్క్రమింతురు.)

రత్న — ఆహా యేమి! నాభాగ్యము! భగవంతుఁడు కరుణాళుండై రక్షించెను. ఆఁకలిదప్పులవల్లను వ్యాధిబాధలవలనను భయము లేదుకదా! ఇదే నాదగుతపము.

గీ. తెల్లవారునప్పుడు తెల్లతామరలేని
పూవు విడుచుచుండు పోల్కి నహహ
అమృతపాన మొదవినపు డెల్ల విభుఁడు
కన్నుఁగవను దెఱచుచున్నవాఁడు.

కావునఁ గొంతకాలము మానోపనపత్రములచే నొప్పు వటవృక్షము క్రింద వసించి యీనిదాఘదివసంబులఁ గడపెదను.

(నిష్క్రమించును.)



శ్రీ

చంద్రకాంత నాటకము.

షష్ఠాంకము.

రంగము—చెరసాల

[చంద్రచూడుఁడు ప్రవేశించుట.]

చంద్ర—హా భగవానుఁడా! శంకరా! పూర్వకృతులు సర్వదా వక్రతమములు సుమీ! యేలయన

ఉ. ఆయువు లేనిపుత్త్రుని దయారస మొప్పఁగ నిచ్చి వానిదీ
ర్ఘాయువుఁ జేయ ఘోరతమమై తగుతంత్రముఁ జేయఁబూనఁగా
నాయతినంబునంపినను మహోత్కటకష్టము లందఁ జేసితే
శ్రేయమె పైనిసీరములఁ జిల్కుచుఁ గ్రిందను మంటబెట్టుటల్.

ఓ భూతనాథా! నీవనుగ్రహింపవని యన్నచో నిన్నేమియునిర్బంధముఁ జేయుదునను కొంటివా! ఏమి నావెఱ్ఱి! నన్ను నిగ్రహించుటకువలఁచిన వాని ననుగ్రహించినాఁడని పలుకుచున్నాను! ఇసీ అటులనరాదు నాపురాకృతకర్మను నే ననుభవింపక యెవఁ డనుభవించును అందువలన భగవంతుఁడు నింద్యుఁడు కాఁడు. ఓ శంకరా!

చ. ఒకపరి గద్దెమీఁద నధికోచ్ఛ్రగతిన్ వసియింపఁ జేసి భూ
పకులము గొల్వ నిద్రసుఖవైభవరాజ్యము లెల్లఁ జేయు దిం
కొకపరి బందెలోపల మహాగ్రహుఁ గష్టము లందజూతు విం
తకును మదీయకర్మఫలతంత్రము నిన్ననసేల శంకరా!

అక్కటా! దిక్కుల నిండినకీర్తిగల నేను దిక్కులేక యొకపిశితాశనునికి బద్ధుఁడనై యుండవలసివచ్చెనుగదా! అమాత్యులునాపరివారము, నా పట్టమహిషి యేమయిరో ఎంత విలపించుచున్నారో తెలియకున్నది.

అక్కటా! నేనిటు చేసితినని నాపైఁజలంబున నారత్నమాల నావంశాంకురమును దనకు భర్తయునైన చంద్రికాంతకుమారు నెందేసి బారనైచి పోలేదుకద! ఆమె మహాపతివ్రత. ఆమె కట్టిదుర్బుద్ధులు దూరములు. బాలకుఁడని నిరాకరింపక తప్పక పోషించి పెద్దవానిగాఁ జేయునుహా! నాకిట్టిభాగ్యము కలుగునా! నిశ్చయముగ నటులేయైన నేనెందు చచ్చినను ధన్యుఁడనే. చావనేల? నామంత్రి మొదలగువారు నన్ను విడిపించుకొనఁ బ్రయత్నము సేయకుందురా! అతఁడు స్వార్థపరుఁడు కాఁడు పరోపకారి. ఓమంత్రిపుంగవులారా! సేనానులారా!

చ. అధిపుఁడువోయెనంచుమదియుంచకవిచారముమానుఁడయ్యమీ
ప్రథితబలంబుఁ జూపి యసురప్రభు దోలి స్వగౌరవంబు మా
నధనములన్ గ్రహించుకొనినన్నునుదోడ్కొని పోవరయ్య యీ
విధిఁ దెలవోయి యుంటటులు వీరులకున్ దలవంపు గాదుఁడు.

కటకటా! ఇచట నేనుండి ఎంతపరితపించిమొగినట్టుకొన్నను ఆలకించువారెవరు? క్రమక్రమముగ గాలము మారుచుంటటు హృదయములు గూడమారగలవు.

చ. తెలివియు నాత్మగౌరవము తేకువయున్ స్వమతాభిమానమున్
దెలియక మూఢులై శిలలు వృన్నన జ్ఞానము లేమి నదరిలో
పలను మునింగినట్టి నరపాంసులఁ గాచ్చిన నేన్గ తొర్క్కినన్
మెలకువరాదు నీతులను మెల్లనఁ జెప్పినఁ జెవ్వి వచ్చునా?

కావున నేనీచెరనుండి యనార్యమైనను, ఎట్టాగులో తప్పించుకొని పోయెదను సమయమునకుఁ గావలివారును నిద్రించుచున్నవారు. అల్లగవాకు మెంత బలవత్తరముగా నున్నదో చూచెదనుగాక (పట్టుకొని కదల్చి వేసితీయును) బాగుబాగు ఇదియొక మంచిశకునము.

(ఎక్కడికిందికి దుమికిపోవుచు) నేనెవ్వరికిఁ గనఁబడకుండ నడవి మార్గములఁబట్టి పోయెదను. నాభాగ్యవశమున బాలకుని గొంపోయిన రత్నమాల కనుపడఁగూడదా !

(నిష్క్రమించును.)

రంగము—అరణ్యము.

[చంద్రికాంత వనబాలకుల ప్రవేశము.]

పాట.

చంద్రి—

చెలువుఁడ సింగపుఁబిల్లలతో చెలగాటంబుల నాడుదమా
కులుకుచు వీపుల నెక్కి యుద్ధంబుగ మొలఁగి సవారుల జేయుదమా
అలయక గంతుల వేయుదమా.

వనబా—

సింగంబుల పదివేలబలంబుం గల నీకరి యొకబిరుదా
చెంగుచు దాటఁగ బడిపోవుచు కష్ట భంగంబగు నేరాను సుమీ
బొంగరముల యాటలు లేవా.

చంద్రి—

పిరికిమాటలాడెద వేలా హరితో నాటలె యాటలురా
పరుగువారుసింగముపై నిలచియు సరిగున మొగ్గలు వేయుదమా
సయ్యాటంబుల నాడుదమా.

వనబా—

క్రూరమృగంబులతో నాడకూడదు బాలుర నుగు మనకు
సారమైన పూఁదీవపుటుయ్యేలఁ జేరుచు దూగుదు దొక్కుదమా
కూరిమి పూచెండ్లాడుదము.

చంద్రి—ఓరీ! శబరకుమారా! నీవిచట నేయుండి చూచుచుండుము. నేనాసింగము నెక్కి సవారిదీసెదను. (నిష్క్రమించును.)

వసబా— అమ్మయ్యో ! చూపుల కుఱుతపిల్లవలెనున్నాఁడు కాని సింగముపై నెంతసులభముగా నెక్కి సవారీయుచున్నాఁడో ! బలే కుమారా ! బలే ! నీవు చిన్నవాఁడవైనను కండబలము గలవాఁడవు. అరరే ! యెంతవింతో ! సవారి చేయుచు చెట్లకొమ్మలు బట్టుకొనిసింగంబును కాళ్లతో సులభముగాఁ బైకెత్తి వేసినాఁడు ! అబ్బో రబ్బో ! యెంతచిత్రిమో ! అదిగో వదలివేసి తిరిగిసవారీ—అయ్యో అయ్యో క్రిందఁ బడవేసినది పారిపోవుచున్నది. అయ్యబాబో ! యెంతసాహసమో తిరిగి లేచి దానిపై పఱుగిడుచున్నాఁడు. వచ్చినది పోవద్దు. అదే పట్టుకొన్నాఁడు తిరిగి సవారిచేయుచున్నాఁడు. బుర్రబద్దలకొట్టినాఁడు చచ్చినది. చచ్చినది. కళేబరమును చెవులపట్టుకొనిలాగుకొనివచ్చుచున్నాఁడు. ఆహాహా !

[అంతటఁజంద్రికాంతుఁడు యథోక్తముగాఁ బ్రవేశించును.]

చంద్రి—ఓరీ! దీనిని జూచితివా?

వసబా—బాబూ! చూచినాను నీకు దెబ్బతగిలినదా ! క్రూరజంతువని నేచెప్పలేదూ.

చంద్రి—అయిన నిపుడునా కేమియు దెబ్బ తగులలేదుగాని యీసంగతి మాఅమ్మతోఁ జెప్పకుమా !

వసబా—నేనబద్ధమాడను. ఆమె వచ్చుచున్నది. నన్నడుగకుండఁ జేసికొనుము.

రత్న—(ప్రవేశించితనలో) ఆహా ! నాభాగ్య మేమని చెప్పుదును. మన్మనోహరుని కోర్కెలు నానాఁటికి కొనసాగుచున్నవి. (ప్రకాశముగా) రాజపుత్రా! నన్ను విడచినీవిట్లొంటరిగా నేలవచ్చితివి?

చంద్రి—వచ్చిన నేమిభయము ? పండ్లకై వచ్చితి.

రత్న—వానిఁ దెచ్చి యిచ్చుటకు నేను సిద్ధముగానున్నాను గదా.

చంద్రి—అయినను నాయంతట నేనేకోసికొనవలెనని యాస పుట్టి వచ్చితిని.

రత్న—నీకుఁ దేనియం దాసపుట్టిన దానికై యేగెదవా ? అది తప్పుగాదా ?

చంద్రి—ఇందేమి తప్పు ?

గీ. దేవుఁడే మనుజు లందఱు తినుటకొఱకు
వనములను పెంచియును ఫలింపఁగఁ జేసె
వానిఁదినుటకు నాజ్ఞకావలసె నొక్కొ !
ఎవరిసొత్తు వారలు భుజియింపఁ దగదె ?

రత్న—(తనలో) ఆహా నేనెంత ధన్యురాలను ! నామనోహరునితో శృంగారసల్లాపముల కిదియే ప్రారంభము. ఈసంభాషణచంద్రికాంతున కజ్ఞాతరసగర్భితమైనను జ్ఞాతయావ్వన నగుటచే నాపాలిటి కిదియమృతోపమానముగ నున్నది. (ప్రకాశముగా) చంద్రికాంతా! యెవరిసొత్తైదో నీవెఱుఁగుదువా ?

చంద్రి—అమ్మా ! తెలిసినంతవర కెఱుఁగుదును.

రత్న—తాళుము తాళుము. నన్నమ్మా ! యని పిలువకుము.

చంద్రి—మఱేట్లు పిలువవలెను.

రత్న—రత్నమాలికా ! యనిపిలువుము.

చంద్రి—అమ్మయ్యో ! నేనంత పేరునఁబిలువలేను. కొంచెముకొంచెముగాఁ జెప్పుము.

రత్న—ర,త్న,మా,లి,క,
చంద్రి—ర,త్న,మా,లి,క,
(అనియొక్కొక్కయక్షరముగా రత్నమాల చెప్పఁగాచంద్రికాంతుఁడుఁ పలుకును.)

రత్న—రత్నమాలిక.

చంద్రి—అమ్మయ్యో నేనంత పలుకలేనుఁ ఊఁ ఊఁ.

రత్న—పోనిమ్ము ప్రియా! అని పిలువుము.

చంద్రి—ఏమని?

రత్న—ప్రియా

చంద్రి—(వ్రేళ్లుమడచి లెక్కపెట్టుకొనుచు) ప్రియా, ప్రియా ప్రియా.

రత్న—(తనలో) ఆహా! నేటికి నాభర్త చేఁ ప్రియాఅని పిలి పించుకొనుభాగ్యము నాకుఁ గలిగినదికదా! సుదినము! రాకుమారా! ఒక సారి యిటురమ్ము కౌఁగలించుకొనెదను.

చంద్రి—వచ్చెదను కాని నాకిప్పుడు రెండుమామిడిపండ్లు కావలెను. (వెనుకవైపు కనుపడనీక తిరుగును.)

రత్న—ముందు నాచెంతకు వచ్చినప్పుడుకదాఫలముల నిచ్చుట! యిచ్చెద రమ్ముసిద్ధముగానే యున్నవి. (సమీపింపఁబోవును)

చంద్రి—(తొలఁగి యందక వెనుక వెనుకకుఁబోవుచు)నీచేతఁ జూపినఁగాని పండ్లున్న వని నేను నమ్మను.

రత్న—(సిగ్గు నభినయించి నవ్వి)ఓయబ్బ!అటులే తెచ్చియిచ్చెద చెంతకు రమ్ము (సమీపింపఁబోవును.)

చంద్రి—(దూరమునకు వెనుక వెనుకకుఁ దొలగుచు) పండ్లిచ్చినఁగాని నేరాను.

రత్న—(నిదానించిచూచి) ఓయీ ఏమినీవీపున దిమ్మెనిస్తార మైయున్నది. యెందైనఁ బడినావా యేమి?

చంద్రి—ఆటలవశమున నంటియున్నది.

రత్న-(ఆతురముతోఁజేరదీసికొనిచూచి) ఓగీ! శబరకుమారా! ఈ తని కీదుమూర యెక్కడనుండి వచ్చినదో నిజము జెప్పుము, లేకున్న నిన్ను శిక్షించెదను.

వనజా—అమ్మా! నన్నేల శిక్షింపవలెను? అతఁడు సింగముపై నెక్కి సవారి చేయఁగా నది యాతనిం గ్రిందబడవైచినది.

రత్న—అక్కటా! చంద్రికాంతా! ఏమి యీసాహసము! ఏమి యీదుండగము! నీకు బుద్ధిచెప్పవలెనా!

చంద్రి—అతఁడు చెప్పినమాటనిజము. అందువల్ల నంతజడియ వలసిన పనిలేదు. సింగ మనఁగా నెంత? పిల్లికిని దానికిని భేద మేమి?

రత్న—ఏమి! సింగమనఁగా నీభయము లేదుగా! నీవిట్టిసాహ సమునకు సిద్ధపడిన నెప్పుడేకీడుమూడునో! నాయాజ్ఞ లేకుండ నీ యిచ్చవచ్చినట్టుల సంచరించుచున్నావు. కావున నాచెంతకు రాకుము పొమ్ము (అని త్రోసివేయును.)

చంద్రి (కౌఁగలించుకొని) ప్రియా! నీకు నాపైఁ గోపమువచ్చి నదా? ఇదిమొదలు నీయాజ్ఞ లేనిపని చేయను. నన్నొకసారియెత్తుకొ నుము నాకు మామిడిపండ్లు కావలెను.

రత్న—ఆఫలంబు లీయరణ్యంబున లేవు. యీజామిపండును పుచ్చుకొనుము (అని యొకపండు నిచ్చును.)

చంద్రి—అది నాకక్కఱలేదు. ఊఁ, (దానినిపాఱవైచి గంతు లు వేయును.)

రత్న—రాజకులావతంసా! నీవిట్లు పట్టుపట్టిన నేనేమిసేయు దును! నీమనోరథంబు లెల్లఁ దీర్ప నేసమర్థురాలనా! కానుగావున నా మాట విని యీఫలమును బుచ్చుకొని యూఱకుండుము.

చంద్రి—అది నా కక్కఱలేదు. (చిందులుద్రొక్కును.)

రత్న—గీ. రాకుమార! ఇట్టిగంతులు సేయుఁగఁ
జనునె చంద్రవంశజన్మ నీకు
నీవు కోరినట్టి నిరుపమ ఫలముల
నేనె యిచ్చుదాన గోడ మేల?

అటులకానిచో నీకొక లేడిపిల్లను దెప్పించి యిచ్చెదను. దానితోఁ జక్కఁగా నాడుకొనవచ్చు నూఱకొనుము.

చంద్రి—గీ. లేడిఁగూడి యాడను వాఁడఁగాను గజముఁ
గూడి యాడుటకును గోర్కె కలదు
కాన పళ్లెరమున గజమును బెట్టి నా
కిపుడ యిమ్ము యాడుకొందు నెలమి.

రత్న—బాగు బాగు గజముతోఁ గూడి యాడుకొందువుగా! దానిఁ బళ్లెరమునఁ బెట్టు టెట్లు? తెచ్చు టెట్లు? బహుసూక్ష్మమైన పనికాదా?

చంద్రి—ఊఁ. ఊఁ ఊఁ (అని యేడ్చును.)

రత్న—చాలఁజాలు నిట్టి మారుపట్టుఁ బట్టకుము. నీకోర్కెఁ దీర్ప నేసమర్థురాలనుగాను. ఆ చందమామనైన నే నేమిచేయఁగలను! నీ విపట్టు వదలుము.

గీ. కలువపూరేకుకొనలను దళుకు నిను
వాఁకరాములట్ల నినుగెప్పులకుఁ ద్రిపుల
నసుస్త్రీకణముల నిల్పి నైన్యంబు నొప్పఁ
జేయ నే నెట్లు నేతు లక్ష్మీనివాస.

చంద్రి—అమ్మా! కాదు కాదు! పిరియా! అయినను

క. ఈవన బాలకవిశ్రము
లావిధమున నమ్ములంట లాడఁ గనుచు నే
నీవిధ సహింపఁజాలెద నా
కావిలు నమ్ముల నొసంగు మాడుకొనుటకై.

రత్న—అబ్బా! గొప్పకోరికలే పుట్టెను చిన్నదే! వానిం బ్రయోగ కౌశలమెఱుంగని నీ వేమి చేసెదవు?

చంద్రి—ఏమిచేసెదనా!

చ. ధనువును శాతబాణములఁ దక్షిణ మిచ్చిన నంతలోన నీ
వనిఁ గలక్రూరజంతువులఁ బ్రాణములం దగఁగొంచు మత్తవా
రణములఁ జెండ్లగతిగఁ గరంబునఁ బట్టియు నాటలాడెదర్
ఘను లగుమౌనివర్యుల సుఖస్థితి నుండఁగఁ జేసెదర్ బ్రియా.

రత్న—సింహపుఁబిల్ల చిన్నదైనను నైజపువృత్తి నిజూపక పోదు గదా! ఈతఁడును నీపితృపితామహ సంబంధమైనకీర్తినె వహించును రాకుమారా! నీ వెప్పుడును సాహసపు బనులకుఁ బోకుము.

చంద్రి—(తనలో) ఈమె యేమనునో యని వానిని దెచ్చి యిమ్మంటినికాని యీమె కట్టిసామర్థ్యముకలదా! (ప్రకాశముగా) ప్రియా! నీ వంతిమాత్రమున నే భయపడుచుంటివి.

ఉ. మొన్నటిరేయి నిన్విడచి మోహ మెలర్చినచిత్తవృత్తితోఁ
బున్నమచంద్రకాంతులను బోల్చెడునీవని కేఁగి ప్రాంతమం
దున్నమృగేంద్రయుగ్మముమహోన్నతిఁబట్టియునాటలాడియుఁ
గ్రన్నన వచ్చి నీవు ననుగానక యుండఁగ నిద్రవోయితిన్.

రత్న—(తనలో) ఈతఁడిట్టి సాహసపుఁబనులొనరించిన నెప్పుడేమికీడుసంభవించునో? కొంచెము బెదరించెదను (ప్రకాశముగా) ఓ రాకుమారా! నాతోఁ జెప్పక నీయిచ్చవచ్చినటుల సంచరించుచుంటివి కాన నిది మొదలునాతో మాటలాడకుము పొమ్ము. (త్రోసివేయును)

చంద్రి—ప్రియా! కోపమువచ్చినదా క్షమింపుము.

చ. కలకలలాడు నీనగుమొగంబు ప్రకోపముచేతఁ గావిరం
గులఁ గడు నీనుచున్ ముడుచుకొన్నఁ గనుంగొనియెట్లునైతు నీ
వలిగిన నన్నుఁ బ్రేమ చెలువారఁగ నెవ్వరు చూతురో సతీ
తిలకమ! నీవు చెప్పెడుగతిన్ గుఱి తప్పక సంచరించెదన్.

రత్న—(తనలో) ఆహా యేమి నాభాగ్యము! నామనోహరుని పల్కులుశృంగారరసమునుజల్కుచున్నవి (ప్రకాశముగా) రాజపుత్రా! ఇంతటినుండి నాతోఁ జెప్పనిపనిఁ జేయనని బాసఁ జేయుము.

చంద్రి—(తనలో) ఈమె నాపవిత్రభావ మెఱుంగక యిటులఁ బలుకుచున్నది. ఎటులైన స్త్రీస్వభావమువృధాగాపోదు. (ప్రకాశముగా) ప్రియా! అటులే చేసెదను. (చేతిలోఁ జేయినిడును.)

రత్న—అట్లు నిశ్చయముగ నడువవలెను సుమీ.

చంద్రి—నిశ్చయము కాక అనిశ్చయ మనునది యొకటికూడ కలదా! కాని మన కీయరణ్యవాస మేల కలిగినది?

రత్న—రాజపుత్రా! కొంచెము కారణంబుననిన్నుఁ దోడ్కొనివచ్చితిని. ఇపుడుకి దా! యీవిపదార్ణవము నుత్తరించుటకు సిద్ధునావవైతివి. నిన్నుఁ తోడ్కొని యేదేనిపట్టణమునకుఁ బోయి యక్కడనొక గురువుచెంత విద్యాభ్యాసముఁ జేయింపవలెను. పోవుదము నడువుము.

చంద్రి—ఔనులెస్సఁగా నాలోచించినావు. నాకునుచదువుకొనుటకు నభిలాష కలుగుచున్నది. వేగనడువు సుపుడే పోవుదము. ఓగిరిశబరకుమారా! నేను తిరిగి కొన్నిరోజులలో నిన్నుఁ గలసెదను.

రత్న—అటులైన నేధన్యాత్మనే. మంచిది నడువుము. ఓవనబాలకా! నీకుటీరమునకుఁ బొమ్ము.

వనబా—అమ్మా! చిత్తము. (అందరు నిష్క్రమింతురు.)

రంగము—శోణపురవీధి చదువులబడి.

[బడిపంతులు ప్రవేశించును.]

పంతు—ఉస్, అబ్బా. శ్రీరామరామ. ముసలితనముచేతనడుము వంగిపోయినను, ఈచదువులబడి చెప్పుటకు ప్రతిదినమును పోవకతప్పదు. పోకున్నచో నాభార్యకు చేయియాడడమే కాకుండఁ నాకుపవాసఫలములుకూడా సంభవించును. ఇంతకు నీదారిద్ర్యమును మేనుకొని స్వాయముగా, దెచ్చికొన్నాను.

సీ. పూర్వార్జితము లైనభూములఁ బోగాల
వెల్లువలో ముంచివేసినాఁడ

పెద్దలార్జించిన విత్తంబు జూదర
కవగూడి గంగలోఁ గలపినాఁడ
నిల్లాలివస్తువు లెల్లఁ దా్రగుటనై
వెచ్చించి పెనుమంటఁ బెట్టినాఁడ
మేడల నెగనమ్మి కోడెకాండ్రకును ని
చ్చియు శుద్ధమోహమ్ముఁ జేసినాఁడ
ఇది సహింపక భార్య నూతి దిగిచావ
బంధు మొదలె ననుచు సంభ్రపడినవాఁడ
నంత దాంత్రికు లరుదెంచి యబల నొకతెఁ
గూర్చి నాగొంతుఁ బరబరఁ గోసినారు.

రెండవభార్య నెత్తిమీదఁ గుంపటివల దాపరించుటచేతఁ బడరానికష్ట ములపాలగుచున్నాఁడను. పిల్ల నిచ్చిన వెధవకు సంధానముఁ జేసిన పెండ్లి పెద్దవెధవలకు చేసుకున్న నాకును సిగ్గులేదు. అరువదియేండ్ల వెధవకు నాకు పెండ్లియేమిటి. మధ్య తాంత్రికుల కేమి. పోగామిగిలిన మాతా మహార్జితపు కొంపయుండఁగా నెగనమ్మించి లంచములక్రింద వేయిరూ ప్యములు మ్రింగినారు. పిల్లదానితండ్రి వేయిరూపాయిలు తిన్నాఁడు. మధ్య నికష్టములు పడలేక నేను చచ్చిపోవుచున్నాను. నాబాల్యమున నాలుగుసంస్కృతముక్కలు చెప్పించుటచే నే నెటులు మదోన్మత్తతచేఁ దిరిగినను నాచదువే చివరకు నాకు జీవనము నిచ్చుచున్నది. అందువల ననే నాయందందరికి గౌరవాభిప్రాయము కలదు. విద్యాధనమునకు సాటిలేదుకదా. చిన్ననాఁటియీచదువు లేకపోయిన నాబ్రతుకు కుక్క లకేగాని మరెందుకును గాదు. అయినను ముసలివాఁడనని యీపిల్లలు నన్నాడించుచుందురు. ఆ బాధ నాకు విస్తారము కలుగుచున్నది. ఇంతకు హైనపిష కేమిచేయనగును? ఈయల్లఁకుంకలతో వేగలేక చచ్చిపోవు చున్నాను.

సీ. కూరుచుండెడు చాపకును క్రింద దళముగాఁ
బల్లెసకాయలఁ బరచువారు
నడుము లాగఁగఁ జేరఁబడవలె నన్నచో
గోడకు సూదులు గ్రుచ్చువారు
కుడిచినమత్తుచేఁ గునికినచోఁ బిల్ల
జుట్టుఁ ద్రాళ్లను బైకిఁ గట్టువారు
అల్లరికుంకల నదలింప లేవఁగా
వెనుక గోచిని లాగవేయువారు
గీ. యమపురినిబాధలను బడ నగును గాని
చదువుబడుల గురుత్వంబు సలుప లేము
వేయిమేకలఁ గాయఁగా వీలుపడును
గాని పదిమందిపిల్లలఁ గాయలేము.

అరుగో! అరుగో! కొండముచ్చులవలెఁ గోచిరెక్కల వ్రేలవైచికొని ప్రభాతకాలపుఁ దూర్పురేఖలవలె మొగమున విభూతిరేఖలఁ బెట్టుకొని యొకనిజుట్టు కింకొకఁడు లాగికొనుచుఁ దన్నికొనుచుఁ బిల్లలదే వచ్చుచున్నారు.

[అంతట యథోక్తముగఁ బిల్లలు ప్రవేశించుచున్నారు.]

పంతు—ఓరోరి భ్రష్టులారా! అల్లరిఁ జేయకుఁడి. చెడిపోతారు! రండి కూర్చుండుఁడు.

1 పిల్లవాఁడు—పంతులుగారండి వీరూండు మానూండి (మరి యొకనిని చూచి) చెప్పనా!

2 చెప్పవద్దు నీకు పలకపుల్ల యిస్తాను.

1 పిల్ల—అబ్బా! ఇది నాకెందుకు? వాళ్లదొడ్లో సుబ్బియెత్తుకొనివచ్చిన నారింజకాయలలో రెండుకాయలిస్తే—

2 పిల్ల—ఒకటిస్తాను చెప్పకుము (యిచ్చును.)

పంతు—ఒరీ! ముకుందిగా మొద్దబ్బాయివచ్చినాఁడటరా!

3 పిల్ల—రాలేదండి గోణీబిల్లాడుచున్నాఁడండి.

పంతు—వేగముపోయి వాని పిడ్చుకొనిరండు.

1 పిల్ల—పంతులుగారండి నేనుకూడా వెళ్ళనా అండి.

పంతు—పొమ్ము కామిగాడేడీరా!

1, 3 పిల్లలు—(నిష్క్రమించుచున్నారు)

2 పిల్ల—కామిగాఁడు కామిగాడైనాడండి పెండ్లి అయినదండి మనుగుడుస్తున్నాఁడండి. అరుగోనండి మొద్దబ్బాయిని లాగుకొని వస్తున్నారు. (తెరలో రోదనము)

[అంతట మొద్దబ్బాయిని యిద్దరుపిల్లలు లాగి తెత్తురు.]

పంతు—ఏమిరా! అల్లరి యూరకుండుము. (కొట్టును)

మొద్దు—(ఏడుస్తూ బెల్లమును తినుచునే యుండును.)

పంతు—(కొట్టుచునే యుండును.)

మొద్దు—పంతులు, పంతులు పంతులారండి మారుండి మారుండి మాఅమ్మండి యీధిలోనుండిబల్లండి ఆరబోసుందుండినాకుండి బెల్లం పెట్టిందీ కాపుండుమందుండి ఆ, ఆ, పాళంగానుండి యీవెదవలండి వనాలాగుకొచ్చారండి నాకు జ్వరం వచ్చిందండి నావొళ్లు వేడిగా వుందుండి చూడండి డోకున్నానండి (నోటిలో వేళ్లుపెట్టుకొని తిరిగి డోకుట నభినయించి) అమ్మయ్యో! చచ్చిపోతానండిమెళ్ళిపోతానండి వడ్లు దూడలు తింటాయుండి మాఅమ్మపని యీపాటికయిబైటకొచ్చి సూత్తుందండి నన్ను చంపుతుందండిఅయ్యబాబో బాబో నాకు కడుపునొప్పి యెత్తుకుందుండి యిక చచ్చిపోతానండి యిడిసిపెట్టండిమారాజా మీకు దండా లెడతానండి,మీకండి యింతపొడుగు మొక్కజొన్న పొత్తి యెత్తుకొచ్చి యిస్తాను నన్ను చంపకండి. (యేడ్చును)

పంతు—ఓరి టక్కరి వెధవా! నిన్ను నే వదల నూటికొనుము..

1 పిల్ల—అదిగో నుండి రాచకొమరుఁడును మంత్రిసూనుఁడును వచ్చుచున్నారు.

పంతు—రానిమ్ము అల్లరి చేయకుఁడు.

[అంతట రాజకుమార మంత్రికుమారులు ప్రవేశింతురు]

పంతు—ఏమండి యువరాజుగారు! దయచేయుఁడు మీకీరుప్రకుఁ బాఠములు వచ్చినవికదా!

రాకుమా—రానేదండి.

మంత్రికుమా—ఇపుడు చదివెదముం. (పుస్తకముల దెఱచు చున్నారు)

పంతు—అటులే కానిండు. ఓసీ! మీరుమీపాఠములనప్పగింపుఁడు.

1 పిల్ల—తస్మిన్నద్రౌకతిచి దబలా విప్రయుక్తస్సకామీ

[అంతటఁ జంద్రకాంతునితో రత్నమాల ప్రవేశించి]

రత్న—మహాత్మా! నమస్కారము.

పంతు—అమ్మా! సౌభాగ్యవతీభవ. నీవెవ్వతెవు?

రాకుమా॥మంత్రికుమా—(ఇరువురునుమోహితులై చూచు చున్నారు.)

రత్న—స్వామీ! మేము క్షత్రియాన్వయసంజాతులము. విధివశమున బంధువుల నెడఁబాసి వనములఁ గ్రిమ్మరుచు నేఁటికిచటికరుదెంచితిమి. కటాక్షించియీ రాకుమారునకువిద్యలగఱపుటకు వేఁడుచున్న దానను.

పంతు—అమ్మా! అటులే చెప్పెద నంతవరకును నీవు మా యింటనే యుండవచ్చును.

రత్న—తండ్రీ! అటులే కావించెదను. రాకుమారా! నీవిదె యొద్దఁజదువుకొని నీవితోనె గృహమునకు రమ్ము. (నిష్క్రమించుచును.)

చంద్ర—మంచిది.

రాజకుమా—(జనాంతికముగా మంత్రికుమారునితో) ఓ యి చెలికాఁడా! ఈనవమోహనాంగి లావణ్యమును జూచితివా! మూఁడులోకములను ముంచివేయుచున్నది!

మంత్రి—ఎట్టిసౌందర్యవతియైన నేమి? నీకాఁగిటఁజిక్కునా? నీ కింత యుబ్బర మేల?

రాకు—నీవు కుశాగ్రబుద్ధి కలవాఁడవు. నీనేర్పువలనఁగదా! నే నట్టివాఁడ నగుట; ఏదేని యుపాయ మాలోచించితివా?

మంత్రి—(జనాంతికముగా) ఆలోచన కేమియున్నది! వనవిహార వ్యాజమున నీబాలుని వనమునకుఁదోడ్కొని సంహరించినచో నీనెలఁత నీపాలఁబడక యెచటికిఁ బోఁగలదు?

రాకు—చక్కనియోచనఁ జేసితివి. ఇపుడే సెల వడుగుదము (ప్రకాశముగా) అయ్యా! గురుపుగారూ! మేమీరోజు మొదలుకొని మధ్యాహ్నకాలముల వనవిహారములకుఁ బోవుదుము. క్షత్రియుల కర్హకృత్యములు కదా! గనుక మాతో సిచంద్రకాంతుఁడుకూడా క్షత్రియవ్యాపారమునకు రాగలఁడు.

పంతు—అయ్యా! తమచిత్తము వచ్చినటుల పొండు చంద్రకాంతుఁడు వచ్చుట కాదాయము చాలదు.

మంత్రి—(చంద్రకాంతునితో జనాంతికముగా) నీవుకూడ సెలవడుగుము.

చంద్రి—గురువర్యా! నేను చిన్నవాఁడనైనను నాకు జంతుభయములేదు కావున నాకుఁగూడ వనవిహారమునకు సెలవిండు.

పంతు—రేపటిమాటల నాలోచింతము. ఈరోజునకు వేళయతిక్రమించినది. రండు పోవుదము. భయములేదనఁగానే సరియా! క్రూరజంతుబాధలు కొన్నాళ్ళైన జడియవలసినదే. పోవుదము రండు.

(అందరు నిష్క్రమింతురు.)

శ్రీ

చంద్రకాంతనాటకము.

సప్తమాంకము.

రంగము—అరణ్యము.

[చంద్రకాంతునితో రాజకుమార మంత్రికుమారులు
ప్రవేశింతురు.]

రాజ—(జనాంతికముగా మంత్రిసుతునితో) ఓయిమంత్రీ! మనసంతోష కార్యమునిచట నిర్వర్తించుకొందమా ఇంకా ఘోరారణ్యమునకుం బోవుదమా ?

మంత్రి—మన మెక్కడ నేమితలంచుకొనినను సానుకూలమె యగును.

రాజ—అట్లయిన గానిమ్ము.

మంత్రి—ఓచంద్రకాంతా! ఈయరణ్యమునఁ గలచిత్రములను చూచితివా?

చంద్ర—నే నెపుడు చూచినాను? చూపుఁడు.

రాజకు—ఓరీ! ముందునడిచిచూతుము.

చ. ఇది యొక పెద్దమఱ్ఱి గనుమిచ్చట భూతపిశాచరాక్షసుల్
ముదమును జెందుచుండెడియు నమోఘముగా నివసించుచుందురీ
తదనుగూఢలాంతులు గ్రమముగం దస్కరులన్ వధియించుచోటిదే
పదపడి చూడు రక్తమయవధ్యశిలన్ గృప పాలయుక్తముల్.

చంద్ర—శివశివా! యిట్టిపాపప్రదేశమును నా కెందులకుఁ జూపించితిరి.

మంత్రి—నీకుఁ జూపవలసిన దిదియేకదా!

చంద్రి—ఏమి కారణమున దీనిఁ జూపవలెను?

రాజ—నిన్ను నీశిలాసింహాసనమున నధిష్ఠింపఁజేసి స్వారాజ్యమునకుఁ బట్టాభిషిక్తునిఁ జేసెదము.

చంద్రి—(తనలో) పట్టాభిషేక మనుటచే మంగళపరిశంశయే కానివధ్యశిలనధిష్ఠింపఁ జేయుట ఘోరకృత్యముగాఁ దోఁచుచున్నది. (ప్రకాశముగా) మిత్రులారా! పరిహాసమునం దైన నమంగళపరిశంస మనుచితమని మనము చదువుకొనినపాఠమున లేదా? మీ రేల యిట్టి కఠినోక్తులాడెదరు?

మంత్రి—కఠినోక్తులె కావు. ఖడ్గమును కంఠమునకు భూషణముగాఁ జేసెదను.

చంద్రి—అన్నలారా! నిష్కారణము నాపై నింతచలముఁబూనెద రేల?

రాజ—కారణమునకో నిమిత్తము లేదు. వేవేగ శిల నెక్కుము. నిన్నిదె చంపెదను.

చంద్రి—ఓ సోదరులారా! నన్నుఁ జంపిన మీ కేమిలాభము?

రాజ—మీరత్నమాలను మేమనుభవించుటకొఱకు.

చంద్రి—హరిహరీ! (చెవులు మూసికొని) ఓమిత్రులారా! తుచ్ఛములైన నాప్రాణముల కేమిగాని పరవనితారతంబు బహుపాపమని యెఱింగియు నిట్టినీచకృత్యములకు సిద్ధపడెద రేల?

మంత్రి—ఓరీ నీవు మాకు నీతులుచెప్పఁ బనిలేదు! వధ్యశిలపై నిలువుము.

(కత్తి నెత్తుచున్నాఁడు.)

చంద్రి—అన్నలారా! మీకు వందనము లొనరించుచున్నవాఁడను.

గీ. బాలకుండ నాదు ప్రాణముల్ రక్షించి
పుణ్యమార్గంబునకుఁ బోవగయ్య
రాజనందనులకు రాజధర్మమె యిది?
నన్నుఁ జంపఁబోకు డన్నలార!

రాజ—ఓరీ! నీబ్రతిమాలుట లెంకి మానుము. నిన్ను నిశ్చయముగ యమున కర్పించెదము.

చంద్రి—అన్నలారా!

గీ. నన్నుఁ గానక మాయమ్మ యెన్నరాని
దుఃఖవారిధిలోఁ బడి దొరలుచుండు
నామె ఖేదము వాపఁగ నెఱుఁగువాఁడఁ
గడుదయాహృదయంబున విడువరయ్య.

మంత్రి—ఓరీ! మీ యమ్మకు సంతోషము మేము చేయవలెఁగాని నీవేమిచేయఁగలవురా! ఛీ నీఱుఖ్రము (కత్తి నెత్తును.)

చంద్రి—అయ్యో దైవమా!

గీ. వడఁకిపోగెను నాదేహవల్లి యిపుడు
గాలిచే దూలులతకుఁ ననకరణి నకట!
నోట దడిలేక యొకటైన మాట రాక
యున్న నన్ జంపఁ జెల్లునో యన్నలార.

రాజ—ఓరీ! నీవెంతయేడ్చినను నీయెడ మాకుఁ గనికరము పుట్టదు.

చంద్రి—అన్నలారా!

గీ. కటికవాఁడైన జీవముగల మృగముల
జంపఁ జేయుడ కితరులు చంపి తెచ్చి

నట్టివానిని గొని వికృయమున బెట్టు
గటకటా! మీకు నాయెడఁ గరుణలేదె.

మంత్రి—ఓరి తులువా! నీధర్మములతో మాకుఁ బనిలేదు.

చంద్ర—అటులైన మాయమ్మ నొకసారి చూచి రానిండు.

రాజు—ఛీ నిలుపుము. నిన్ను విడుచువారము కాము.

చంద్ర—(తనలో) అయ్యో! దైవమా! ఈయమకింకరులచేతి లోఁ జిక్కినాఁడ. వీరి నెంత బ్రతిమాలుకొనినను వ్యర్థమయ్యె. నింక నన్ను రక్షించువా రెవ్వరు (ఆలోచించి)

చ. ఎవఁడు సృజించె నీజగతి నెవ్వఁడు పాలన సేయుచుండె నిం
కెవఁడులయంబుఁ జేయుమఱి యెవ్వఁడు కాలముఁ ద్రెల్చుచుండు నిం
కెవఁడు భవాబ్ధిముంచి వెలయించును జీవులనట్టిబ్రహ్మ నా
కవనుఁడు కాక వేఱెకలఁడా? (ఆలోచించి) మఱి యేరును లేరు
(నాకిటు.

కావున నాపరాత్పరునే ప్రార్థించెదను (ప్రకాశముగా) అన్నలారా! అటులైన మృత్యువునోట బడుచున్న నన్నొకసారియనుగ్రహించి భగ వంతునిఁ బ్రార్థనమును జేసికొననిండు.

రాజ—అటులే చేసికొనుము.

చంద్ర—

ఉ. సరసిజనాభ యాశ్రితవశంకరమానిహృదాబ్జవాస భా
సురతకీర్తి సంకలిత శోభితకౌస్తుభభూష దైత్యసం
హారణ ఖగేంద్రవాహ సమయం బరుదెంచెను బ్రోవుమయ్య నీ
గురుకరుణారవిందములె కొల్చుచునుంటిఁ గదేర మాధవా.

[అంతట తెరలో నశరీరవాణి.]

ఓచంద్రకాంతా! నీభక్తికి మెచ్చితి. నింతటినుండి నావరప్రభావంబున మహాబలసంపన్నుండవై దుష్టశిక్షణశిష్టరక్షణమును జేయుచుఁ గీర్తికా

ముండవైవ ప్రబలుడుమాత. జృంభకాస్త్రములును వానియంతట నవి యేనీకుఁ బ్రసన్నములగును. ఈ హస్తగబాణబాణాసనములఁ గొని యీ దుష్టులఁ గీటడంగించుము (పైనుండి ఆయుధములు పడును)

చంద్రి—ఆహా! మదీయభాగ్య మేమందును (ఆయుధములకు నమస్కరించి గైకొని) పరమేశ్వరుఁడు కరుణాళుండై వరం బొసంగి నాఁడు. వీనిని స్పృశింపఁగనే నాకధికబలధైర్యము లొదవుచున్నవి. ఇంక నాకెందును కొఱంత లేదు (ప్రకాశముగా) ఓగోరదుష్టులారా! పతివ్రతామానభంగకారకులారా! ఓ బాలహంతకులారా! ఇప్పుడెం దుపోయెదరు?

ఉ. దండిగ మత్పితాశివిబుధప్రకరంబుల మెచ్చమిమ్ము నా
చండతరప్రధాగ్నిశిఖసత్ప్రఁ మెల్లను నిండఁద్వామ్యభుజా
దండముల న్నిరంబు నతిదారుణవృత్తిఁ జరించుచుండి నే
ఖండనఁ జేసి సాధులకుఁగల్గఁ జేయుదు సౌఖ్యమిత్తఱిన్.

రాజకు—ఓమంత్రికుమారా! కొండముదిరి యూసర వెల్లియై నటుల భీరువు భీమబలుఁడైనవాఁడు.

మంత్రి—అంతమాత్రమునకె భయపడెద వేల?

చంద్రి—ఓదుష్టులారా! మీకు భయమేల? మిమ్ములఁ జంపి భూమినిష్కంటకముగాఁ జేసెదను.

రాజ—మంత్రికుమారా! మన మొకవేళ యితనిని పిలిచినను ఇతఁడుమాత్రము మనలఁ బ్రాణములతో విడువఁడు. భగవత్కృపా పూర్ణుడైన యీతని కేది దుస్సాధ్యము? కావున మన మోపినంతవఱ కీతనితోఁ బోరవలయును.

మంత్రి—ఓ! నిస్సంశయముగ యుద్ధము జేసి నేనితని నోర్చెదఁ జూడుము.

చంద్రి—ఓతాగ్రుబోతులారా! మీదుర్వాలోచనములు నేటి తోసరి. మిమ్ముల నాహుతికి బలి యిచ్చెదను.

రాజ—ఓరీ! యూరకున్న కొలఁది మీాఱుచున్నావు.

గీ. మిడుతవలె మాటిమాటికి మిడిసిపడకు
మిదిగొ నాహుతిపాల్ చేసి మద మణంతు
బయలపల్కులకింత గర్వంబు దేల?
ఇల్లలికినంత బంతుగఁ యెట్టు లగును?

చంద్రి—ఓస్వపాప్రిణభంగ హేతుభూతులారా! ఓకౄరులారా!

చ. ఖలులై నన్ను వధించి మజ్జనని వీర్కబట్టఁగా గోరు మీా
తలపుల్ నేఁడిదె పండె సాధుజనసంతాపంబు మీాపట్లని
ష్ఫలమె! దుష్టచరిత్రులార! నిజవంశచ్ఛేదులారా గతా
సులరై యీాశరకాంతఁగూడిసుఖముల్ సొంపొందగాఁబొందుఁడీ.

మంత్రి—ఓరీ డింభకా! నీయాటోపమిక చాలింపుము.

క. వటవట బేల్రిలగబోకుము
దిటముగ యుద్ధమున నిల్వు ధీరత మెఱయన్
బటుబాణానలమునఁ గా
ల్చుట శిద్ధము నిన్ను నిపుడె చూచుచునుండన్.

చంద్రి—ఓవిజాన్వావాయకాననకుఠారులారా.

చ. విలయవలాహకోద్భవవి భీషణనిస్వనముల్ చెలంగఁగా
జలనుఁడుదగ్రతఁ బ్రిభల సత్పథమెల్లను గప్పురీతి భూ
తలమదృనన్ శరాగ్నిశిఖదగ్ధులఁ జేసెదఁ బోర నిల్వుమో
ఖలుఁడ! వృథాప్రలాపములఁ గర్వముఁ జెందుటవీరకృత్యమే?

రాజ—ఓరీ! నీవ నిన్ను మెచ్చుకొనుట యుక్తముకాదు.

గీ. వీరములు పల్కుమాత్రన బిరుదుకాదు
చేయజాలినకనియెల్లఁ జేసి చూపు

టుచితమా గాని వ్యర్థంపుటుక్తు లేల?
నిలువుము కుటిల! చేతికోక నలిపివైతు.

చంద్రి—ఓవాచాటలారా!

ఉ. బాలురఁజంపుటో? యితరభామలఁ బట్టుటయో? చోరకృత్యముల్
చాలఁగఁ జేయుటో? విబుధసంతతిదూరుటో? యంచు ధైర్యవా
చాలతఁ జూపఁగానె యది శౌర్యమె? భీకరశత్రుజాలమా
భీలముగా మెఱుఁగ బోరున వీరత నిల్పినవాఁడె శూరుఁడౌ.

మంత్రి—నిజమునిజము కాని యుద్ధమున నీ కిసుమంతయు తెలియదు సుమా.

గీ. కందుకమ్ముఁగేళి కాదిది కఠినబాణ
పాతములు మేను తూటులు బడునిజముగ
వాని రుచిఁ జూడకయె వృథా వదరుచుంటి
విదిగొ చూపింతుఁ జవిఁ జూడు మిపుడె వాని.

చంద్రి—ఓ దుష్టులారా! అటులైన మీ శిలీముఖంబుల రుచిఁ జూపింతురుగాని రండు (కత్తి నిర్ఝళిపించి)

క. ఖలులారా! మిమ్ముఁబోరిఁగొని
యిలభారముఁ మాన్పుటకు నహీన ముదమునన్
జెలఁగుచు నీ హేతియు నీ
కలనికిఁ బాల్పడుమటంచుఁ గ్రిక్కెన గదలెన్.

ఓ ముష్కరులారా! నేవిడచినను నాశస్త్రము మాత్రము మిమ్ముల విడచునది కాదు ఓశస్త్రవీరతంశమా!

గీ. ఖడ్గమా దుష్టరక్తావగాహనమున
కోర్కెలే దని యోజించుచుంటిగాని
వేఁటుకా దిదె చూడుము ఘోరమైన
బవరమున వీరితలలను భువిని గూల్తు.

రాజ—ఓరీ! పలుపోక లేల పోయెదవు? యుద్ధమున నిలువుము.

చంద్రి—ఓరీ! సమర మొనర్చుటకు వృక్షశూన్యంబైన యీ నిర్మలతలంబున కరుగుదము రమ్ము.

రాజ—అటులే రమ్ము.

మంత్రి—రాకుమారా! ఈతండు నన్ను జంపినపిమ్మటగదా మీరు యుద్ధమొనర్చుట కావున నిచట నిలచి మాయుద్ధనిపుణతను జక్కంగఁగనుచుండుము.

రాజ—అటులైనగానిండు.

చంద్రి, మంత్రి—(నిష్క్రమింతురు.)

రాజకు—అబ్బబ్బా! యేమియీతని ప్రతాపము! సమరారంభముననే మామంత్రిసూనుని—అయ్యో సంహరించినాఁడు. నాచెలికాఁడు పోయినపిమ్మట నేనేనా యీతుచ్ఛపుప్రాణముల కాశించిబ్రతుకువాఁడను. (నిష్క్రమించును)

చంద్రి—(ప్రవేశించి) శివశివా! వీరిద్దఱు మదీయఖడ్గమునకు బలియైనారు. ఆహా! జారత్వమునకుఁ బోవువారిపాట్లివియేగదా!

[తెరలో]

హా రాకుమారా! హా సుగుణైకనిధీ! ఆకష్టులచే నెంత బాధఁ జెందుచుంటివోకదా!

చంద్రి—ఈయార్తవము మాతల్లిదిగాఁ దోఁచుచున్నయది ఒకవేళ నన్నన్వేషించుచు నీవనములకు వచ్చెనని తలంచెదను. నేనామెను దెలిసికొని యీమెయూరట మాన్పెదను.

(యొకచెట్టుచాటునకుఁబోవును.)

రత్న—(ప్రవేశించి) హా! నవమోహనాకారా! ఎన్నిచోట్ల వెతకినను నీజాడగానరాకున్నది. నేనేమిసేయుదు నెందుజొత్తును,

గీ. క్రూరబుద్ధులు నిను బట్టి ఘోరమైన
యడవికిని దోడుకొనిపోయి హత మొనర్ప
బూన కారణ మేలొకో పూర్ణచంద్ర
వదన ! వారల కేమిచే సెనదన నకట !

(మఱియొక చెట్టుచాటునకుఁ బోవును.)

చంద్ర—(భూమిపైఁజూచి) ఆమె నూయమ్మ. పదచిహ్నము లగపడుచున్నవి. ఆమెకంఠరవము విననచ్చుటయేగాని వృక్షముల సందున నామెదర్శన మింకను లభింపకున్నది.

గీ. నన్ను గోయఁగ బూనిని నెన్నరాని
బన్నముల వడుచుంటివే వనములాడు
నన్నుఁ జంపఁగఁ గోరి వనంబులకును
దెచ్చినారని నీ కేరు దెలిపి రొక్కో !

హా ! జనని ! మదర్థసకలకష్టభాజీ ! (చెట్టుచాటునకుఁ బోవును.)

రత్న—అక్కటా ! ఎంత వెతకినను కానరాకున్నవాఁడు. అల్లదె యాచక్కని రెండుమృతకళేబరము లగపడుచున్నవి. వారి మరణమునకుఁ గారణ మగపడదు. ఒకవేళ నీ రే యూరాజసుతుఁ జంప యత్నించినవారు కారుకద ! వీరి సౌజన్యమునకు సహింపక యెవఁడో మహానుభావులు వీరిని సంహరించియుండునేమో. అతఁడు నాకంట బడిన యెడ నాహృదయము తామరపాకులోని నీటిబిందువువలె తత్తరించుచున్నది. ఓ ప్రాణదాతా !

ఆ. ఓమహానుభావ ! యోపుణ్యపూరుష !
శత్రుయుగము మాపి చంద్రకాంతుఁ
గాచి వాని నాకనులకుఁ జూప వీ
కేల్లు సైతుఁ బ్రోవుమీ ! కృపాళు.

హా ! రాజకేసరికిశోరమా ! నీయల్లారుమాపు మొకసారి నాకుఁ జూపి నాపరితాపమును దొలఁగింపవా ! (వేఱొక చెట్టునకుఁ బోవును.)

చంద్రి—(ప్రవేశించి) హాతల్లీ ! నీకంఠరవము వినవచ్చుట యేకాని నీదర్శనము లభించుటలేదు. నాకొఱకై యెన్నికష్టములుపడు చుంటివో కదా !

ఉ. కంటికి రెప్పవోలె నను గాచుచునుండి సతంబు నేను రా
కుంటకుఁ గారణం బెఱేఁగి యోర్వఁగఁజాలక నన్ను రోయఁగా
నెంటిమెయిన్ భయాటవుల నోడక యేగు మదీయమాత మీ
కంటను బడ్డచోఁ జెపుడు కాననవృక్షములార కూర్మిచే.

అయ్యో ! ఈవృక్షములలో నొకటియు మాటలాడదయ్యె. అల్లదె యాచాయ నొకకోకిల కో, యనుచున్నది. ఓకోకిలా ! నీవెవఁడ వని యా యడుగుచున్నావు ? నేను చంద్రకాంతుఁడను.

క. పరభృతమా ! ఈవనములఁ
దిరిగెడు నామాతవార్త తెలిసినచోనన్
గరుణించి చెప్పి ప్రోవుము
గురుకీర్తిని భూమిలోనఁ గొరలెదఁసుమ్మా.

ఇదియును మాటలాడదయ్యె.

సీ. సతతంబు నను బ్రోచు జనని మీకన్నులఁ
బడినఁ జెప్పుడు చక్రవాకులార
ప్రేమచేతను నన్నుఁ బెంచిన మాయమ్మఁ
గానరే యోసహకారులార
నిముసంబు ననుఁ బాయనేరని నామాతఁ
దిలకింపరే తిలకలతలార
వేళ కన్నముఁ బెట్టి లాలించు మాయమ్మఁ
జూడరే బర్హిణానీకములార
మజ్జనని నన్నుఁ గూర్పఁడో మావులార
కరుణఁ జూడుఁడు నన్ను శోకంబులార

జాగు సేయక పోవుడో జాములార
పగను సాధింపఁ దిగునె యోయుగములార.

హామాతా ! (అని మూర్ఛిల్లును.)

రత్న—హా ! రాజకేసరికిశోరమా ! హాప్రాణనాయకా ! నీ వెప్పుడో నవవయస్కుండవై నామోహాముఁ దీర్చెద వని పేరాశచే నున్న నాయాశాలతికను ద్రెంచివేయఁబూని నాకుఁ దర్శన మీయ కుంటివా ? ఆదుర్మార్గులనుండి రక్షింబఁబడుటయు నాకు గనంబడకుం డుటయు సంతోష ఖేదంబులు రెండును గలుగఁజేయుచున్నవి.

గీ. ఒక్కవైపు నీళ్ళు మఱొక్కవైపుఁ
శాలు కల్గినచెక్కులు పరిఢవిల్ల
ముక్కుపచ్చలె యారని చక్కనయ్య
నిన్నుఁ బ్రోచిన సద్గుణనిధి యెవండొ ?

హాశారదచంద్రసమానవదన చంద్రికాంతా ! నీకా రాకుమారుల తో వైరమేల కలిగె. హా మాలదైవమా ! నన్నిఁకఁ గష్టసముద్రము నుండి తొలగింపవు కాఁబోలును.

సీ. చిన్నమోమున నవ్వు చెంగలించెడువానిఁ
బొడఁగాన రే మీరు పొన్నలార
కురుచలై యాడుముంగురులు కల్గినవాని
పతినిఁ గానరే ద్విరేఫంబులార
ఆజాను బాహు నాయరవిందనేత్రుని
వీక్షించినారె యోపక్షులార
చక్కనౌ నడకచేఁ జరియించు నాభర్తఁ
గానరే యోకలకంఠములార
నామనోహరు కానరే వేములార
నాపతినిఁ జూర్ప రారె కలాపులార

సదయులైనను బోరివరే జాజులార
చలముఁ బూనంగ నేలొకో నెలగలార.

(నడచుచుండఁ జంద్రికాంతుఁడు కాళ్ళకుఁ దాకఁగాఁ జూచి) ఆహా! యేమిది! నామనోనిధి యేలొకో పడియున్నవాఁడు? రాజకుమారా! (లేపి యెత్తుకొనును.)

చంద్రి—హాప్రియా! (గట్టిగఁ గౌఁగిలించుకొనును.)

రత్న—(తనలో) ఆహా! ఏమి నాభాగ్యము. (పైకి) రాజకుమారా! ఆదుర్మార్గులనుండి నిన్ను రక్షించినవా రెవ్వరు?

చంద్రి—నన్నుభగవంతుఁడే రక్షించినాఁడు.

రత్న—వారితో నీకు వైరమునకు గారణమేమి?

చంద్రి—నీవే—

రత్న—అక్కటా! తెలిసినది. ఎంతటిదుర్మార్గులో కదా! పతివ్రతామానభంగమునకే కాక బాలహంతకులుఁగూడ సిద్ధపడినారుగా! తరువాత వారలను నీవెట్లు సంహరింపఁ గలిగితివి.

చంద్రి—ఆదుష్టులు నన్నుఁ జంపెద మని చెప్పఁగా నేనెంతో బ్రతిమాలితిని. వారు వినకున్నంతలో నేను భగవంతునిఁ బ్రార్థింపఁ బ్రసన్నుండై యాయస్త్రశస్త్రముల నొసంగి వీరిని సంహరింపుమని యశరీరవాగ్రూపముతోఁ జెప్ప నేన ట్లొనర్చితిని.

రత్న—ఆహా! ఏమి నాభాగ్యము! నేనిప్పటికి గదా సనాథనైతిని ప్రతాపవంతా! మన్మనఃకాంతా! చంద్రికాంతా! పరనారుల మానభంగము సేయువారిట్లు చంపఁబడుదురని లోకమిపుడు స్పష్టముగఁ దెలిసికొనఁగలదు.

గీ. వారలను నీవు చంపినవార్తఁ దెలిసి
యాగ్రహమ్మున భూపతి యాహవమున

కోహాటించునొ యేమొ యీయునికి మనకుఁ
దగ దిచటఁ బాసి వేగ పోవఁగవలయును.

చంద్రి—(తనలో) రామాయణ మంతయు విని రామునకు సీత యేమి కావలయు ననునటుల సర్వము వినియు నింకను బిరికితనమునే వహించుచున్నది గంభీరురాలా!

ఉ. పురిపాలకుం డనఁగ నెంత నిలింపవిరోధు లెల్లరుఁ
గోపవిఘూర్ణులై యనికి గొబ్బున వచ్చినఁగాని నీకచే
భూపతు లెల్ల నొక్కట మొగిఁ జోరున కాంతు లైనహేతిచేఁ
బాపెద వారిప్రాణముల వారికి నే త్రుటిలోన నమ్మరో!

రత్న—కాంతుడా! నీవంతటివాఁడవే యగుదువు. నాయదృష్టపుఁదినములు వచ్చినవిగాని నాపేరు మఱచితిగా?

చంద్రి—అమ్మా! కాదు కాదు ప్రియా! యనుమాట జ్ఞప్తియున్నదికాని నన్ను కాంతుఁడా యని పిలిచెదవేల?

రత్న—నీవు నాకుఁ గాంతుఁడవు కనుక.

చంద్రి—కాదుకాదు! అట్టులు స్పష్టముఁ జేసిన నపార్థమిచ్చును కావున చంద్రకాంతుడా యని పిలువుము.

రత్న—ఆయపార్థ మేదో చెప్పుము.

చంద్రి—అనగా భర్తకుఁగూడ నర్థమిచ్చును.

రత్న—కావుననే నేనట్టుల పిలుచుచుంటిని.

చంద్రి—ఎందువల్లను?

రత్న—భర్తవౌటచేతను.

చంద్రి—భర్తను!

రత్న—ఆ, అవును.

చంద్రి—(తనలో) ఏమిది! ఇది నాకుఁ దల్లియనుకొంటినిగాని వేఱుగాఁ దలంపలేదు. నన్నుఁ బ్రియా యని పిలువుచున్నపుడు దల్లి

యుఁ బ్రియయను కాఁపున నటుల పిలిపించుకొనుచున్న దని యూహించి తిని. ఆహా! ఈకులట నన్నుఁ జిరుతతనంబునుండియుఁ బెంచి నాకు జవ్వన మంకురింపఁగనే నన్ను మోహించి పతిఁగాఁ జేసికొనుతలంపు నఁగాఁబోలును ఇటులఁ బిలిపించుకొనుచున్నది. ఓయవివేకినీ! పాపిష్ఠురాలా! నీవెంతకైనఁదగుదువు.

గీ. చిన్నతనమునుండియు నన్నుఁబెంచి
జవ్వనుఁడనైన నను జూచి క్రొవ్వుపట్టి
సుతుఁడు వీఁడని యెంచక నుతిచలింపఁ
గలయఁ జూచితె నను దుష్టకఠినహృదయ!

ఓసీ! ఘండాలురాల! నాచేతఁ బ్రియా యని పిలిపించుకొనుచున్న నీనాలుక వేయిచీలికలుగాఁ జేసెదఁ జూడుము.

రత్న—రాకుమారా! శాంతింపుము.

చంద్ర—ఓహో! దీనిని సతిగాఁ జేసికొనుటకుఁ గాఁబోలును నేను శాంతివహించుట.

ఉ. నందనుఁడైన దండ్రియయిన న్నిజసోదరుఁడైనఁ గంటికిం
సుందరు లట్లు కన్పడిన సొక్కుచు నుందురు దుష్టకామినీ
బృందము లాత్మలో విరహవేదన కోరువలేక యక్కటా
నిందకు భీతిలేక కడునీతులఁ బల్కుచునుందు రెంతయున్.

ఓసీ జారిణీ! నీపట్ల నాకు శాంతమేల యొదవవలెను? అయినను కారణము చెప్పుము.

రత్న—ఆ! కారణమున్నదీపత్రికనుజూడుఁడు (పత్రిక నిచ్చును)

చంద్ర—(చదివి చూచుకొని) ఓసీ పాపీ! నేనీపత్రికనునమ్మి నీకుఁ బతియయ్యెద ననుకొంటివా? కాను కాను. నీవంటిమాయలమారులీపత్రికను గల్పించు టెంతపని? ఓసీ!

గీ. నీవు సత్కులమునఁ బుట్టినావొ లేదొ
యిట్టిపలుకులు పలికెద వేమి పరుషి
నాకరాసికి నిను బలి యిచ్చువాఁడ
నిదిగొ యవహితవై యుండు మిపుడె నీవు.

(అని కత్తి నెత్తి) ఓసీ పుత్త్రికునిఁ బలిగాఁ గోరిన నిన్నీకత్తికి బలియిచ్చువాఁడను (నరకఁబోవును.)

రత్న—రాజకుమారా! శాంతింపుము. శాంతింపుము. కారణ మరయక త్వరపడెద వేల?

చంద్రి—నివాడుదానవు కావా? కారణమున కేమి? యేదో యొకయల్లిక నల్లి సమర్థించెదవు. అదేదో చూచెదను వేగఁగారణము చెప్పుము.

రత్న—ఇది భగవంతు డల్లినయల్లికగాని నేనల్లినది గాదు. ఈపత్త్రికయు నీశ్వరపరికల్పితము. నాదురదృష్టవశమున నిదిమిథ్యయని మీకుఁ దోచుచున్నది. కాని యీపత్త్రిక సత్యమైనది. నేను పామర జనంబురీతి పాపకార్యముల కొడిఁగట్టుదానను కాను. నామాట విశ్వసించి నన్నేలుకొనుము.

చంద్రి—ఛీ! పశువా! దూరముననుండుము. నిన్నిప్పుడే వధించి లోకమునకు నీతిప్రదర్శనముఁ జేసెదను. ఓజీవకోటులారా! చూచితిరికదా! ఈకాముకురాలిని ఇట్టిమాయలమాటలవలలోఁ బడి ఘోర నరకములపాలు పడకుఁడు. ఇపుడే మీమీ జ్ఞానశక్తులనుపయోగించు సమయము. ఎట్టినీతిబాహ్యమైన సంభాషణచేసినదో వింటిరికదా? నిజముగఁదల్లియనుకొంటినిగాని కులట యనుకొనలేదు. ఇట్టిది నాకుసతి యఁట! దీనికి నేను భర్తనఁట! ఆహాహా! ఎట్టిదారుణము! ఎట్టిభయంకరము ఈమనుష్యులు ఘోరకర్మములగుండ లోనికిఁబ్రవేశించి ఘోరాహ్వదము

ముల బగుల్చుటలేదా! భీమతులను మంట బెట్టుటలేదా! మీరేల యుపేక్షించుచున్నారు? కాదు! కాదు. నేనే దీనిని వధించి లోకమును నిర్దుష్టముగాఁ జేసెదను. (ఖడ్గము నెత్తి జుట్టుపట్టుకొనుచున్నాఁడు.)

రత్న — హా! శంకరా! భవదీయకృత్యమంతయు నన్నుఁ బోఁకె గొనుటకేనా? ఓ రాకుమారా! ఆయుష్మంతుఁడా! నీవు నన్ను నమ్మక నన్నుఁ జంపఁ జూచుచున్నను నీయొక్క నీతిమార్గమునకు మిక్కిలి సంతోషించుచున్నదానను. పడఁతులు న్యాయముననో యన్యాయముననో పతులచేతఁ జచ్చుచున్నపుడు ధన్యులే యగుదురు. ఈతుచ్ఛములైనప్రాణము లెప్పుడుపోయిననుపోఁగలవుకాని యీపాపిష్టిరాలుపుత్రికునిసంసర్గముఁ గోరి నాతఁడలిగి చంపినాఁడను నపయశము నాకుఁ జుట్టుకొనకుండ నా సర్వేశ్వరుం డనుగ్రహించి నిజముఁ దెలిసినచో నా యట్టిపుణ్యవతి లేదని గర్వపడెదను అదిగాక దూరదృష్టిలేక నిజమరయకుండ నాప్రాణేశ్వరునకీ స్త్రీహత్యాదోషము వచ్చునని కుందుచున్నదాన. ఓదీనదయాపరా! దీనికంతకు నీవే కారణభూతుఁడవు. ఎట్లైన నాపతికి నమ్మకముఁ బుట్టించి నన్నేలుకొనఁ బ్రార్థించుచున్నదాన.

చంద్రి — (తనలో) అబ్బా! ఎట్టివివేకవంతురాలుగా మాటలాడుచున్నదో! ఎట్లైననీవిషయమున స్త్రీలమాటల నమ్మరాదు. (పైకి) ఓసీస్వైరవిహారిణీ! నీశ్రీరంగనీతులు నేనెఱుఁగుదును. ఇఁక వృథాకల్పనలఁ జేయక యిట్టిదుర్గుణము లెన్నఁడుదయింపకుండ నొకసారి భగవంతునిఁ బ్రార్థించుకొనుము వేగ కానిమ్ము.

రత్న — శివశివా! ఇట్టిచరిత్ర మెక్కడను లేదు. నాకీవిధముగఁ జావు వ్రాసియున్నది కాఁబోలును. హా పరమేశ్వరా! హా జగద్రక్షకా! నీవు మామామగారు చంద్రచూడమహారాజునకు వరం బొసగినందులకు ఫలము నన్నుఁ జంపుటకని శోచుచున్నది. ఈచరిత్రము నెఱుంగక నన్నుఁ జంపనున్న నీవరప్రసాదిని వారించి నన్ను రక్షింపుము.

[ఆకాశమున]

ఓచంద్రికాంతుఁడా! శాంతింపుము! శాంతింపుము! ఇది శంకరమహిమయగుటచేఁ బసిబాలకుఁడవైన నీకీయెలనాగను బెండ్లి చేసినమాట యథార్థము. ఈలేమ పార్వతీయంశమునఁ బుట్టిన మహామాత. నీవీశ్వరాంశోద్భవుండవు. ఇరువురకుఁ గొండొకకారణమున భువి నవతరించుట గలిగినది. కావున నీమె నీయర్ధాంగిఁ జేపట్టి సుఖంబున నుండుము. సాహసింపకుము.

చంద్రి—మహాత్మా! ధన్యోస్మి! ఆహాహా! ఏమి నాభాగ్యము. నేను మందమతినై ప్రాణేశ్వరిని నిష్కారణముగఁ జంపుకొందునే! (పైకి) ఓప్రాణేశ్వరీ! ఎఱుఁగక చేసిన నాతప్పు మన్నింపుము (అని మ్రొక్కఁబోవును.)

రత్న—(త్రోసివైచును లోనికిఁ బోఁబోవును.)

చంద్రి—ఓహో! నాప్రియకుఁ గోపము వచ్చినది కాఁబోలును! చెలీ నేను నీకుదాసుఁడను. ప్రసన్నవుకమ్ము?

రత్న—ఓయీ! దూరమున నిలిచి మాటలాడుము.

చ. కులటను నేను పాప మొనగూర్చును నాయెడఁ బల్కఁ జేయ నం
నలకుఁ దొలంగు మోయి నరపాలక మారక! నన్ను నీవు నీ
చెలియని చెప్పుకొన్నఁ గడుసిగ్గగుఁ గావున నన్నుఁ జంపి భూ
తలమునుజక్కఁ జేయఁదగుఁ దాల్పుము ఖడ్గము వేగ వీరుఁడా.

చంద్రి—ప్రేయసీ! ఇంతవఱకు నే నెఱింగి చేసినదికాదు నన్ను మన్నింపుము. అదికాక నేను నీకోపమునకుఁ దగనుసుమీ!

ఉ. కోపముచేతఁ గన్బొమలు కుంచితభావము లొందఁ గాంచి, భ్రూ
చాపుఁడు మారుఁడోట నదె సందుగఁ గైకొని వాఁడిచూపులన్
తూపులఁ గూర్చి నాతనువు తూటులు వోవఁగఁ జేయునందుచే
నోపఁగఁజాల కోపమున కోతరలాక్షీ యనుగ్రహింపవే.

రత్న — ఓచంద్రకాంతా! నీయనుగ్రహమునకు నేనుదగినదా
నను కాను.

ఉ. మాయలమారికాంతను సుమా! చెడిపోయెదు చెంతరాకుమీ
వేయఖిలాంగనామణుల నెల్లరఁ జంపి యసత్య మిద్ధరన్
బాయఁగఁజేయ వోయి మగవారలుమాత్రమెయీపువారి దా
యీయుదుకూడఁ బోసికొని హాయిగ నుండుఁడు సత్యవంతులై.

చంద్ర — ప్రాణేశ్వరీ! నాయపరాధము నీవే మన్నింపకున్న
నింకెవరు మన్నింతురు?

చ. నిజ మెఱుగంగఁ గోరితరుణి యఁగావాదముఁ జేసినాఁడ నీ
గజిబిజి యేల కాంచనము కిన్నెఱచేఁ గదె వన్నె గాంచు నీ
భజనముకాస నిపతికిఁ బ్రాణపదం బిఁక వేఱె యున్నదే
రజనికి రాస్య! మించిన విరాళికి నోర్వఁగఁ జాలఁ బ్రోవవే.

రత్న — ఔనౌను! మగవారలసంగతి నేనెఱుంగకపోలేదు.

మ. తమకార్యమ్ముగుసంతకున్ సతులచిత్తంబుల్ కలంగింపఁగా
నమృతప్రాయము లైనపల్కులనుపన్యాసంబు గావించి సం
భ్రమమున్ బుట్టఁగఁజేసి వారల సుహృద్భావంబుగన్నంత, ప్రే
మము లేకమ్మను దోప ద్రొబ్బుదురు వమ్మన్యుంకు విశ్వాసియే?
కాపున మగవారల నమ్మరాదు నీమార్గమున నీవు పొమ్ము.

చంద్ర — చెలీ! నీవుకాక నాకేమార్గమును లేదు.

సీ. నదినుగ్రహముసఁ బ్రసన్నవు కాగదే
రమణీలలామ యోరత్నమాల

రత్న — ప్రేపూతకూర్మి నీపగిదిఁజూపినయంత
సాగునా సఖ్యంబు చంద్రకాంత!

చంద్ర — నీవె సత్యముగ నాజీవయాత్రవు ప్రాణ
నాయకి యేలవే నళిననేత్ర!

రత్న—జాలిఁ జెందితిని సఖ్యంబు సౌఖ్యంబు
పని యేల నాచెప్ప ప్రాణనాథ!

చంద్రి—నీకృపావీక్షణపుకల్మి లేకి యెటులు
జీవనము సేయువాఁడ రాజీవగంధి!

రత్న—ఓమనోహరా! యతులసుఖోత్సవముగ
నేలుకొను మోయి వేగ నేత్రాంబుజాల.

(ఇద్దఱు కైదండలు పట్టుకొనెదరు)

చంద్రి—ప్రేయసీ! పండ్రెండు రోజులప్రాయము నుండియుఁ బెంచి పెద్దవానిగాఁ జేసి తుదకు నీశ్వరవరప్రసాదిగాఁ జేసిన నీకు నే నేమి యీయఁగలను? అందులకు ప్రతిగా నొకముద్దు పెట్టుకొనెదను (అట్టులు చేయును.)

రత్న—ప్రాణేశ్వరా! నాకిదియె పదివేలు. నావ్రతాంకురము నేఁటికిగదా ఫలించినది!

చంద్రి—ప్రియురాలా! ఇంక మన మీయరణ్యమున నుండనేల? మీతండ్రిని తల్లిని జూచుటకు నామనం బుత్సాహించుచున్నది పోవుదము.

రత్న—నాథా! అట్టులే పోవుదము.

[అంతటఁ జంద్రిమాసుఁడు మారువేషముతోఁ బ్రవేశించును]

చంద్రిమా—ఈయరణ్యములో సైన్యము జనులకలకలము వినవచ్చుచున్నది. దొంగతనముఁ జేసినవానికిఁ బ్రతియంశమును భయకారణమేయగునటులు ఎక్కడ నేధ్వని వినబడినను సింహకేతుసభటులను భయము గొలుపుచున్నది.

చ. సమరమునందు శాత్రవుల సాయకలేశములెల్ల మేనిలోఁ
నిడిమి ఖణేఖణేల్మనుచు నెంతయు బాధ నొసంగఁ దానిచే
నమితపుఁ గష్టమొంది భయమైన గవాక్షమునుండి భూమికిన్
మమికితిఁ బాఱిపోవుటకుఁ దోఁచినఁ జరింపఁగ నెట్లు దైవమా!

(ముందుచూచి) అదుగో! ఆకేళీవనమునందు నడచుచున్నవారు వారియా పదములు భయకారణములుగాం దోచకుండుటయేగాక అనురాగసూచకములుగాం గొండకట్టుచున్నవి.

చంద్రి—ప్రేయసీ! నాకు మిక్కిలి దాహమగుచున్నది. తృషఁదీర్చుకొనుమార్గము కానరాదు వేగనవుచుము. ముందేదయిన జలాశయము కనిపించవచ్చును.

రత్న—ప్రాణేశ్వరా! మీరలసియున్నటులు నేనెఱిగినటులే తెలిసికొంటిని, నీయరణ్యంబున నుదక మెయ్యులు దొరకునో కదా!

చంద్రి—మనోహరీ! ఆకేళీవనమునుండి పక్షులు కూయుచు వచ్చుచున్నవి. ఆప్రాంతమున సరోవర ముండవలయును.

చంద్రిమూడు—ఓహో! యీయావనారంభుం డెవండో నా హృదయమును జూరఁగొనుచున్నవాఁడు పసిలక్షణము లుపలక్షింప నాభార్యలక్షణములు కొన్ని యీనియందుం గానవచ్చుచున్నవి. అబ్బా! ఏమిది! నాకంతకంతకుం బ్రేమ మధికమగుచున్నది.

చంద్రి—(సమీపించి) అయ్యా! మీరెవ్వరో విరాగులవలెం గన్పించుచున్నారు. మీనారికేళపుంజలకుండికలోని జలముం గొంచెమిచ్చి నాదాహశాంతిం జేయఁగలరా?

చంద్రిమూ—ఆ! అటులే యిచ్చెదను (ఇచ్చును)

చంద్రకాం—(పుచ్చుకొని చాటున కేగిత్రాగి తిరిగియిచ్చును)

చంద్రిమూ—(తనలో) అన్నా! నాపిల్లవాఁడు బ్రతికియుండిన నిప్పటికి యింతవాఁ డగునుకదా! నావంటి నిర్భాగ్యున కట్టిపుత్రసంపద యెట్లులభించును! యీబాలునిపై నిష్కారణమేల యిట్టియవ్యాజకరుణ పుట్టవలెను?

గీ. కారణములేక యితరులం గనినయంత
 నే మది కఱఁగి నీరగునే కటకట!

చంద్రికాంతులకునుగాక చంద్రికాంత
మణులు కఱఁగునే రవిబింబమహిమఁ గలిసి.

ఓయి! నిన్నుఁ జూడఁగనే ముద్దగుచున్నది. ఒకసారి నా చెంతకు వచ్చెదవా?

చంద్రికాం—(సమీపించును.)

చంద్రిమా—(కౌఁగిలించుకొని) అహా! ఏమి యీపరిష్వంగ సౌఖ్యము!

చ. పలుచనిగంధలేపనము వారివిహార మొనర్చినట్టి యా
మలయుపుచిన్న తెమ్మెరలు మల్లెలు గొజ్జగినీటితుంపురుల్
సలలితచంద్రికాంతిఘనసారముఁ జల్లనివాచు నెంతురీ
యిల సుతు కౌఁగిలింతలకు నీతయుఁ జాలదటంచు నెంచెదన్.

అదియుఁగాక

గీ. బాలకుని స్పర్శచేతనె లీల నాదు
మేను పులకిత మయ్యె సౌఖ్యానఁ దగిలి
పట్టి చూచిన గంటక ఫలముగీతిఁ
గానుపించెడుఁ బరవశ మూనుచుంటి.

ఓయి! నీ వీవనంబునకు రాఁగతమేమి? ఆవచ్చు కాంత నీ కేమి కావలయును?

చంద్రికాం—అయ్యా! ఆమె నాప్రేయసి విధివశంబున వనములం దిరుగుచున్నారము.

చంద్రిమా—వత్సా! ఆమె నీకంటె వయసున నధికురాలుగా కనుపట్టుచున్నదే.

చంద్రికాం—ఆ అదినిశ్చయమే. అందులకొక కారణముకలదు.

చంద్రిమా—(తనలో) అకటా! ఈమాటలు నన్నూరించుచున్నవి. యితఁడు నాపుత్త్రుఁడును ఆమె నాకోడలు అనునాస నన్ను బా

గాంచుచున్నది. హాఁ ఈసర్వాభ్యుదయకట్టిమహోత్సవము సంభవించు నా ? కాని కొన్నియంశములనుబట్టి యనుమానము కలుగుచున్నది. నాఁడు సింహకేతుఁడు నన్ను బాహ్యకృతునిఁ జేసెనంతరి రత్నమాల నీ బాలునిఁ దోడ్కొని యడవుల కేగెనని నన్నుపాలంభించినాఁడు. ఒక వేళ నాయదృష్టపురేఖ బయల్పడి నాకితనాఁడు కాఁగూడదా! అల్ల దే! యామెయు వచ్చుచున్నది.

రత్న — రాజపుత్రా! నీవాతనికడ కేల పోయితివి? రమ్ము! రమ్ము!

చంద్రకాం — అయ్యా! నన్ను విడువుఁడు.

చంద్రమా — (విడిచి) అక్కటా! ఈతనివియోగము నాకుమిగులఁ బరితాపకరమగుచున్నదే!

గీ. తమ్మిఁగొంచుఁ బోవఁదార మేగినగతి
బాలకుండు నన్ను వదలిపోవు
చును మదీయచిత్తమును గొనిచనె నక్క
టకట! ఈవియోగ మనుభవింప.

రత్న — ఓయీ చెలికాఁడా! జోగులనునమ్మరాదా. అతనిచెంత కేలపోయితివి?

చంద్రకాం — వానియొసఁగిన జలమున దాహశాంతిఁ జేసికొంటిని. అతఁడును మిగుల నాదరమున నేదేదియో సంభాషించుచుఁ దనలో నేదియో యనుకొనుచుఁ బరితపించుచున్నవాఁడు.

చంద్రమా — అమ్మా! అతని దండింపకుము. నేనుమాయకాఁడనుకాను. నేనతనిని జూడఁగనె యధికానురాగముగలుగుటంజేసి కొంచెమాపి వేడుకపడుచుంటిని. నాయందించుక దయయుంచి మీయిరువురివృత్తాంతమును జెప్పఁగోరుచున్నాను.

రత్న — అయ్యో! మానవమాస క్లేశములకు మాకర్మమే కారణము. ఏమి చెప్పుదును.

చంద్రచూ — అటుల చెప్పుట సరిగాదు. మిమ్ములఁ జూడఁగనే నాకధికానురాగము కలిగినదాటచే మీవృత్తాంతముల నరయఁగోరితి.

రత్న — అయ్యో! ఏకారణమును లేక మాసంగతిని మీ రేల కోరెదరు? ముందు మీయనుమానమును జెప్పుఁడు. పిమ్మట నే జెప్పెదను.

చంద్రచూ — అమ్మా! మఱేమియు లేదు. మున్ను సింహకేతుని పుత్రికయగు రత్నమాలఁ దనకుఁ బెండ్లిచేసిన బాలుని దోడ్కొని వనములకుఁ బోయెనని వినియుంటిని. కావున. వారే మీరను శంకచేత నడుగుచున్నాఁడను.

రత్న — అయ్యో! దాచ నేల? మీవంటివా రెఱుంగని పెద్దయును లేదు. మీరు వచించిన నిర్భాగ్యురాలను నేనే.

చంద్రచూ — (తనలో) ఓహృదయమా! త్వరపడకుము. ఇఁక నీకోరిక సఫలమైనది. (ప్రకాశముగ) అమ్మా! పండ్రెండు రోజులప్రాయమునుండియు నితని పెంచి పెద్దవానిగాఁ జేసిన నీసాధ్వీత్వమును నేనేమని పొగడుదును! అడవులలో నెన్ని యిడుములఁ బడినావో కదా! అనుగ్రహించి యీతని నొకసారి కౌఁగిలించుకొననిమ్ము. (కండ్ల నీరు పెట్టుకొనును.)

రత్న — అయ్యో! ఈతనిఁ జూచి యింతివగచుట కేమి కారణము?

చంద్రచూ — అమ్మా! యీతని తండ్రి నాకు స్నేహితుఁడు. కావున వారియంశపు మొలకను జూచి యానందపడుచున్నాను.

రత్న — వారిపుడు సుఖులై యున్నారా?

చంద్రచూ — ఆ, పేరునకుమాత్రము.

రత్న — ఏమి? అటులు పల్కుచున్నవారు!

చంద్రచూ—నీ వరణ్యమునకుఁ బోయినవార్తవిని యతఁడు తనయెడఁ జేసినమోసమునకుఁ గినిసి మీతండ్రివానిని చెఱయం దునిచెను.

రత్న—కటకటా! ఇట్టియాపద వారికిఁ దటస్థించుననియే నే నెవరికిని దెలుపకుండ నడవులకువచ్చితిని. పాపము వారు సంతానము కనినందులకు ఫలము కారాగారనివాసము కాఁబోలును. విధివశము దాట నెవరితరము?

చంద్రకాం—ఏమి! సింహకేతుఁడు మాతండ్రిని చెఱయం దునిచెనా? విపక్షవనదవానలుండగు చంద్రకాంతుండు వచ్చునని యెఱుంగఁడు కాఁబోలును. ప్రేయసీ! త్వరపడుము.

చంద్రచూ—నాయనా! నీధైర్యపరితాపములు నాహృదయమును జూఱఁగొనుచున్నవి. (చేరఁదీసికొని) నాయనా! నీతండ్రి చెఱనుండి విముక్తుఁ డయ్యెను సుమా!

చంద్రకాం—ఏమి? విడువఁబడెనా? ఇపుడెచ్చట నున్నవారో కదా!

చంద్రచూ—నాయనా! అట్టి జీవన్మృతుఁడను నేనే యొరు లెఱుంగకుండఁగ నీమూరు వేషముతోఁ జరించుచున్నవాఁడను.

రత్న—అయ్యో! అట్లైన నీపత్రిక నెవరువ్రాసిరో చెప్పుఁడు.

చంద్రచూ—అమ్మా! నేనేవ్రాసి నాఁడబాలకునిమెడయం దు కట్టితిని.

రత్న—రాజకుమారా! మీతండ్రిగారికి నమస్కరింపుము.

ఇద్దరు—(నమస్కరింతురు)

చంద్రచూ—(క్రమముగ) దీర్ఘాయుష్మతీభవ! దీర్ఘాయుష్మాన్ భవ (కుమారుని చేరఁదీసికొని) పుత్రగాత్ర పరిష్వంగసుఖము నేఁడు కదా! నీప్రాపువలనఁ గంటిని ఓసాధ్వీమణీ!

గీ. కోలుపోయినవిధి నిచ్చిపాలనంబుఁ
జేసినట్టులు నీవు నాచిత్తమలరఁ
బుత్రుఁ దయచేసితివి నీమహాపుణ్యచరిత
మును నుతింపఁగఁ దరమె శేషునకునైన.

రత్న—ఇది యంతయు మీపుణ్యవిశేషము.

చంద్ర—తండ్రిగారూ! మన మూసింహకేతుని జయించి మన రాజ్యమును మనము చేసుకొందము. రండు, పోవుదము.

చంద్రచూ—వత్సా! వానిపరాక్రమమునతిక్రమ్యము. కావున, వానిఁ గెల్వఁ ద్వరపడ నలను పడదు.

రత్న—ఆర్యా! మీపుత్రునకు భగవంతుఁడు సాక్షాత్కరించి వరం బొసంగినవాఁడు. రిపులవలన నిసుమంతయు భయములేదు. రండు పోవుదము. ప్రథమమున సామోపాయము శ్రేష్ఠము.

చంద్రచూ—అన్నివిధములను నే నిఁక ధన్యుఁడనే. రండు పోవుదము.

(నిష్క్రమింతురు.)



శ్రీ

చంద్రకాంత నాటకము.

అష్టమాంకము.

రంగము—సింహకేతుని సభాభవనము.

[సింహకేతుడును మంత్రియుం బ్రవేశింతురు.]

సింహ—అమాత్యశేఖరా! మన చెఱసాలనుండి తప్పించుకొని పోయిన చంద్రచూడుని వార్త యిసుమంతయుం దెలియ లేదుకదా!

మంత్రి—దేవా! మనము పంపినచారులలోం గొందఱింకను రాలేదు. వచ్చినవారు జాడ తెలియలేదని చెప్పినారు.

[సేవకుండు ప్రవేశించి]

సేవకు—దేవా! చంద్రచూడుం డొకనిని బురస్కరించుకొని సమరమునకు వచ్చినవాండు.

సింహ—ఓరీ! యుద్ధమునకే వచ్చెనా? తత్క్షణ మాదుష్టులం దోడ్కొనిరమ్ము.

సేవకు—చిత్తము (నిష్క్రమించును.)

[అంతటం జంద్రచూడసింహకేతులు ప్రవేశింతురు.]

సింహ—ఓరోరీ! రాజకులకళంకా! ఓరి విగతలజ్జాపరితాపకా! చెఱలోనుండి పలాయనుండవై సిగ్గులేక నా పేరోలగమునకు వచ్చుటకు నీకెట్టులు మొగము సెల్లెనురా? ఇపుడెందుం బోయెదవు ని

చంద్ర, చూ—ఓరీ! కాఱులఅవసుము. ఈతండు నాకుమారుండు, చంద్రకాంతుండు నీపుత్రికయు సుఖంబున నున్నయది. కావున వైరము నెఱపక మారాజ్యమును మాకిమ్ము.

సింహ—ఓరీ! వారిసుఖమునకు సంతసించినను నీవుచేసినమో సమునకు నిన్ను విడుచువాఁడను కాను.

చంద్రికా—ఏమీ! నేను హితుఁడను, మాతండ్రి యాహితుఁడునా! వివేకవంతుఁడవై మమ్ములఁ గారవించుకొనుఁడు. లేకయున్న నీక బాధుత్వమునకు దూరమె.

సింహ—ఓయీ! నీవకృతాస్త్రుఁడవు. బాలుఁడవు. కావున నీవు దూరమున నుండుము.

చంద్రికా—అనలకణము చిన్నదైనను తీక్ష్ణమునకుఁ బెద్దదియెసుమీ!

సింహ—అటులైన నాయనలకణ పరిభావమును జూపుము.

చంద్రికా—ఓ! అందుల కేమి కొనుమ!

చ. పరిళయభవత్రినేత్రశిఖవర్విధరాతల మెల్ల కాల్చున
ట్టుల నిశితాశుగంబులఁ గమంగపు సాంద్రము కాఁగ వేసి వ్యా
కుల మొనరింతు నీపురి నకుంఠితభీమపరాక్రమక్రియన్
బలిమియు బాలభావమును బాణరుమిల్ గను మోరి దుర్మతీ.

సింహ—ఓరి దంభప్రలాపా! నీప్రతాపము నిన్నుఁజూడగనే తెల్లమగుచున్నది

ఉ. బాలురతోడ నాఁడుకొను బంతులు కాపుర వస్త్రజాల మా
భీలముగా మెయిన్ బొదిని వెల్వడఁ జేయును రక్తధారలన్
జాలుర నీప్రతాపములఁ జయ్యనఁ బోవిడి కేలు మోడ్చుమీ
ఏల వృథాగ జచ్చెద విదే నినుఁ బ్రోచెదఁ గూర్మి పెంపునన్.

చంద్రికాం—ఓరి దైత్యాన్వవాయభారభూతా!

ఉ. తారకి లెల్ల నొక్కమొగి ధర్మముఁ దప్పుచుఁ దుళ్ళిపోయినన్
నీరధు లేడు నెండినను నీరజవిత్తుఁడు వేడిఁ బాసినన్

ధారుణి క్రిందుమీఁదయిన ధైర్యముదూలుచుఁజంద్రకాంతుఁడా
తీరునఁ గేలు మోడ్చునె? వధించునుగాని విపక్షసంతతిన్.

సింహ.—ఓరీ!

గీ. పరులు బలియుం డనుచు మెచ్చవలయు నిన్నుఁ
గాని నీయంత నుతులకుఁ బూనఁ దగదు
దాంభికులపద్ధతులు కాని ధైర్యమత్తుల
మార్గములు కావు పేలుటమాను మోరి.

చంద్రకాం.—ఓరీ! నిశాటా అట్లుకాదు.

గీ. పొగడుకొనుటలు కాదుర మూర్ఖ లెపుడు
ధీరుల ప్రతాపగుణములు తెలియఁబడకఁ
దొడరి దుఃఖాంబునిధిలోలఁ బడుదు రనుచు
దెలిపి బ్రతికింతు రరులను బలియు లెపుడు.

సింహ.—అబ్బా! ఏమి నన్ను బ్రతికింపఁ దలంచితివిగా! నీప
లుకులకుఁ గోపంబును నీప్రాయమునకుఁ గరుణయు వొడముచున్నది.
నీతండ్రిచేసిన మోసమునకై సహింప. నీవు తటస్థుండవై ప్రాణముల
రక్షించుకొనుము.

చంద్రకాం.—ఓరీ! అది దుర్జనుఁడవగు నీపద్ధతిరా! స్వపరబ
లంబు నెఱింగి మారాజ్యమును మాకిమ్ము. లేనిచో సమవర్తున కతిథి
వయ్యెదవు.

సింహ.—ఓహో! కరుణించినందులకా! ఇటు పేలుచు
న్నాఁడవు.

గీ. అనల మాహార మగునని యతిముదమున
మంటలోఁ బడి మిడుతలు మగ్గుకరణి
నల్పునిగ నెంచినను బోరియంగఁ జూతు
నోర! మీతండ్రి మెఱుఁగు నాయంతరంబు.

చంద్రిచూ—ఓరీ! నీవధర్మయుద్ధమున నన్నుఁ బట్టుకొంటివి కాని ధర్మయుద్ధ మొనరించిన నీయంతర మప్పుడే యగపడును.

సింహ—ఓపశువా!

గీ. ఒకనికనులకుఁ జూపి మఱొక్కబాలు
నకును నాపుత్రికను పరిణయము సేయ
ధర్మమార్గమె నిన్ను యుద్ధమ్ములోన
పరిభవింప నధర్మమె పాపచిత్త.

చంద్రికాం—ఓరీనిశాఁటా! అది యంతయు సాంబునివరప్రభావమని యెఱుంగుము. అందువలన మాతండ్రిగారికి దోషంబు లేదు.

సింహ—ఏమీ! నన్నిటుల మోసముఁ జేయుమని శంకరుండు మీకు వరమిచ్చెనుగా! అటులైన నాసాంబుఁడు హారపూరణమునకై మీయిరువురి కపాలములనుగూడఁ దెమ్మనినాతోఁ జెప్పియున్నాఁడు.

చంద్రికాం—అటులైన గానిమ్ము.

ఉ. ముందుగ నీకపాలమును మోదముతోడను దెచ్చి భర్గుఁడా
నందముఁ జెందఁ గంధరఘనంబుగ వేలు కరోటిమాలయం
దందముగాఁగగుచ్చెద రణావనిలో నిముషంబు నిల్వుమీ
కొందల మంది నీసుతులు గొల్లని యేడ్వఁగ నాథుఁ డుల్లఁగన్

సింహ—ఓరిమూర్ఖా! ఏమని పేలుచున్నాఁడవు?

శా. ఘోరంబైన మహాహవంపుచవి నీకున్ జూపినంగాని యీ
బీరంబుల్ విడువంగబోవు శరసంభేద్యంబు గావించి నీ
సారంబున్ వెడలింతు ఖేచరులు చంచత్స్వాంతులై విచ్చియిం
పారన్ గోత్రము నెల్లమాగధర యల్లాడన్ భయమావేశతన్.

చంద్రికాం— బాగుబాగు అటులు చేయకుంటివేని నీవు సింహకేతుఁడవు కావు. శ్వానకేతుఁడవు సుమీ!

చ. ప్రళయపయోధరంబును నభంబున జృంభము లౌచుజీవులన్
ఘళఘళ ఘప్ఘఘఘ్ఘ మని భీషణవృత్తిని గర్జనధ్వనిన్
గళవళ మందఁ జేసి యుదకంబుల ముంచెడిరీతి శింజినీ
గళితర వప్రయుక్తశితకాండపరంపరచేత ముంచెదన్.

సింహా—ఓరీ దంభప్రలాపా! నాసింహధ్వజమునకు నీవు మృగప్రాయుఁడవు సుమీ!

గీ. చాప మెత్తుటకైనను జాలనీవు
కాండసంధానవిధి యెట్లు కలుగునీకు
బలుకువార లనేకులు కలరు భువిని
బలికి నంతయుఁ జేసెడువారు లేరు.

చంద్రికా—ఓరీ! లఘిష్ఠ! నీవలె వృథాబీరంబులు పలుకు వాఁడను కాను. పలికినదెల్లఁ జేసితీరెదను చూడుము.

మ. దిశల న్నిండినమంట లొప్పఁగనుభ్రాంతిం జెంద సర్వామరుల్
కృశతన్ దాల్చియు నాగలోకనిలయుల్ లేమారుతీండ్రింపవే
లశరంబుల్ జనియించినట్లు లయకాలంబో యనన్ దోఁచుబ్రహ్మశిరోనామకబాణకీలలను సంహారం బొనర్తున్ నినున్.

(సమంత్రకముగ నస్త్రమును బ్రయోగించును.)

సింహా—ఆహా! ఏమి యీప్రభావము చూపులకుఁ జిన్నవాఁడైనను మహామంత్రములును అప్రతిహతాస్త్రములును ప్రయోగించుచున్నవాఁడే. ఆహా! తెలిసినది నాపుత్రిక కేవల మాదిశక్త్యావతారికదా! ఆమె భర్తమాత్ర మాదిపురుషుఁడు కాకుండునా! ఓచంద్రకాంతా! నీవు జగదుత్పత్తిస్థితిలయకారణుండైన శివావతారుఁడ వని నే నిప్పటికిఁ దెలిసికొంటిని నీయస్త్రము నుపసంహరించి లోకమునను నన్ను నుద్ధరింపుము అల్లుఁడవైనను మహాత్ముఁడ వౌటచే నమస్కరించుచున్నాను. రక్షింపుము రక్షింపుము.

చంద్రికా—సింహకేతుమహారాజా! దేవునివలన నీవు రక్షింపఁబడినావు. లెమ్ము. లెమ్ము. (అస్త్రము నుపసంహరింపును)

చంద్రికా—ఆహా! యేమి నాయదృష్టము! కేవల బరమేశ్వరుఁడు నాకుఁ బుత్త్రిఁడైనందులకు నే నానందసాగరమున నోలలాడుచున్నాను. బావగారూ! ఇంతవఱకుఁ గల మదృష్టవంతులమే!

సింహ—ఓయిమంత్రీ! వేగ మనపురోహితుని రావింపుము. నాయల్లునకు నుభయరాజ్యములకును బట్టాభిషేకము నెఱపుదము.

మంత్రి—అయ్యా! మీపుత్త్రిక రత్నమాలతో నాయనయిదే వచ్చుచున్నాఁడు.

[అంతట పురోహితుఁడును రత్నమాలయుఁ బ్రవేశింతురు]

రత్న—తండ్రీ! నమస్కారము.

సింహ—అమ్మా! సుమంగళీభవ! తల్లీ! యడవుల నెన్ని యిడుమలఁ బడినావో కదా!

రత్న—అవి దైవికములు వాస్కై వగవఁ బనిలేదు.

పురోహి—అయ్యా! యీసమయముజాగున కోర్చునది కాదు. చంద్రికాంతరత్నమాల లిభద్రాసనము నధిష్ఠింతురుగాక! (అంతటఁ దెర లేవఁగా సింహాసనమునఁ గూర్చుందురు.)

సింహ—[కిరీటమును చంద్రికాంతుని శిరమున నుంచును.]

పురో—

ఉ. స్వస్తి వసుంధరేశునకు శాతవిలోలనయుగ్మమాత్రవి
ధ్వస్తవిపక్షలోకునకు దాసకుబావనుఁడైనవానికిన్
శస్తకుఁ జంద్రికాంతునకు సాధ్వియనందగు రత్నమాలకున్
నిస్తులకాంతిపూర్ణులకు నిత్యము శంకరుఁ డిచ్చి యేలుతన్.

సింహకే & చంద్రికా—(పుష్పములను ముత్యములను అభిషేకింతురు.)

సింహ.—ఆహా! నేనెంతధన్యుఁడను! ఈమహానందవశమున దేహమును మఱచుచున్నాఁడను. ఓచంద్రికాంతా యుభయరాజ్యములకుఁ బట్టాభిషిక్తుఁడవైన నీకింక యేమి కావలయును?

చంద్రికా.—మీయందర కృపారసంబునను దనుపఁబడిన నాకేదును గొఱంత లేదు. అయిన నిట్లగుఁగాత!


భరతవాక్యము.

శా. నానాసస్యవితానసంపదల నానందింతురి గ్రాతక్ జనుల్
భూనాథాగ్రిణు లెల్లధర్మమున నిబూమిక్ సదా యేలుతక్
వానల్పంటల కెల్లనర్హ మగుఁగోరివన్ జూపుగాతక్ మహా
నూనం బైనకవిత్వకల్పనఁ బ్రవీణుల్ గాచుతక్ సత్కృపల్.

(అందఱును నిష్క్రమింతురు.)

గద్యము. ఇది శ్రీకాస్యపగోత్రోద్భవ చక్రావధానివంశసుధాబ్ధి
సుధాకర నరసింహాభిధానతనూభవ నరసమాంబాగర్భ
శుక్తిముక్తాఫల శ్రీకొణకంచి వేంకటసుబ్బరాయ
గురుకరుణాలబ్ధసాహిత్యవిబుధవిధేయ మాణిక్య
శర్మప్రణీతంబైనచంద్రికాంతనాటకంబునం
దష్టమాంకము సర్వము.

సంపూర్ణము.



జగ్గయ్యపేట వాస్తవ్యులును, సంగీతవిద్యావిశారదులును,
సంగీత రామచంద్రనాటక గ్రంథకర్తలునగు
మ॥ రా॥ శ్రీ పాపట్ల లక్ష్మీకాంతయ్య గారిచే రచియింపఁబడి
శ్రీచింతామణినాటక సమాజకులచే నాడఁబడినవి.

---

1. [చంద్రిచూడుని పాట.]

ఆశాంతరంగసహితపారావారము । అఖిలఖేదపు
ద్యానుభవమున కాధారము । ఆశ యెనుష్కృపత్రము
నకమితమాసమీరము । అనుభవవేద్యులకెపుడి యె
అహహా సంసారము॥

తనుసుఖదుఃఖములనెల్ల ననుభవింప । మూలకారణమై
సాధనమై । మెలగును సుమ్మీ । గనుక నొకవిధమునఁ జింత ।
గలుగు నొకవిధమున సంతస॥ మాశా॥

[2. మాయచంద్రికాంతుని పాట.]

ఓ బుద్ధీ వినుము నా సుద్ది । నను బెట్టకు జగతి రద్ది । అన్నిటికి నీ హిత మొద్ది॥ ఓ॥
కొరత లేవియు గలుగకుండ । సద్గుణములెల్ల విడువకుండ
త్వరితగతి జరింపకుండ । దయను గనూ । మది॥
ప్రియముగను । అనవరతమును । వేసు దలుపగను
నిను నరయగ నొకచోటను నిలువ స్వభావము లేదు।
వనచరముగతిని తిరుగుచు ।
అనృతమనగ రాదు । కనుగొన నను కరుణనిడు।
మనమున వేరెదలకు వలను ధై । ర్యము వదలక నిలుపుము॥ ఓ బుద్ధీ॥

3. [రత్నమాలపాట.]

ఆహా కడుసుందరరూపుడు। అత్యంతసంతోషమయ్యె పటముగన॥ ఆహా॥
మోహనాకారుడు ముద్దులొల్కు మోమువాడు।

సాహసౌదార్య ధైర్య శౌర్యగాంభీర్యాదితను॥ ఆహా॥
వీనిమొగముశశిబింబముబోలు । వీనికనులు సరసిజములనేలు।
వీనిసొగసుమన్మథుడసజాలు । వీనిగలయుటన్నిటగడుమేలు ॥ఆ॥

[4. సింహకేతుడుపాట.]

ఆహాయీమందిరంబుచాల । అందమై విలసిల్లెగా।
మహాసంతోషకరంగదా । నామానసంబుపొంగగ॥
అఖిలరత్నఖచితకాంచనమయంబు । అత్యంతరమణీయశృం
గారపరితిభాయుతంబు । శతసుఖమందిరతిరస్కృతంబు।
ఆనందదాయకంబువేదిక । వరయుగాసిజంబుగాగ॥
నానావిధపరిమళమిళితమందపవనాగతద్వారసంయుతంబు।
నళినచంపక జాజిమల్లికా । కురువిందాద్యనేకపుష్పయుతంబు।
చీనీ చీనాంబరాచ్ఛాదనాకరంబు । సుఖదంబుసుం
దరంబునయ్యో చూడచూడచూడగా॥

5. [మాయచంద్రికాంతుడు-రత్నమాలపాట.]

మా॥చం_అతివవినుమా । ఐహికములనే నభిలషింపజుమా
రత్న—చతురమతినా । సకర్మలనుగొనసందియమేలనొకో।
యోగతివిముఖుడవై । జరియింపనాకారణమేలనొకో॥
మా॥చం॥—ఆముష్మికంబునిశ్చలంబు । అందుకామ్యకర్మంబు పరమ
దూష్యంబు।
ఐహికంబు సకలదుఃఖముల । కాలవాలంబు ఆకారణమున
నంటగనియనునైహికములనెపుడు॥

6. [రత్నమాల]

రత్న—ఇటులశేయగన్యాయమానన్ను॥ నిటుల॥
నీరజనయనా । నీకదితగునా॥ యిటుల॥

యిటులమొదటన్ బెండిలియాడితివి । యెటుల॥
యిపుడునాతో వేదాంతమా । కిటూకీమునసను
కలయగరారా । కపటముసేయకురా । సుందరా॥ యిటుల॥

7. [రత్నలమాల పాట.]

అయొమారా । అయొమారా । నీసాహసమేలరఅబలలపైనిదిమేరా॥
పలుమారునీకువందనములురా । పోరాటమేలపోపోరా।
అబలాలలామననుకొర । సుకుమార । సుకుమార । సుకుమార ।
మార॥ నీసా॥

8. [రత్నమాలపాట.]

కంటిరెనాప్రాణకాంతునిమీరిటగంటిరె నామనోహరునెచటనైనన్।
కంటగించినన్ను సంటకనన్నిపు డొంటిజేసె జనెనో ప్రియులార।
మీరలు॥ యోహగడకుడ్యములారా యోదీపకుళికలారా।
యోభవనరాజములారా చెల్పుడుమీరలు॥ కం॥
యెగు భుజములవాడు యెన్నో యల్ గలవాడు।
నూగుమీసములవాడు మొగము చంద్రుడతడు।
నగుమోముగలవాడు ! నామనోహరుడతడు।
నన్వీడనాడినాడు । న్యాయమెన్నకనేడు॥

9. [చంద్రికాంతుని రత్నమాలపాట.]

చం—లేడిగూడియాడువాడెగాను । గజముగూడియా
మాటకుమనసౌను । దానిత్రోడితెచ్చి నాకునియ్యాదగును।
రత్న—నీయీడుజూడగ । సదియెంత లేనుగ । ఆహా యేను
గేడ-నీవేడ-ఆటలాడుకొనుటలేల-కోడిగంబుసేతురే
వ్వాడైనగాంచగన్॥
చం—తెచ్చియియ్యవా?

రత్న—ముచ్చటవునుగా!

చం—ఊ-ఊ-ఊ

రత్న—రా-రా-రా

చం—రానుపో-రానుపో-రానుపో-ప్రియా

రత్న—యేనుగేడ! నీవేడ! యెరుగవటరా?

చం—తెచ్చియివ్వవా?

రత్న—పిచ్చిబట్టెనా?

చం—ఊ ఊ ఊ

రత్న—రారారా॥ లేడిగూడి॥

10 [చంద్రికాంతుడు రత్నమాలతో పాట.]

తెలియవెనాశక్తి। అనుదినము। యీవనమునన్। దిరుగగనవె॥
తెలియ॥

అలుగునా మదినిగలుగునా। మెలగనా। అఖిల దుష్ట మృగముల
చెంతను॥ తెలియ॥

సింహశరభశార్దూలసాళ్వభల్లూక వ్యాఘ్రప్రచయ దుష్ట మృగములను
సంహరింపనా। యవ్వాటిని సరకుజేతునా। నిముసముననె॥ తె॥

11 [రాజకుమారుడు చంద్రికాంతునిపాట.]

రాకు—పదపదత్వరితగతినినడుపుము లూ। పక్కనుగను మొదటన్
అదుగోనచ్చటను వటభూజముగలదందుభూతగణముల్ పిశా
చములఖిలనిశాచరులున్। యుండెదరు॥పదపద॥

చం—ఓసదయులార నన్నేటికీస్మశానవాటికిన్ సరుగునగొనివచ్చితిరీ
నేనదిగనుగొనగన్। నాహృదయము కడుతెడబడుచునున్న
దిటనుండతగదు శాలుండను కృపగను। కొండొకచోటికి
యరుగుదమికరండు॥

రాకు—సరేకానిముందెన్నడునీవడిచక్కగజూచియెరుంగవుబిరబిర॥ప

12. [చంద్రికాంతునిపాట.]

అన్నలారా । మనసీయుకుమీరనుగ్రహముగనుఁడ । సహో॥
నన్ను జంపినమీ కేమిఫలము । నాదుసకలజనమాన్యులార॥ అన్న॥
నన్ను బాసినకతముననమాయము । యెంతయార్తినిజెందునో॥ అ॥
ఏనుమీయెడలతప్పేమిజేసితి యెరుకజెప్పుడో । యన్నలార।
నాయన్నలార । ఓధన్యులార । ప్రాణముల్గొనగ । పాపముగా
దా । దయగనరాదా । బాలుడిగాదా । కిడుముపడదా।
గలుగుగాదా॥ ఓఅన్నలార॥

13. [చంద్రికాంతునిపాట]

చం—యీశరముచేతమిమునాశనముచేశియో । పోశముగావింతు
నాశరముదనుశ॥

రాజ—దోసిలొగ్గి బ్రోవుమన్న బాసిజనము బాలకా
చం—పారిపోకుడింక నాపరాక్రమంబుగాంచుడు
రాజ—పారుబోతుప్రాణములిప్పుడే బయలుపడనుచూడగా।
చం—వదరకువదరకుమింక భూపాలకాన్వయకిశోరక
రాజ—యికబెదరిపోకురాకుంకా । ఛీకుంకా ఛీకుంకా॥ నా॥

14 [చంద్రికాంతుని పాట.]

అకటానాజనని । దర్శనముగుటకెంతో । కష్టమయ్యెనో॥ అకటా॥
సకలవృక్షముల చెంతనరసితిని।చాయయెగన్పడదాయెట్టులా॥అ॥
యేదుష్టమృగములవలబడెనో । యేకష్టములు తనకుఘటిల్లెనో।
యేదురాత్ములామెను గనుగొనిరో।
యేమిసేతు నాకేదియుదోచదు॥ అకటా॥
హా సంతతధర్మమార్గానుసరణచిత్తసమేతా సకలసద్గుణోపేత
నిరంతరమామకాభిష్టప్రదాత । హామాత । యెంతవెదకిన
గన్పింపవుతల్లి । యేమిసేతునాకల్పవల్లి॥ అ॥

15 [చంద్రికాంత రత్నమాల పాట.]

చం—కోపమేలజెందెదేప్రియా । నీకుమారుని పైని॥ కోపమేల॥

దాపుజేరనీకనన్ను నిట్టుల-రాపుబెట్టదగునె- బాలుని పైని॥ కో॥

రత్న—నాకుమారుడవే-కుచేష్టలునీ-కుచెల్లవు-నిన్ను నమ్మ-ననుదాకకు

యిటురాకురాకు రాకుమార సైపను॥

చం-సందియమువలదింకనీదగు డెందమునతక్షమియించుమా ప్రియ-వంద

నంబుజేతునింక నీవేది-వచింప-నటువలెజరింతునిజముగ॥ కో॥

16 [చంద్రికాంత రత్నమాలపాట.]

చం-నానేరమ్ముల్ మన్నించిదయగనుమా ప్రిమా।కోపామొందక।నానేర।

కరుణగనవె-మనవి-వినవె । కోపా మొందక॥ నానేర॥

రత్న—దగ్గరరాకుమా-తప్పుబల్క బోకుమా । ఎగ్గుసిగ్గులేనివారితో డ

బల్క.బోకుమా॥ నా॥

చం—యీదీనునింకశ్రమలుబెట్టకే మనోహా ॥

రత్న—నిన్నెవరుశ్రమలుబడుమటంచు నీకుజెప్పిరి॥

చం—దయజూడుమునుదవతి॥

రత్న—దూరంబుననుండుముసుమతి॥

చం—ఓబాలా యేలీలా । నేతాళజలంనెలలనా॥

రత్న—భూపాలాయీలీలా మాటలాడమేలా॥

చం-—యిట్టికినుకిబూనవేమిసేతునబలా

రత్న—వట్టిమాటలేలతొ్రవబట్టిపొమ్మునబల॥ నేర॥



*

చంద్రకాంత నాటకమునందలి పాట

ఇవి

యస్. గున్నేశ్వరరావు బ్రిదర్సువారి

శ్రీ చింతామణీనాటకసమాజమునందలి యాక్టరగు

అల్లక చంద్రశేఖర కవిచే,

రచియింపబడినవి.

[నాటకప్రారంభమున పాడు ప్రార్థనపాట.]

కమాచిరాగం, ఏకతాళం.

ప॥ శ్రీకర-శుభకర-శశిధర-శేఖర-శంకర-త్రిపుర-హరా

అ॥ సకలచరా। చరప్రకరా। సౌఖ్యకరా। దురితహరా।

అంగజభంగ।మునిజనసంఘ।ఘనభవభంగ।వృషభతురంగ॥ శ్రీకర॥

హే. మ. హే. శా.

ఫణిభూషా। హితభాషా। మునివేషా। శ్రితపోషా।

అనయమువూంమనమునవిన్నె నమ్మితిమోదేవా

మాన్యస్వభావ। మమ్ములభావ। మలరగబ్రోవ। సమయమిదేవ॥

పావనచరణా। అసురసంహరణా। పార్వతిరమణా। త్రిజగద్భరణా।

ప్రణుతోస్మి ప్రణుతోస్మి ప్రణుతోస్మి॥ శ్రీకర॥

2 [చంద్రిమాదుని పాట.]

హిం॥కన్నడ, త్రిశ్రజాతి.

ప॥ సచివా మనరాజ్యమునన్ । జనులెల్లరు నిజధర్మనియుతులై

నున్నవారలే॥ సచివా॥

అ॥ ఒకరికొకరికిని ద్వేషముల్లేకను । ఐకమత్యముతో నుండిరే
సకలపౌరులు సవ్యముగామన । సుంకములను నిరాటంకముగా
టంకసాలకుఁ బాపుచుండిరే ॥సచి॥

3 [దూర్వాసుడు ప్రవేశమున పాడెడిపాట.]

మోహనరాగం, త్రిశ్రజాతి.

ప॥ జయమీనాంక । హరశశాంక । ధరజటాంక।

అ॥ జయజయజయమృత్యుంజయ॥ జయ॥

జయభుజంగ। ధరశుభాంగ। జయగంగా । ధరధవళాంగా॥
జయఅంగజభంగా । జయఅబ్ధినిషంగా।
జయదయాంతరంగా । సర్వదనుజగర్వవిభంగా॥ జయ॥

4 [చంద్రచూడుడు కైలాసప్రాంతమునతపముచేయుచుపాడెడిపాట.]

మాయామాళవగౌళరాగం, ఏకతాళం

ప॥ హేదయామయాప్రమేయ । దేవదేవదైవరాయ।
కుజనశిక్షా। సుజనరక్షా॥ హే॥

అ॥ అకలంకాత్మప్రభావ । సకలజీవసంభావా।
అఖిలలోక । సృష్టికారణ॥ హే॥

సురనరకిన్నరఖేచర । వరకరుణాకరనిన్నే ।
నమ్మియుంటి । నన్నుబ్రోవరా॥ హే॥

5 [కపటచంద్రకాంతుడు ప్రవేశమున పాడెడిపాట.]

బంగాళాతోడిరాగం, రూపకతాళం.

ప॥ హావిధీనేనెటుల-మదీయజనకుని-యాజ్ఞనిర్వహింతు॥ హా॥
యేవిధమున-హృదయమున-ధైర్యమవలంభింతు॥ హావిధీ॥

అ॥ భువినెట్టివారైన। పూబోండ్లచెంతను। బుద్ధిచలింపక। నుండదుర్ఘటమగు
ఓహెూ నేనీనవ-మోహినితీక్షణ-దృక్ బాణరాసికి-పాల్పడకుండగ।
ఆహైమవతిపతి ఆదరించడె నన్ను ... ... ॥హావిధీ॥

6 [కపటచంద్రికాంతుడు మనస్సంబోధనపాట.]

దేవగాంధారిరాగం, ఏకతాళం.

ప॥ ఓమనమా। నామనవిదయనువినుమా। యీమాయమహినిగనుమా
నీమర్యాదగాచుకొనుమా॥ ఓమనమా॥

అ॥ యిమ్మహినీమహామహిమలుగని తామరపత్రింబుపైని
జలబిందువు వలెనుచెలగి। జగతినిందబడకు నాప్రియ॥ మనమా॥

స॥ సమస్తకార్యనిర్వాహణాభరణా।
హృత్పద్మవిహారచకోరమా॥ ధైర్యమా
ఈయెడనే. బూనిన. కార్యము. నెరవేర్పు। నాయెడనీ.
కృతజ్ఞతజూపుమా॥ ఓమనమా॥

7 [రత్నమాల 24 పేజీ మొదటపాడెడిపాట.]

హిందూస్తానీతోడి, రూపకతాళం.

ప॥ సఫలీకృతమయ్యెనైదైవ। కృపనునామది సంకల్పము
అ॥ అపరి-మితప్రి-మోద-భరిత-నైతి-నిపుడు-గదా-ధన్యను॥ సఫలీ॥
తపముసల్పితీనిగదా సతి। తము యీాజితమదనునికొరకు
విఫలముగాకుండనేజేయు। వ్రతము లెగాపాడెనేడు॥ సఫలీ॥

8 [కపటచంద్రికాంతుడు 26 పేజీ 3న పంక్తి సందర్భమునపాడుపాట]

దేవగాంధారిరాగం, ఏకతాళం.

ప॥ ప్రజ్ఞానకాంత। సుజ్ఞానస్వాంత। అజ్ఞాన అ అ అ అ అ
ప్రప్రిధమభిలషింపనేల। నోబాల। కులశీల

ప్రకృతప్రయోజన । ప్రవణమొందనేల॥ ప్రజ్ఞా

అ॥ బ్రహ్మాండమండలమంను పర । బ్రహ్మసృష్టియందు॥

బ్రహ్మజ్ఞానమందు । బ్రహ్మానందమొందు॥ ప్రజ్ఞా॥

9 [27 వ పేజీ 6 వ పంక్తి సందర్భమున రత్నమాల కపటచంద్ర కాంతుల డైలాగ్ పాట.]

మోహనరాగం, ఏకతాళం.

క॥చం—ఆహాహా నారీ,|అరఘడియసుఖముగోరి| విరాళి జెందతగునా|ఆ|

రత్న—మోహనాంగనర్ | మోహబ్ధినిర్ |ముంచియిట్టిపల్కు వచింపర్ న్యాయమనన్నిట్లు| జేయగమీకిది| శ్రేయమమదికిది|భావ్యమౌనా

క. చం—ఆహాహానారీ! అరఘడియసుఖముగోరీ!విరాళి జెందతగునా॥

మగువయెరుగవా । మాయజగమని । యిది

మాయజగమని । యిది

మిగులపాపకూపముసుమ్మా॥ అహాహానారీ॥

10 [28 వ పేజీ 3 వపంక్తిసందర్భమున కపటచంద్రకాంతు కు రత్నమాల డైలాగ్ పాట.]

కమాచి రాగం ఏకతాళం.

కపటచంద్ర—కలికినిను నేకలిసెదనని నీకలలో నైననుతలపుతలచకటు

పోపోపో చాల్ పోపోపో చాల్ పోపోపో

రత్నమాల—చెలియనుపిలపింపన్యాయమా! నీచెలియను

కపటచంద్ర—కలియకగోరుట భావ్యమా । నర్ కలియక

రత్నమాల—కలియిక భావ్యమె

కపటచంద్ర—విలపింపన్యాయమె ।

కలికిరోపినునర్ కలియుటసున్న ॥ ఓకలికి ॥

11 [ఖాలకునితో శరణ్యమున రత్నమాల ప్రవేశమున పాడెడిపాట]

ఫేల్వారాగం ఏకతాళం.

స॥ సర్వభూతదయోపేతసుజనమాతా ॥ హేసర్వ ॥

అను॥ పార్వతీ । భగవతీ । శుభమతీ । హంసీవెగతి ॥

అంబికాకాత్యాయని । అంబదాక్షాయణీ ।

కాళీభక్తాళిహృత్కంజకేళిపాళీ ॥ హేసర్వ ॥

సా॥ { హే అపవర్గమార్గప్రదాయనీ
సకలాఘురహితహిమవంతసుహితా

యిమ్మహినీమహిమలుగననృతమెవారిప్రనికొమ్మా

మమ్ముఁలనన। యమ్మునుసి। సమ్మునిమునప్రజోపుమహమ్మా॥ హేసర్వ

12 [చెరసాలలో చంద్రహాసుడుప్రవేశమున పాడెడిపాట.]

హిం॥ బేహాగ్ రాగం ఖండగతి.

ప॥ హేస్వభూ । అపురూపకా । జగద్వ్యాపకా । దీనరక్షకా॥

అ॥ నీస్వరూపమేమూర్తి । నీకనులేసూర్యచంద్రులు ।

నీస్వభావమె సర్వలోకములు॥ ……… హేస్వభూ॥

యుర్వియంతటనిండియుండి । సర్వజీవకోటులచే

నిర్వికారనాటకములు నాడించెడి సూత్రధారి॥ హేస్వ॥

13[46 పేజీ 4 వపంక్తిసందర్భమునచిన్నచంద్రకాంతుడుపాడెడిపాట]

కమాచిరాగం ఏకతాళం.

ప॥ ఘోరవిపినక్రూరమృగసంహారముకొరకు

మృగసంహారముకొరకు

అ॥ శారికశుకపికకోకిలస్వరములకొరకు

శుకస్వరములకొరకు ॥ఘోర॥

క్రూరచోరసంఘుంబుల గూల్చుట కొరకు
క్రూరుల గూల్చుటకొరకు॥
పరిణతముగ బదిఫవిల్లు ఫలములకొరకు
ప్రియా ఫలములకొరకు ॥ఘోర॥

14 [49 పేజీ 8 పంక్తిసందర్భమున రత్నమాల చంద్రికాంతుల
డైలాగ్ పాట.]
బేహాగ్ రాగం ఏకతాళం.

రత్న — లేడికూనసిచ్చెద నీవాకుటకు ॥ లేడి॥
చం — లేడితోడగూడి నేనాడుకొననుపోప్రియా
తోడితే।గజమునిటకు।ఆడుకొనెద దానిగూడి॥ లేడితోడ॥
రత్న — బుడుతడవగుని వేడ । కడువడువగుగజము యేడ ।
విడువుమిట్టివిపరీతపు । నుడిపల్కగ బాడియానె॥
చం — ఊఁ ఊఁ ఊఁ
రత్న — రా రా రా
చం — రానుపో । రానుపో । రానుపోప్రియా ॥ లేడి॥

15[50 పేజీ 7 వ పంక్తిసందర్భమున చంద్రికాంతుడు పాట.
చక్రివాకం రాగం ఏకతాళం.

ప॥ సునిశితశరయుత ధనువిటు తెమ్మా
వనమున కరిగెదనమ్మా ।
అ॥ వనమునకరిగినే క్రూరమృగంబుల ।
గనుగొనిదునిమెదనమ్మా॥ సుని॥
ఘనమృగబాధకు నోర్వనిమునులకు
మనమలరించెదనమ్మా ।
మనముప్పొంగగఘనగజమునుగొని
క్షణమునవచ్చెదనమ్మా॥ సుని॥

16 [51 పేజీ 1 వ పంక్తిసందర్భమున చంద్రికాంత రత్నమాలపాట]

బేహాగ్ రాగం త్రిశ్రజాతి.

చంద్రి—ప్రియాఅప్రియమున ననుగనన్యాయమా॥ ఆ
ప్రియమున ననుగనన్యాయమా ॥ ప్రి ॥

రత్న—భయాహీనుండవై । నాయాజ్ఞపొందక
ప్రవర్తించుచుంటివి పోపొమ్మిక

చంద్రి—దయాహీనవైనను । భాసిచనంగను
నియమహృదయవై యుండభావ్యమా॥ప్రియా॥

17 [56-10 వ పంక్తిసందర్భమున రాజకుమారుడు పాడెడిపాట]

బేహాగ్ రాగం ఏకతాళం.

ప॥ వారెవహ్వాకేయానారీ । వర్ణనీయమాయాకారీ ।
వర్ణనీయమాయాకారీ ॥ వారె ॥

అ॥ పవర్ణచంద్రునిగేరువదనమును
సువర్ణకల్వలమీరునయనములు
సువర్ణద్యుతిగేరుమేన్వన్నె ॥ వారె ॥

18 [రాజకుమార మంత్రికుమారులు చంద్రికాంతునితో అరణ్యప్ర

వేశమున పాడెడిద్విపాటలాగుపాట.]

మం॥కు॥—నడునడుపుము కడువడిగను యావనచోద్యములను
గనగన్ ॥నడు॥

బుడిబుడినడకలు నడకలిడక యిక నడునడుపుము
కడువడిగను యావనచోద్యములను గనగన్ ॥

రా॥కు॥—యటవట వృక్షముచుట్టుగగట్టిన యధిష్ఠించిన నిశాచరుల
ను యాభూతములను యాప్రేతస్థలముగనుమా ॥ నడు ॥

చంద్రి—సుహృజ్జనులార నాప్రియమిత్రులార
బహుభయంకరమగు యీప్రేతభూమికినన్నేల గొనివచ్చితిరి
నాహృదయము గడగడవడకదొడగె యికనాయెడ కృపతో
నెంతొకస్థలమున కరుగుదమికరండూ॥

19. [చంద్రికాంతుని పాట.]

హిం॥ ముఖారిరాగం. ఏకతాళం.

ప॥ శస్త్రహృదయులారా । సదయను ననుగనుడీ

అ॥ హస్తమందునమీరు । శస్త్రములబూని నా
మస్తకము ఖండింపదగునా
భూస్థలిసీకరణీ ఘోరకార్యము ధైర్యమునన్ జేయు
మర్త్యుడుగలడే । నాప్రియ॥ శస్త్ర॥
హితులారరా । సుతులారనన్ । హతమార్పన్ హితమానా ।
క్షత్రియసుతులకు॥

20 [చంద్రికాంతునిపాట.]

హిందూస్థాని తోడిరాగం ఏకతాళం.

ప॥ కటకటా నాయెడమీకి । కఠినత్వంబు
బూనగతగునా । కఠినాత్వంబు బూనగతగునా

అ॥ కటికివారికైనను । కరుణకయించుక గలదనియందురు
కటాక్షింపుడీనన్ । ఖండన జేయక॥ కటకటా॥

21 [చంద్రికాంతునిపాట.]

ముఖారిరాగం త్రిశ్రజాతి.

ప॥ ఓ అన్నలార । నావిన్నపము । ఆకర్ణించిదయనుగనుడీ॥ఓఅన్న

అ॥ హాఅమ్మనాకయిమెంతో । మదినిచింతబొంది జరించును

యీయరణ్యమున నన్ను । గృపతోఁ పిడుడీ
నాతల్లి చెంతకు జనెదనో ॥ అన్న॥

22. [చంద్రికాంతునిపాట.
హిం॥ శేహాగ రాగం, ఏకతాళం.

ప॥ హేపప్రిభూ స్వయంభూ । ఈప్రపంచ ప్రకటప్రతిభ
అప్రమేయా । దయామయా శంభూ
అ॥ స్వప్రకాశయీశా సర్వేశా పార్వతీశా ॥ హేపప్రిభూ॥
అప్రమత్తచిత్తులును । అనుకార్యప్రధానులును
యీప్రేతప్రదేశమున । ఇపుడునన్ను చంపబూనె
బ్రోవరా-గానరా-భూవరా-దేవరా॥ హేపప్రిభూ॥

23. [చంద్రికాంతునిపాట, దేవగాంధారిరాగం, ఏకతాళం.]

ప॥ భవానీ । భక్తపోషిణి । ముక్తదాయనీ । శక్తిరూపిణి॥ భవానీ
అ॥ శర్వాణి । కళ్యాణి । రుద్రాణి ॥ భవానీ॥
తల్లీ-కృపావల్లీ-చల్లని-దయచల్లీ-తా మమ్ముబ్రోవుము॥ భవానీ॥
సుభగాత్రి-సుభచరిత్రి-సుమునిస్తోత్రి॥ భవానీ॥
శరణు-శరణు-కరుణాభరణా-శాంభవి-మమ్మిపుడుబ్రోవుము॥ భ।

[చంద్రికాంతులు రత్నమాల పలాగ పాట.]
శేహాగ రాగం, ఏకతాళం.

చంద్రి——చాని తెరుగ శిరోమణి । ధామణి స్వైరవిహారిణి సి
శరముయీ-శరముచే-నరికెదన్-యిదే॥ చాని॥
రత్న——దురితపడకయుంచుకనీ । హృదయమునను శాంతమూను
కరుణాంగ-యీపతికిన్-మనచరితముల్-గలవుగాంచుమా
చంద్రి——కులటయిట్టు । పలుకుబట్టు । చెలిమిబట్టు । మానసితలచి
ఇట్టి-నట్టి-వ్రాతలుట్టంచిన-నమ్ముమనసిపట్టు ॥ చాని ॥

[అందరుకలసి పాడుహారతిపాట.]

బెంగాల్‌తోడి, ఏకతాళం.

ప॥ హారతిగొను । మాతా । సుగుణోపేతా ॥ జయహారతి॥

అ॥ అఖిలజగదవన । రతిహితమతి । పార్వతి పశుపతి । సతిగిరివర
సుతసి । కిదె జయజయ॥ హారతి ॥

అఘధ్వంసినిని । న్ననవరతము నె మ్మదినమ్మిన యాచింతామణి
శ్రీ। సామాజకులను । కరుణనుగనిబ్రోవు। దేవి । జయ ॥హారతి॥



న వ ల లు.		
ఆనందమఠ ...	0	12
కపాలకుండలి .	0	12
మాధవీకంకణము ..	1	8
రాజశేఖరచరిత్ర ...	1	0
రాయనభాస్కరచరిత్ర ..	0	8
శిలావతీచరిత్ర	0	8
సత్యవతిచరిత్ర ..	0	4
చంద్రమతిచరిత్ర ..	0	4
సత్యసంజీవని ...	0	4
ముప్పదిరెండుమంత్రులచరిత్ర .	0	4
ఆంధ్రదేశమంత్రావళి II	0	4
డిటో III ...	0	6
శివాజీచరిత్ర ..	0	4
రాధాభాయిసాహసము ..	0	4
అనంగసాగరము ..	0	6
వీరమతి ..	0	3
హారింగోయి ...	0	10
వేశ్యాహితబోధిని ...	1	0
వేశ్యామధురిమ ..	0	12
[illegible]కాశీరామాయణం ...	0	6

న వ ల లు.		
భక్తవిజయం 4 భాగములు కో॥ ధ॥	4	0
కాశీమజిలీ మొదటివాల్యూం. .	1	8
డిటో రెండవవాల్యూం ...	1	8
డిటో మూడవవాల్యూం .	1	8
డిటో నాల్గవవాల్యూం (అచ్చులోనున్నది)	1	8
డిటో ఐదవవాల్యూం ...	1	0
డిటో ఆరవవాల్యూం ...	1	8
డిటో ఏడవవాల్యూం (అచ్చులోనున్నది) .	1	8
ఆధ్యాత్మవచనము ...	1	0
కుశలవులయుద్ధం .	0	8
స్త్రీలపాటరామాయణం ...	1	0
ఘూర్ణిసుబ్బారావుపాటలు .	0	12
నవ్వులరామాయణం ...	1	0
మోత్కుండరామాయణం క్యాలికో ...	2	4
సాకేతరామాయణం	1	0
మంగళహారతులపుస్తకం .	0	8
మంగళహారతులశతకం ...	0	4



ప్రకటన.

పుస్తకము	రూ	అ	పుస్తకము	రూ	అ
గయోపాఖ్యానం డ్రామా	0	8	సత్యహరిశ్చంద్ర	0	8
ప్రసన్నయాదవం	0	8	[illegible]	0	8
పారుజాతం	0	8	రత్నావళి	0	[illegible]
[illegible] నాటకములు			ప్రబోధచంద్రోదయము	0	[illegible]
[illegible]	1	12	[illegible]	0	4
స్వప్న[illegible]	0	6	[illegible]	0	
[illegible]	0	8	[illegible]	0	
[illegible]	1	0	[illegible]ప్రవాసము	0	[illegible]
[illegible]	1	0	[illegible]	0	8
[illegible]	1	0	[illegible]	0	8
[illegible]	0	14	[illegible]	0	8
[illegible]	0	10	[illegible]	0	[illegible]
[illegible]	0	12	[illegible]	0	8
[illegible]	0	8	[illegible]	0	[illegible]
[illegible]	0	8	[illegible]	0	12
[illegible]	0	12	[illegible]	0	8
[illegible]	0	10	[illegible]	0	8
[illegible]	0	10	[illegible]	0	8
[illegible]	0	12	[illegible]	0	8
[illegible]	1	0	[illegible]	0	[illegible]
[illegible]	1	6	[illegible]	0	10
[illegible]	0	12	[illegible]	0	
[illegible]	1	0	[illegible]	0	[illegible]
[illegible]	0	12	[illegible]	0	8
[illegible]	1	0	[illegible]	0	[illegible]
[illegible]	1	0	[illegible]	0	[illegible]
[illegible]	1	0	[illegible]	1	0
[illegible]	0	8	[illegible]	0	6
[illegible]	0	10	[illegible]	1	[illegible]
[illegible]	0	12	[illegible]	1	

[illegible]:— [illegible] అప్పయ్య అండ్ సన్సు,

బుక్సెల్లర్సు, రాజమండ్రి.